అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :173 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ గురువారం- 25 - డిసెంబర్ - 2025

## బాహుబలి' రాకెట్ ప్రయోగం విజయవంతంపై ఇస్రోకు ఏపీ గవర్నర్, సీఎం అభినందనలు



శ్రీహరికోట నుంచి ప్రయోగించిన ఎల్వీఎం3-ఎం6 మిషన్ ఘన విజయం

కక్ష్యలోకి చేరిన అత్యంత భారీ ఉపగ్రహంగా బ్లూబర్డ్ బ్లాక్-2 రికార్డు

భారత వాణిజ్య అంతరిక్ష సామర్థ్యానికి అంతర్జాతీయ గుర్తింపు

ఢిల్లీ: శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈరోజు విజయవంతంగా ప్రయోగించిన ఎల్వీఎం3-ఎం6 మిషన్‌పై దేశవ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. అత్యాధునిక కమ్యూనికేషన్ ఉపగ్రహమైన బ్లూబర్డ్ బ్లాక్-2ను కక్ష్యలోకి చేర్చిన ఈ ప్రయోగాన్ని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) శాస్త్రవేత్తలు విజయవంతం చేశారు. ఈ ఘన విజయంపై ఏపీ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. భారత భూభాగం నుంచి ఇప్పటివరకు ప్రయోగించిన అత్యంత భారీ ఉపగ్రహమిదేనని పేర్కొన్న ఆయన, ఈ మిషన్ దేశానికి మరో మైలురాయిగా నిలిచిందన్నారు. మిగతా..2లో

## ప్రధాని అభ్యర్థిగా ప్రియాంక గాంధీ పేరును ప్రతిపాదించిన కాంగ్రెస్ ఎంపీ..



కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ గందరగోళంలో ఉంటుందన్న బీజేపీ అధికార ప్రతినిధి

ఐఎన్ఎస్ అంటే 'ఐ నీడ్ కన్ఫ్యూజన్' అంటే బాగుంటుందని వ్యాఖ్య

రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, కరా?టకలలో కాంగ్రెస్ గ్రూపులు ఉన్నాయన్న పూనవాలా

ఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ తరపున ప్రియాంక గాంధీ ప్రధానమంత్రి అభ్యర్థిగా ఉండాలనే చర్చపై బీజేపీ స్పందించింది. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ గందరగోళంలో ఉంటుందని బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనవాలా విమర్శించారు. మిగతా..2లో

## తిప్పలు పెడితే రాసుకోండి.. మిత్తీతో సహా తీర్చేద్దాం



- రెండు సంవత్సరాలైతే చాలు కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని మాజీ మంత్రి హరీష్ రావు ధీమా వ్యక్తం చేశారు.
- రెండేళ్ల తర్వాత గులాబీ జెండా ఎగురుతుందన్నారు.

మెదక్, డిసెంబర్ 24: సర్పంచ్ ఎన్నికలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రచారం చేస్తూ... బతుకమ్మ చీరలు ఇచ్చిన వారు ఆ చీరలు కట్టుకొని వచ్చి ఓట్లు వేయాలని కోరినట్లు

## కొత్త సర్పంచ్‌లకు తీపి కబురు..

# గ్రామాలకు ప్రత్యేకంగా రూ.10లక్షలు

- సర్పంచ్‌లకు నేరుగా ప్రత్యేక అభివృద్ధి నిధులు ఇస్తామన్న సీఎం రేవంత్
- పెద్ద గ్రామాలకు రూ.10 లక్షలు, చిన్న గ్రామాలకు రూ.5 లక్షలు ప్రకటన
- అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తామని హామీ
- పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధికి పిలుపునిచ్చిన ముఖ్యమంత్రి



హైదరాబాద్ : కొడంగల్ నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందరరేగా సర్పంచ్‌లకు తీపి కబురు చెప్పారు. గ్రామాల అభివృద్ధి కోసం ఇకపై సర్పంచ్‌లకు నేరుగా నిధులు అందిస్తామని ప్రకటించారు. పెద్ద గ్రామాలకు రూ.10 లక్షలు, మిగతా..2లో

## నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతా



- విద్య, వైద్యం, వ్యవసాయం రంగాలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ సమగ్ర అభివృద్ధి దిశగా చర్యలు చేపడుతున్నామని
- హైదరాబాద్‌లో నాణ్యమైన చికిత్స అందిస్తామని తెలిపారు.
- అగ్రగామిగా నిలపాలని, మరిన్ని కోఆపరేటివ్ సొసైటీలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

హైదరాబాద్: హుస్నాబాద్‌బీ హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని, విద్య, వైద్యం, వ్యవసాయం రంగాలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ సమగ్ర అభివృద్ధి

## కాలుష్యాన్ని నివారించలేకపోతే కనీసం ఎయిర్ ప్యూరిఫైయర్స్‌పై తగ్గించవచ్చు




- ఢిల్లీ వాయు కాలుష్యంపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం
- ఎయిర్ ప్యూరిఫైయర్లపై 18% జీఎస్టీ ఎందుకు ప్రజల ప్రాణాల కంటే పన్నులే ముఖ్యమా?

## రెండు కొత్త విమానయాన సంస్థలకు కేంద్రం అనుమతి

### 'ఇండిగో' సంక్షోభం నేపథ్యంలో నిర్ణయం!

- అల్ హింద్, ఫ్లై ఎక్స్‌ప్రెస్ విమాన సంస్థలకు జారీ
- ఇండిగో వివాదం నేపథ్యంలో కేంద్రం నిర్ణయం




ఢిల్లీ : దేశంలో మరో రెండు విమానయాన సంస్థలకు పౌరవిమానయాన శాఖ అనుమతి ఇచ్చింది. అల్ హింద్, ఫ్లై ఎక్స్‌ప్రెస్ విమాన సంస్థలకు జారీ చేసింది. ఇప్పటికే అనుమతి పొందిన ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన విమాన సంస్థ శంఖ్ ఎయిర్ త్వరలో సర్వీసులు ప్రారంభించే అవకాశం ఉంది. అల్ హింద్ ఎయిర్ సంస్థను కేరళకు చెందిన అల్‌హింద్ గ్రూప్ ప్రమోట్ చేస్తోంది. ఇండిగో వివాదం నేపథ్యంలో ప్రభుత్వం దేశంలో మరిన్ని విమానయాన సంస్థలను ప్రోత్సహించాలని నిర?యించింది. దేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతున్నందున

## ఓలా, ఉబర్‌కు పోటీగా 'భారత్ ట్యాక్సీ'

# నో కమీషన్ లాభాలన్నీ డ్రైవర్లకే!

- వినియోగదారులకు సౌకర్యంతో పాటు డ్రైవర్లకు అదనపు ప్రయోజనాలు అందించడమే లక్ష్యమన్న అమిత్ షా
- భారత్ ట్యాక్సీ సర్వీసును ప్రారంభించనున్నట్లు కేంద్ర మంత్రి అమిత్ షా వెల్లడించారు.




ఢిల్లీ : ఓలా, ఉబర్‌కు పోటీగా త్వరలోనే భారత్ ట్యాక్సీ సర్వీసును ప్రారంభించనున్నట్లు కేంద్ర మంత్రి అమిత్ షా వెల్లడించారు. ఇందులో వచ్చే లాభాలను డ్రైవర్లకు పంచే విధంగా ఈ పథకాన్ని తీసుకువచ్చినట్లు వివరించారు. వినియోగదారులకు సౌకర్యంతో పాటు డ్రైవర్లకు అదనపు ప్రయోజనాలు అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. హరియాణా పంచకులలో జరిగిన సహకారి సమ్మేళన్?లో మాట్లాడిన ఆయన ఈ మేరకు ప్రకటించారు. "కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో త్వరలోనే భారత్ ట్యాక్సీ సర్వీసును ప్రారంభించబోతున్నాం.

## వృద్ధురాలికి ఇచ్చిన మాట కోసం.. ఇప్పటంలో పవన్ పర్యటన



- జనసేన ఆవిరావే సభకు భూములు ఇచ్చారనే కక్షతో ఇలా చేశారనే ఆరోపణలున్నాయి.
- నాగేశ్వరమ్మ ఇంటికి వెళ్లారు. ఆయనకు వృద్ధురాలు ఆప్యాయంగా స్వాగతం పలికారు.

తాడేపల్లి: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఇప్పటం చేరుకున్నారు. వైకాపా హయాంలో రోడ్డు విస్తరణ పేరుతో ఇప్పటంలో జనసేన కార్యకర్తల ఇళ్లు కూల్చివేశారు. జనసేన ఆవిరావే సభకు మిగతా..2లో

## హాస్టల్ విద్యార్థినులతో కలిసి

# భోజనం చేసిన ఉప ముఖ్యమంత్రి

ఖమ్మంలో గిరిజన సంక్షేమ బాలికల డిగ్రీ కళాశాలను ఆకస్మికంగా సందర్శించిన మంత్రి

వసతి సౌకర్యాలు, బోధన నాణ్యతను ప్రత్యక్షంగా పరిశీలించిన మల్లు భట్టి విక్రమార్క

విద్య, వైద్యం, సంక్షేమ రంగాల అభివృద్ధిపై ప్రభుత్వం శ్రద్ధతో ముందుకు సాగుతోందని వెల్లడి



హైదరాబాద్: తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఖమ్మం జిల్లాలో విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ఈ రోజు ఆయన జిల్లాలోని వైరా నియోజకవర్గం, కొనిజర్ల మండలంలో గల తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల డిగ్రీ కళాశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఆయన వసతి సౌకర్యాలు, బోధన నాణ్యతను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. విద్య, వైద్యం, సంక్షేమ రంగాల అభివృద్ధి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో ముందుకు సాగుతోందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## 'కొన్ని సవాళ్లున్నాయి

### మరోసారి చర్చించి 'విశాఖ రుషికొండ'పై నిరయం'

- వందల కోట్లు ఖర్చుపెట్టి నిర్మించిన రుషికొండ ప్యాలెస్ నిర్మాణాలను ఎలా ఉపయోగంలోకి తేవాలని మంత్రుల చర్చ
- వినియోగానికి ముందుకు వచ్చిన టాటా సహా పలు సంస్థలు



అమరావతి : రుషికొండపై నిర్మించిన ప్యాలెస్‌ను ఎలా ఉపయోగంలోకి తేవాలన్న అంశంపై మంత్రివర్గ ఉపసంఘం మరోసారి తీవ్రంగా చర్చించింది. విశాఖలోని రుషికొండపై గత ప్రభుత్వం నిర్మించిన రాజభవనాలను వినియోగంలోకి తెచ్చే అంశంపై కూటమి ప్రభుత్వం తీవ్రంగా కసరత్తు చేస్తోంది. ఈ అంశంపై ఏర్పాటు చేసిన మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## అన్నమయ్య సంకీర్తన పోటీలు - సీఎం చేతుల మీదుగా 'తందనాన' విజేతలకు బంగారు పతకాలు

సీఎం చేతుల మీదుగా 'తందనాన' విజేతలకు బంగారు పతకాలు

12 దేశాల్లో 700పైగా కచేరీలు : అన్నమయ్య సంకీర్తనలను విశ్వవ్యాప్తం చేసేందుకు గత 42 ఏళ్లుగా కృషి చేస్తున్న అన్నమాచార్య భావనా వాహిని సంస్థను చంద్రబాబు అభినందించారు. 'తందనాన' పేరుతో అన్నమాచార్య అంతర్జాతీయ సంకీర్తనా పోటీలను శోభారాజు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారని ప్రసంసించారు. భావితరాలకు అన్నమయ్య సంకీర్తనల మాధుర్యాన్ని అందించి, యువ కళాకారులను అత్యున్నత స్థాయిలో ప్రోత్సహిస్తున్నారని అభినందించారు. 12 దేశాల్లో 700పైగా కచేరీలు నిర్వహించారని తెలిపారు. అన్నమయ్య కీర్తనలను సామాన్య ప్రజానీకానికి అర్థమయ్యే భాషలో శోభారాజు చెప్పారన్నారు. అన్నమయ్య కీర్తనలకు ఆయన ఒక బ్రాండ్‌గా నిలుస్తున్నారని వెల్లడించారు. త్వరలోనే హైదరాబాద్‌లోని అన్నమయ్యపురంను సందర్శిస్తానని చెప్పారు. భక్తి, లోతైన తాత్విక అర్థంతో : ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం కులం, మతం, తరగతి అడ్డంకులను అధిగమించి, సామాజిక దురాచారాల నిర్మూలన కోసం పాడిన సాధువు అన్నమాచార్య సంకీర్తనల వేడుక. భక్తి, లోతైన తాత్విక అర్థంతో సమృద్ధిగా ఉన్న ఆయన కూర్పులు సంగీత ప్రియులను ఒకేలా ప్రేరేపిస్తుంటాయి. "తందనాన" అనే శీర్షిక అన్నమయ్య రచనలలో తరచుగా కనిపించే పల్లవి నుంచి తీసుకున్నారు. ఇది సార్వత్రిక సామరస్యం, సోదరభావ స్ఫూర్తిని కలిగి ఉంటుంది, దైవిక దృష్టిలో అందరూ సమానమే అనే ఆయన సందేశంతో ప్రతిధ్వనిస్తుంది.

## బాహుబలి' రాకెట్ ప్రయోగం విజయవంతంపై ఇస్రోకు ఏపీ గవర్నర్, సీఎం అభినందనలు

సీఎం చంద్రబాబు నాయుడు కూడా 'ఎక్స్' వేదికగా ఇస్రో బృందాన్ని అభినందించారు. అత్యంత భారీ ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టడం ద్వారా భారత వాణిజ్య అంతరిక్ష సామర్థ్యం మరింత బలోపేతమైందన్నారు. ప్రపంచ స్థాయిలో విశ్వసనీయ లాంచ్ భాగస్వామిగా భారత్‌కు మరింత గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. రాష్ట్ర ఐటీ, హెచ్‌ఆర్‌డీ శాఖ మంత్రి నారా లోకేశ్ కూడా 'బాహుబలి'గా పేరుగాంచిన ఎల్వీఎం3 రాకెట్ విజయంపై శాస్త్రవేత్తలను ప్రశంసించారు. ఇది భారత వాణిజ్య ప్రయోగాల సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన ఘట్టమని అన్నారు. ఇక వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ కూడా ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలియజేశారు. ఈ విజయం భారత శాస్త్రీయ ప్రతిభకు నిదర్శనమని, దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు.

## నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతా

దిశగా చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో నియోజకవర్గ అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ..విద్య, వైద్యం, ఉపాధి కల్పనకు ప్రాధాన్యమిస్తూ హుస్నాబాద్‌కు శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ, 250 పడకల ఆసుపత్రి, పీజీ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయడంతో పాటు గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని వెల్లడించారు. సంక్రాంతి లోపు ఏడు మండలాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి ప్రతి పౌరుడు, ప్రతి విద్యార్థికి ఆరోగ్య పరీక్షలు చేయాలని అధికారులను ఆదేశించారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారికి హైదరాబాద్‌లో నాణ్యమైన చికిత్స అందిస్తామని తెలిపారు.

### గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి వివేక్

త్వరలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. వ్యవసాయ రంగంలో యాసంగి పంటల ప్రణాళిక, ఎరువుల లభ్యతపై ముందస్తు కార్యాచరణ రూపొందించాలని సూచించారు. నర్మేటలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభంతో పాటు రైతు మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. పశుసంపద అధికంగా ఉన్న హుస్నాబాద్‌ను పాల ఉత్పత్తిలో అగ్రగామిగా నిలపాలని, మరిన్ని కోఆపరేటివ్ సొసైటీలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. విద్యుత్ తీగలు వేలాడకుండా అదనపు పోల్స్, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని, జనవరి 15 లోపు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అకాడమిక్ ఇయర్ ప్రారంభానికి ముందే అన్ని పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, రాత్రి వేళ స్కూల్ ప్రహరీ లోకి ప్రవేశించి మద్యం సేవిస్తే రౌడీషీట్ తెరవాలని పోలీసులను ఆదేశించారు.

## కొత్త సర్పంచ్‌లకు తీపి కబురు.. గ్రామాలకు ప్రత్యేకంగా రూ.10లక్షలు

చిన్న గ్రామాలకు రూ.5 లక్షలు చొప్పున ప్రత్యేక అభివృద్ధి నిధిగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నిధులు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల జోక్యం లేకుండా నేరుగా గ్రామ పంచాయతీలకు అందుతాయని సీఎం స్పష్టం చేశారు. దీని ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని పేర్కొన్నారు. అలాగే గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. తన రాజకీయ ప్రయాణంలో కొడంగల్ ప్రజల సహకారాన్ని గుర్తు చేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి, "2009 నుంచి మీరు నన్ను మీ భుజాలపై మోశారు. మీ నమ్మకమే నన్ను ఈ స్థాయికి తీసుకువచ్చింది" అని అన్నారు. కొడంగల్‌ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. గ్రామాల్లో వివక్ష లేకుండా పాలన సాగాలని, పార్టీలు-పంతాలు పక్కన పెట్టి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సర్పంచ్‌లకు సూచించారు. గ్రామాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని సీఎం కోరారు. పార్టీలకు అతీతంగా గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం, దేశం ముందుకు సాగుతాయని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా గ్రామాలే దేశానికి వెన్నెముక అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## తిప్పలు పెడితే రాసుకోండి.. మిత్తీతో సహా తీర్చేద్దాం

మాజీ మంత్రి హరీష్ అన్నారు. బుధవారం నాడు.. నర్సాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందిన సర్పంచులను హరీష్ రావు సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుండాయిజం చేసి పైసలు, సారా పంచి పోలీసులను పెట్టి కాంగ్రెస్ పార్టీ సర్పంచులను గెలిపించుకున్నారని ఆరోపించారు. ఈ ఎన్నిల్లో 4 వేలు మంది బీఆర్ఎస్ సర్పంచులు గెలుపొందారని తెలిపారు. బిడ్డా రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ పార్టీ ఒక ఉద్యమ పార్టీ అని.. ఆ పార్టీ గుండెలో నుంచి 4 వేల మంది సర్పంచులు మొలకెత్తారన్నారు. ఇప్పుడు ఎంపీటీసీ, జెడ్పీటీసి ఎన్నికలు పెట్టాలని డిమాండ్ చేశారు. అయితే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు పెట్టాలంటే కాంగ్రెస్ పార్టీ భయపడుతోందని వ్యాఖ్యలు చేశారు. రెండు సంవత్సరాలైతే చాలు కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్.. చెత్తను తీసేందుకు ట్రాక్టర్ పెట్టారని.. వీధి వీధినా లైట్లు పెట్టారని తెలిపారు. రెండు సంవత్సరాల తర్వాత గులాబీ జెండా ఎగురుతుందన్నారు. ఎవరన్నా తిప్పలు పెడితే రాసి పెట్టుకోండి మన గవర్నమెంట్ వచ్చాక మిత్తితో తీర్చేద్దామంటూ కొత్త సర్పంచులతో మాజీ మంత్రి అన్నారు. రైతుబంధు సగం సగం ఇచ్చారని.. బోనస్ బోనాల మిచ్చిందు యాసంగి ఎగ్గొట్టిందు అంటూ కామెంట్స్ చేశారు. బతుకమ్మ చీరలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సగం మందికి ఇచ్చి సగం మందికి ఎగొట్టారని అన్నారు. పిల్లల ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడం లేదని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రతి సంవత్సరం పిల్లలకు స్కాలర్‌షిప్స్ ఇచ్చారని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫుట్‌బాల్ ఆడితే ప్రజలకు ఏం వస్తుందని.. తెలంగాణ ప్రజలు త్వరలో రేవంత్‌ను ఫుట్‌బాల్ ఆడుతారంటూ వ్యాఖ్యలు చేశారు. ఫుట్బాల్ మీదున్న ప్రేమ రైతుల మీద లేదన్నారు. యూరియా కావాలంటే యాప్‌లు పెట్టారని..యాప్ ఎందుకు పంట పండించడానికా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు త్వరలో గుణపాఠం చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని మాజీ మంత్రి హరీష్ రావు సంచలన కామెంట్స్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొన్నారు.

## వృద్ధురాలికి ఇచ్చిన మాట కోసం.. ఇప్పటంలో పవన్ పర్యటన



భూములు ఇచ్చారనే కక్షతో ఇలా చేశారనే ఆరోపణలున్నాయి. అప్పట్లో పవన్ కల్యాణ్ ఈ గ్రామంలో పర్యటించి బాధితులకు ధైర్యం చెప్పారు. ఎన్నికల్లో గెలిచాక మళ్లీ రావాలని ఇండ్ల నాగేశ్వరమ్మ అనే వృద్ధురాలు ఆయన్ను కోరింది. ఈ నేపథ్యంలో ఆమెకు ఇచ్చిన మాట మేరకు ఇప్పటం చేరుకున్న పవన్.. నాగేశ్వరమ్మ ఇంటికి వెళ్లారు. ఆయనకు వృద్ధురాలు ఆప్యాయంగా స్వాగతం పలికారు. ఆమెను పవన్ ఆత్మీయ ఆలింగనం చేసుకుని యోగక్షేమాలు తెలుసుకున్నారు. వృద్ధురాలికి రూ.50వేలు, ఆమె మనవడి చదువుకు రూ.లక్ష ఆర్థిక సాయం అందించారు. నాగేశ్వరమ్మ కుటుంబసభ్యులతో ఆయన మాట్లాడారు. ఆమె మనవడి చదువు కోసం ప్రతి నెలా తన వేతనం నుంచి రూ.5వేలు ఇవ్వాలని పవన్ నిర?యించారు. అనంతరం నాగేశ్వరమ్మ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం పవన్ తమ ఇంటికి రావడం సంతోషంగా ఉందన్నారు. ఇంటికి పెద్ద కుమారుడిలా యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారని ఆమె చెప్పారు. కుటుంబానికి అండగా ఉంటామన్నారని తెలిపారు.

## 'కొన్ని సవాళ్లున్నాయి - మరోసారి చర్చించి 'విశాఖ రుషికొండ'పై నిరయం'

మొదటి పేజి తరువాయి

కేబినెట్ సబ్ కమిటీ ఆ ప్యాలెస్?లను వీలైనంత త్వరగా వినియోగంలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఆ క్రమంలో కొన్ని సవాళ్లు ఎదురవుతున్నాయని వాటిని అధిగమించేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఆతిథ్య కేంద్రాలుగా మార్చేందుకు యోచన : సచివాలయంలో రెండోబ్లాక్?లో మంత్రివర్గ ఉపసంఘం మూడో సారి సమావేశమైంది. ఇందులో మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్, పాల్గొనగా, మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి వర్చువల్? విధానంలో పాల్గొన్నారు. పర్యాటక శాఖ స్పెషల్? చీఫ్? సెక్రటరీ అజయ్? జైన్?, టూరిజం ఎండీ ఆమ్రపాలి, పర్యాటక శాఖ అధికారులు పాల్గొన్నారు. రుషికొండ ప్యాలెస్?ను ఆతిథ్య కేంద్రాలుగా మార్చేందుకు టాటా గ్రూప్? సహా పలు ప్రముఖ సంస్థలు ముందుకు రాగా ఎవరికి అప్పగించాలనే అంశంపై చర్చించారు.

### విశాఖ రుషికొండ ప్యాలెస్ వినియోగంపై కేబినెట్ సబ్‌కమిటీ భేటీ

వాటి నిర్మాణాలపై ప్రత్యేక చర్చ : ఆతిథ్య కేంద్రాలు, రెస్టారెంట్లు, కన్వెన్షన్ సెంటర్లు, ఫంక్షన్ హాళ్లుగా వినియోగానికి సంస్థలు డీపీఆర్



ఇవ్వగా వాటిపై సమగ్ర విశ్లేషణలు జరిపారు. ప్రసుతం ఉన్న ప్యాలెస్?లు రాజభవనాలు కావడంతో పర్యాటకుల కోసం ప్రత్యేకంగా 60 వేల చదరపు అడుగుల్లో అదనంగా గదులు నిర్మిస్తే తీసుకునేందుకు సిద్ధమని పలు సంస్థలు సంసిద్ధత వ్యక్తం చేయగా వాటి నిర్మాణాలపై ప్రత్యేకంగా చర్చించారు. రుషికొండ భవనాల కింద ఉన్న ప్రాంతంలో 9 ఎకరాల్లోని 7 ఎకరాల్లో భవనాల నిర్మాణాలు సాధ్యపడదని అధికారులు తాజాగా తేల్చారు. 7 ఎకరాలు సీఆర్?జెడ్? పరిధిలోకి వస్తాయని, నిర్మాణాలు చేసేందుకు నిబంధనలు ఒప్పుకోవని తేల్చారు. చర్యలపై కేబినెట్?కు నివేదిక : మిగిలిన 2 ఎకరాలు సరిపోని కారణంగా రుషికొండ సమీపంలోనే అదనంగా భూముల లభ్యతపై దృష్టి సారించాలని అధికారులను మంత్రి వర్గ ఉపసంఘం ఆదేశించింది. రెండు రోజుల్లో మరో సారి సమావేశమై భూముల లభ్యత సహా ప్యాలెస్?లపై అదనపు భవంతుల నిర్మాణాల అంశాలపై సమగ్రంగా చర్చించనున్నారు. ఎవరికి భవనాలు అప్పగించాలనే అంశంపైనా సుదీరంగా చర్చించనున్నారు. అనంతరం ప్రభుత్వ పరంగా తీసుకువాల్సిన చర్యలపై నివేదిక రూపొందించి వచ్చే కేబినెట్?కు నివేదిక ఇవ్వాలని నిర?యించారు. గత ప్రభుత్వం విధానాలతో ప్రభుత్వానికి భారీ నష్టం వాటిల్లగా, వాటిని వినియోగంలోకి తీసుకురావడం తలనొప్పిగా మారిందని మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. ప్రజలకు ఉపయోగపడటం అదే సమయంలో ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా త్వరలోనే నిర?యం తీసుకుంటామని మంత్రి దుర్గేశ్ తెలిపారు. 'ఆతిథ్యరంగంలోని పెద్ద సంస్థలు ఈ నిర్మాణాల వినియోగానికి ముందుకు వచ్చాయి. ఆతిథ్యరంగం నిర్వహణ కోసం పెద్ద సంస్థలు అదనపు స్థలం కోరాయి. రుషికొండ దిగువనే 9 ఎకరాలు గుర్తించాం కానీ అందులో 7 ఎకరాలు సీఆర్?జెడ్? నిబంధనల కిందకు వస్తుంది. నిర్మాణాలు చేయడానికి లేదు. ఈ తరుణంలో తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై త్వరలోనే మరోసారి చర్చించి నిర?యం తీసుకుంటాం.' - మంత్రులు పయ్యావుల కేశవ్?, కందుల దుర్గేష్? విశాఖలోని రుషికొండ భవనాలను పర్యాటక ప్రాంతంగా, అదుతే ఆతిథ్య కేంద్రాలుగా, పర్యాటక ప్రాంతంగా, విలాసవంతమైన బీచ్ విల్లాలుగా చక్కని మ్యూజియంతో అలరారేలా తిరిగి తీర్చిదిద్దేందుకు ప్రముఖ హోటల్, హాస్పిటాలిటీ సంస్థలు ప్రభుత్వానికి గతంలోనే ప్రతిపాదనలు సమర్పించిన సంగతి తలిసిందే.

## ఓలా, ఉబర్‌కు పోటీగా 'భారత్ ట్యాక్సీ'- నో కమీషన్ లాభాలన్నీ డ్రైవర్లకే!

మొదటి పేజి తరువాయి

ఇందులో వచ్చే లాభమంతా డ్రైవర్లకే దక్కుతుంది. దీంతో అటు వినియోగదారులకు సౌకర్యంతో పాటు డ్రైవర్లకు ఆదాయం పెరుగుతుంది" అని ఆయన అన్నారు. ఈ సహకార్ ట్యాక్సీ గురించి గతంలోనే కేంద్ర సహకార మంత్రి అమిత్ షా ప్రకటించారు. సహకార సంఘాల మాదిరిగా ఇది పనిచేస్తుందని, ఇందులో నమోదు చేసుకున్న డ్రైవర్లకు మేలు చేకూరుతుందని అప్పట్లో చెప్పారు. టూవీలర్, ఆటోలు, ఫోర్ వీలర్లు సహకార్ ట్యాక్సీలో భాగంగా సేవలందిస్తాయని వివరించారు. ఇందులోని లాభాలన్నీ ఏ ఒక్క కంపెనీకో పరిమితం కాకుండా డ్రైవర్లకు లబ్ధి చేకూరుతుందని మంత్రి అన్నారు. మరోవైపు యాప్ ఆధారిత ట్యాక్సీ సర్వీసులపై కొన్ని సంవత్సరాలుగా వినియోగదారుల నుంచి అనేక విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ధరలు, క్యాన్సిలేషన్లతో పాటు తమ ఆదాయం నుంచి కంపెనీలు 25 శాతం వరకు కమీషన్ తీసుకోవడంపై డ్రైవర్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. వీటన్నింటికీ చెక్ పెట్టేలా కేంద్రం భారత్ ట్యాక్సీని తీసుకొస్తోంది. ఇందులో నమోదు చేసుకున్న ట్యాక్సీ డ్రైవర్లు ఎలాంటి కమీషన్ చెల్లించాల్సిన అవసరం లేకుండా కేవలం మెంబర్‌షిప్ కింద స్వల్ప మొత్తం ఫీజు చెల్లిస్తే సరిపోతుంది. కాగా, ఇప్పటికే ప్రైవేటు సంస్థలను సవాల్ చేసేలా ఈ సహకార ట్యాక్సీని కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ, నేషనల్ ఇ-గవర్నెన్స్ డివిజన్ అభివృద్ధి చేసింది. పైలట్ ప్రాతిపదికన దిల్లీలో తొలుత 650 మంది సొంతవాహనాలు కలిగిన డ్రైవర్లు ఈ సేవలను ప్రారంభించారు. పైలట్ ప్రాజెక్ట్ విజయవంతమైతే ఆ తర్వాత దేశవ్యాప్తంగా అందుబాటులోకి తీసుకురానున్నారు. 2026 మార్చి నాటికి మెట్రో నగరాల్లో ఈ భారత్ ట్యాక్సీ సేవలు అందుబాటులో ఉండేలా కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. 2030 నాటికి లక్ష మంది డ్రైవర్లను ఈ ప్లాట్‌ఫామ్‌లో భాగం చేయాలని అంచనా వేస్తోంది. 2025 జూన్‌లో ఏర్పాటు చేసిన సహకార్ ట్యాక్సీ కోఆపరేటివ్ లిమిటెడ్ కింద ఈ ట్యాక్సీ సేవలు అందనున్నాయి. ఈ సహకార్ ట్యాక్సీ కోఆపరేటివ్ లిమిటెడ్‌లో గుజరాత్ కో-ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ (అమూల్), ఇఫ్కో, క్రిబ్కో, నాఫెడ్, ఎన్‌డీడీబీ, ఎన్‌సీఈఎల్, ఎన్‌సీడీసీ, నాబార్డ్‌లు ప్రమోటర్లుగా ఉన్నాయి. ఈ సంస్థ బోర్డులో ఇద్దరు డ్రైవర్లకు ప్రాతినిధ్యం ఉంటుంది. ఓలా, ఉబర్, ర్యాపిడో మాదిరి కార్లు, ఆటోలు, బైక్‌ల ద్వారా ప్రయాణాల కోసం బుక్ చేసుకునే వీలును ఇది కల్పిస్తుంది. గుజరాత్‌లోనూ డ్రైవర్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతోందని సహకార్ ట్యాక్సీ కో-ఆపరేటివ్ లిమిటెడ్ ఛైర్మన్ జయేన్ మెహతా వెల్లడించారు. భారత్ ట్యాక్సీ



యాప్‌లో ఇప్పటి వరకు 51,000 మంది డ్రైవర్లు నమోదైనట్లు తెలిపారు. యాప్‌ను సులువుగా వాడే వీలు, రుసుముల్లో పారదర్శకత, వాహన ట్రాకింగ్, బహుళ బాషల్లో వివరాల లభ్యత, నిరంతర వినియోగదారు సేవలు, భద్రతకు ప్రాధాన్యం లాంటి ప్రత్యేకతలు భారత్ ట్యాక్సీ యాప్‌లో ఉన్నాయని వివరించారు. సున్నా కమీషన్ విధానం ద్వారా డ్రైవర్లు ప్రతి ఒక్క రైడ్‌పై పూర్తి ఛార్జీని ఆదాయంగా పొందుతారు. ఇంకా సహకార సంఘానికి వచ్చే లాభాలను కూడా డ్రైవర్లకు నేరుగా పంచుతారు.

## కాలుష్యాన్ని నివారించలేకపోతే- కనీసం ఎయిర్ ప్యూరిఫైయర్స్‌పై తగ్గించవచ్చు కదా?

మొదటి పేజి తరువాయి



ఢిల్లి : దేశ రాజధాని దిల్లీలోని నెలకొన్న అత్యవసర వాయుకాలుష్య పరిస్థితులపై దిల్లీ హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. 'మనం రోజుకు సగటున 21వేల సార్లు శ్వాస తీసుకుంటాం. ఈ విషపూరిత వాయువులు పీల్చడం వల్ల కలిగే నష్టాన్ని ఒకసారి అంచనా వేయండి. దేశరాజధాని నగరంలో గాలి నాణ్యత ఇంత దారుణంగా పడిపోయిన తరుణంలో కూడా ఎయిర్? ప్యూరిఫైయర్లపై ఇంకా 18 శాతం జీఎస్టీని ఎందుకు వసూలు చేస్తున్నారు' అని ధర్మాసనం ప్రశ్నించింది. ప్రస్తుతమున్న తీవ్ర వాయుకాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకుని, ఎయిర్? ప్యూరిఫైయర్లను 'వైద్య పరికరాలు'గా గుర్తించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై చీఫ్? జస్టిస్? దేవేంద్ర కుమార్? ఉపాధ్యాయ, జస్టిస్ తుషార్? రావు గెడెలతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది.

### ప్రజలు మరణించిన తరువాత స్పందిస్తారా?

అయితే ఈ అంశంపై స్పందించేందుకు కేంద్ర ప్రభుత్వం మరింత సమయం కోరగా, దిల్లీ హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. "సమయం అంటే ఎప్పుడు? వేల సంఖ్యల ప్రజలు చనిపోయిన తర్వాత స్పందిస్తారా? నగరంలోని ప్రతి పౌరుడికి స్వచ్ఛమైన గాలిని అందించాల్సిన బాధ్యత మీపై ఉంది. కానీ మీరు అందులో పూర్తిగా విఫలమయ్యారు. కనీసం ఎయిర్ ప్యూరిఫైయర్లనైనా అందుబాటులోకి తీసుకురావడం కనీస బాధ్యత కాదా?" అని ధర్మాసనం ప్రశ్నించింది. అవసరమైతే జాతీయ భద్రతా చట్టం (ఎన్?ఎస్?ఏ) కింద తాత్కాలిక పన్ను మినహాయింపు ఎందుకు ఇవ్వకూడదు? అని ధర్మాసనం పేర్కొంది. దీనిపై కేంద్రం తన ప్రతిపాదనలను ఈ రోజే కోర్టుకు వివరాలించాలని ఆదేశించింది.

### పిటిషనర్ వాదన ఇదే!

అడ్వకేట్ కపిల్ మదన్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. దిల్లీ వాయుకాలుష్యంతో మగ్గిపోతున్న ఈ తరుణంలో ఎయిర్? ప్యూరిఫైయర్లు ఇకపై విలాస వస్తువులు కాదు, కేవలం ప్రాణాలు కాపాడే అత్యవసర పరికరాలు అని అందులో పేర్కొన్నారు. అయితే వీటిపై జీఎస్టీ 18 శాతం ఉండడం వల్ల అవి సామాన్యులకు భారంగా మారాయని అన్నారు. 2020లో కేంద్రం ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం, శ్వాసకోశ సంబంధిత సమస్యలను నివారించే ఈ పరికరాలను వైద్య పరికరాలుగా గుర్తించి, వాటిపై జీఎస్టీని 5 శాతానికి తగ్గించాలని కోరారు.

### ప్రస్తుతం 4వ దశలో దిల్లీ

సెంట్రల్? పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రకారం, ప్రస్తుతం దిల్లీ కాలుష్యం జీఆర్?ఏపీ నాలుగో దశలో ఉంది. అయితే బుధవారం కాస్త గాలి నాణ్యత మెరుగుపడింది. సింపుల్?గా చెప్పాలంటే, సీపీసీబీ డేటా ప్రకారం, గాలి నాణ్యత సూచిక (ఏక్యూఐ) మంగళవారం 415గా ఉండగా, బుధవారం ఉదయం అది 336గా నమోదైంది. కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం ఏక్యూఐ 101 నుంచి 200 మధ్య ఉంటే గాలి నాణ్యత మోస్తరుగా ఉందని పరిగణిస్తారు. ఏక్యూఐ 201 నుంచి 300 మధ్య ఉంటే గాలి నాణ్యత 'పేలవంగా' ఉందని అర్థం. ఏక్యూఐ 301 నుంచి 400 మధ్య ఉంటే గాలి నాణ్యత 'చాలా పేలవంగా' ఉందని అర్థం. ఒకవేళ ఏక్యూఐ 400 దాటితే, గాలి నాణ్యత 'తీవ్రంగా తగ్గిపోయింది' అని భావిస్తారు. ఏక్యూఐ 450 దాటితే గాలి నాణ్యత అతితీవ్రంగా దెబ్బతిందనే నిర్ధరణకు వస్తారు. 500 లేదా అంతకంటే ఎక్కువ ఏక్యూఐ నమోదైతే చాలా ప్రమాదకర స్థాయికి గాలి నాణ్యత పడిపోయిందని పరిగణిస్తారు. వాస్తవానికి దిల్లీ కాలుష్యాన్ని నివారించేందుకు గ్రేడెడ్ రెస్పాన్స్? యాక్షన్ ప్లాన్? (జీఆర్?ఏపీ)కు చెందిన స్టేజ్?-4 కాలుష్య నియంత్రణ మార్గదర్శకాలను కొద్ది రోజుల క్రితం అమల్లోకి తెచ్చారు. ఇందులో భాగంగా నిర్మాణ పనులు, భవనాల కూల్చివేత పనులను తాత్కాలికంగా ఆపేశారు. స్టోన్ క్రషర్లు, మైనింగ్ యూనిట్లు, వాటి అనుబంధ రంగాల కార్యకలాపాలను కూడా మూసివేయాలని ఆదేశించారు. అంతేకాదు దిల్లీలోని ప్రధాన రోడ్లపై కార్లు, ట్రాలీలు, నాలుగు చక్రాల వాణిజ్య వాహనాల రాకపోకలపై ఉన్న ఆంక్షలను మరింత కఠినతరం చేశారు.

## పీయూష్ గోయల్‌తో పళనిస్వామి భేటీ

మొదటి పేజి తరువాయి

రెండు కొత్త విమానయాన సంస్థలకు కేంద్రం అనుమతి- 'ఇండిగో' సంక్షోభం నేపథ్యంలో నిర్ణయం!

మరిన్ని విమానయాన సంస్థలు ఉండాలని భావిస్తోంది. "భారత గగనతలంలోకి ప్రవేశించేందుకు సిద్ధమవుతున్న కొత్త ఎయిర్‌లైన్‌ల బృందాలు శంఖ్ ఎయిర్, అల్ హింద్, ఫ్లై ఎక్స్‌ప్రెస్‌తో గడచిన వారం రోజులుగా సమావేశం కావడం సంతోషంగా ఉంది. శంఖ్ ఎయిర్ ఇప్పటికే మంత్రిత్వ శాఖ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ పొందగా తాజాగా అల్ హింద్ ఎయిర్, ఫ్లై ఎక్స్‌ప్రెస్ ఈ వారం ఎన్.ఓ.సి లను పొందాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రభుత్వ విధానాల వల్ల భారతీయ విమానయాన రంగం ప్రపంచంలోనే వేగంగా ఎదుగుతున్న మార్కెట్లలో ఒకటిగా మారుతుంది. %ఖణాూచీ% పథకం వంటి కార్యక్రమాల ఫలితంగా స్టార్ ఎయిర్, ఇండియా వన్ ఎయిర్?, ఫ్లై 91 వంటి చిన్న విమానయాన సంస్థలు దేశంలో ప్రాంతీయ కనెక్టివిటీని పెంచడంలో కీలక భూమిక పోషిస్తున్నాయి. ఈ రంగంలో ఇంకా విస్తృత వృద్ధికి అవకాశాలను సృష్టం చేస్తున్నాయి. మరిన్ని ఎయిర్‌లైన్‌లను ప్రోత్సహించడమే మా లక్ష్యం."

రామ్మోహన్ నాయుడు, పౌర విమానయాన శాఖ మంత్రి

2026 తొలి త్రైమాసికం నాటికి శంఖ్ ఎయిర్ కార్యకలాపాలు

కాగా, కేంద్రం నుంచి అనుమతులు పొందిన శంఖ్ ఎయిర్ 2026 తొలి త్రైమాసికం నాటికి కార్యకలాపాలు ప్రారంభించేందుకు ప్లాన్ చేస్తోంది. తమ విమానాలు ప్రస్తుతం సాంకేతిక తనిఖీలు జరుగుతున్నాయని, త్వరలోనే డెలివరీ అవుతాయని ఆ సంస్థ ప్రకటనలో తెలిపింది. వచ్చే మూడేళ్లలో విమానాల సంఖ్యను 20-25కు పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. మరోవైపు అనేక ఎయిర్?లైన్లు ఎన్?ఓసీలను పొందినా కార్యకలాపాల దశకు చేరుకోలేదని నిపుణులు చెబుతున్నారు. అధిక ఇంధన ధరలు, మార్కెట్?లో పోటీ నేపథ్యంలో చాలా మంది వెనుకంజ వేసినట్లు గుర్తు చేస్తున్నారు.

ఇండిగో సంక్షోభంతో కొత్త కంపెనీలకు అనుమతులు

డిసెంబరు 2 నుంచి దేశవ్యాప్తంగా వందలాది ఇండిగో విమానాలు రద్దయ్యాయి. అనేక రోజుల పాటు ఈ సంక్షోభం కొనసాగింది. ఈ క్రమంలో ప్రయాణికులు ఎయిర్ పోర్టుల్లో తీవ్ర ఇబ్బంది పడ్డారు. అలాగే చాలా మంది ప్రయాణాలను వాయిదా వేసుకోవాల్సి వచ్చింది. ఇదే అంశం పార్లమెంట్?ను సైతం కుదిపేసింది. దీంతో కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వివరణ ఇచ్చారు. అయితే, భారత్‌లో గత కొన్నేళ్లలో విమానాశ్రయాలతో పాటు విమాన సర్వీసుల సంఖ్య కూడా భారీగా పెరిగింది. కానీ విమానయాన సంస్థల సంఖ్య అంతగా పెరగలేదు. ప్రస్తుతం దేశంలో 9 షెడ్యూల్డ్ క్యారియర్స్ ఉన్నాయి. ఇండిగో, ఎయిరిండియా గ్రూప్ కలిసి దేశంలో 90 శాతం మార్కెట్ షేర్‌ను కలిగి ఉన్నాయి. అంటే 2 పెద్ద కంపెనీలే ఈ రంగాన్ని ఏలుతున్నాయి. ఈ క్రమంలోనే దేశంలో మరిన్ని విమానయాన సంస్థలను ప్రోత్సహించాలని ప్రభుత్వం నిరయించింది.

## ప్రధాని అభ్యర్థిగా ప్రియాంక గాంధీ పేరును ప్రతిపాదించిన కాంగ్రెస్ ఎంపీ..

మొదటి పేజి తరువాయి

ఐఎన్‌ఎస్ అంటే సాధారణంగా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అని కానీ ఈ పేరు కంటే 'ఐ నీడ్ కన్ఫ్యూజన్' అనే పేరు ఆ పార్టీకి బాగా సరిపోతుందని ఎద్దేవా చేశారు. జాతీయ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీలో ముఠా రాజకీయాలు కనిపిస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా షెహజాద్ పూనవాలా పలు అంశాలను ఉదహరించారు. రాజస్థాన్‌లో సచిన్ పైలట్, అశోక్ గెహ్లాట్, హిమాచల్ ప్రదేశ్‌లో ప్రతిభా సింగ్, సుఖ్వీందర్ సింగ్ సఖు, కర?టకలో డీ.కే. శివకుమార్, సిద్ధరామయ్య ఇలా నేతల మధ్య గ్రూపులు ఉన్నాయని గుర్తు చేశారు. ఇప్పుడు జాతీయ స్థాయిలో రాహుల్ కాంగ్రెస్, ప్రియాంక కాంగ్రెస్ వర్గాలుగా చీలిపోయారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రకటనలు రాహుల్ గాంధీపై విశ్వాసం లేనట్లుగా స్పష్టంగా తెలుస్తోందని అన్నారు. కొన్నిసార్లు శశిథరూర్, రాహుల్ గాంధీ ప్రకటనలతో విభేదిస్తారని, ఇమ్రాన్ మసూద్ ప్రియాంక గాంధీని ప్రధానమంత్రిగా ప్రతిపాదిస్తారని, ఆ తర్వాత వివరణ ఇస్తుంటారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నుంచి బహిష్కరించబడిన మహమ్మద్



మోక్విమ్ కూడా రాహుల్ గాంధీ నాయకత్వ సామర్థ్యాన్ని ప్రశ్నించారని గుర్తు చేశారు. ప్రియాంక గాంధీకి పార్టీలో మరింత కీలక పాత్ర ఇవ్వాలని ఆయన సూచించారని గుర్తు చేశారు.ప్రియాంక గాంధీ ప్రధానమంత్రి కావాలనే వ్యాఖ్యలకు రాబర్ట్ వాద్రా కూడా మద్దతు పలికారని, ఇది కాంగ్రెస్ పార్టీలోని అంతర్గత సంక్షోభాన్ని వెల్లడిస్తోందని పూనవాలా అన్నారు. రాహుల్ గాంధీ సామర్థ్యంపై రాబర్ట్ వాద్రాకు నమ్మకం లేనట్లుగా ఉందని అన్నారు. రాహుల్ గాంధీకి ప్రజల్లోనే కాదు, సొంత పార్టీలో కూడా నమ్మకం లేకుండా పోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక కుటుంబ పార్టీ అని ఆయన విమర్శించారు. బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి షానవాజ్ హుస్సేన్ కూడా ఈ అంశంపై స్పందించారు. లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబంలో తేజ్ ప్రతాప్ యాదవ్, తేజస్వి యాదవ్ మధ్య విభేదాలు ఉన్నట్లే, కాంగ్రెస్‌లో రాహుల్, ప్రియాంక మధ్య విభేదాలు తలెత్తాయని అన్నారు. ప్రధానమంత్రి కావాలనే కలలు కనే హక్కు అందరికీ ఉంటుందని ఆయన అన్నారు. బీజేపీలో ఎవరైనా ప్రధానమంత్రి కావొచ్చని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో ప్రియాంక గాంధీ ప్రధాని కావాలని కలలు కనే హక్కు రాబర్ట్ వాద్రాకు ఉందని, కానీ రాబోయే 50 ఏళ్లు బీజేపీయే అధికారంలో ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాగా, కాంగ్రెస్ పార్టీ తరపున ప్రధానమంత్రి అభ్యర్థిగా ప్రియాంక గాంధీని ఎంపిక చేయాలని ఆ పార్టీ ఎంపీ ఇమ్రాన్ మసూద్ ఇటీవల వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై రాబర్ట్ వాద్రా కూడా స్పందించారు. ప్రియాంక ప్రధాని కావాలని చాలాచోట్ల నుంచి డిమాండ్లు వస్తున్నాయని, తాను కూడా రాజకీయాల్లోకి రావాలని అందరూ కోరుకుంటున్నారని ఆయన అన్నారు. ప్రస్తుతం ప్రియాంక దృష్టి ప్రజా సమస్యలపైనే ఉందని ఆయన అన్నారు.

# కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం 1000,కోట్ల రూపాయల నిధులను కేటాయించాలి యస్ ఎఫ్ ఐ

### లేదంటే యూనివర్సిటీలో ఆందోళనలు చేపడతాం ,

### మంద శ్రీకాంత్

### ఎస్ ఎఫ్ ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి




**అక్షర విజేత హన్మకొండ :** కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే 1000, కోట్ల రూపాయల నిధులను కేటాయించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. బుధవారం రోజున యూనివర్సిటీ గెస్ట్ హౌస్ లో ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అధ్యక్షత యూనివర్సిటీ అధ్యక్షులు చెన్నూరి సాయి కుమార్ వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ హాజరై మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఉస్మానియా యూనివర్సిటీ తర్వాత రాష్ట్రంలో రెండవ అతి పెద్ద యూనివర్సిటీ కాకతీయ యూనివర్సిటీ అని అన్నారు. ఈ కాకతీయ యూనివర్సిటీలో ఎంతో మంది మేధావులు చదువుకొని దేశంలో గొప్ప స్థాయి లో ఉన్నారన్నారు. ఇప్పుడు కాకతీయ యూనివర్సిటీ అనేకమైన సమస్యలతో తీవ్రమైన ఇబ్బందుల్లో కూరుకుపోయింది అన్నారు. విద్యార్థులకు సరిపడా హాస్టల్స్ భవనాలు లేవన్నారు. అలాగే విద్యార్థులు చదువుకునే డిపార్ట్మెంట్ భవనాలు కొన్ని శిథిల వ్యవస్థలో ఉన్నాయన్నారు. అలాగే విద్యార్థులకు కంప్యూటర్ ల్యాబ్స్ కూడా లేవన్నారు. కొన్ని ల్యాబ్స్ ఉన్న పనిచేయడం లేదన్నారు. యూనివర్సిటీలో రహదారులు పలుచోట్ల బాగులేవు అలాగే ఇంజనీరింగ్ విద్యార్థులు డిపార్ట్మెంట్కు వెళ్లాలంటే రెండు మూడు కిలోమీటర్ల దూరం డిపార్ట్మెంట్స్ కి నడిచి వెళ్తున్నా అన్నారు వారికి బస్సు సౌకర్యం కావాలి అన్నారు. యూనివర్సిటీ చుట్టు ప్రక్కల ప్రహరిగోడ లేదు అన్నారు. దీని వలన యూనివర్సిటీ భూములు కొన్ని కబ్జాకు కూడా గురి అవుతున్నాయి అన్నారు. జిమ్ సెంటర్ లో ఇండోర్ స్టేడియం లో సరైన వసతులు లేవన్నారు. కాకతీయ యూనివర్సిటీ తెలంగాణ ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించి ఉద్యమాన్ని ముందు ఉండి నడిపించిందన్నారు. ఇంత చరిత్ర కలిగిన కాకతీయ యూనివర్సిటీ అనేకమైన సమస్యలతో ఉండడం చాలా బాధాకరమన్నారు. ఇన్ని సమస్యలతో కూడుకున్న కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధి చెందాలంటే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి ఇప్పుడు జరగబోయే తెలంగాణ అసెంబ్లీ సమావేశాలలో కాకతీయ యూనివర్సిటీకి 1000 ,కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయాలన్నారు. లేదంటే కాకతీయ యూనివర్సిటీలో పెద్ద ఎత్తున విద్యార్థి సంఘాలు విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయవలసి ఉంటుందని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ ఉపాధ్యక్షులు మల్లేష్ సురాజ్ రాహుల్ ప్రణయ్ రఘు రవితేజ సమ్మయ్య శీను రమేష్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్య శాఖ నట్టల నివారణ కార్యక్రమం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రేవూరి..!





**అక్షర విజేత హన్మకొండ/దామెర :** పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ఉచిత నట్టల నివారణ కార్యక్రమం ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు బుధవారం దామెర మండలం ఊరుగొండ గ్రామంలో పశువైద్య పశుసంవర్ధ శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు మేకలకు ఉచిత నట్టల నివారణ కార్యక్రమం ను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం గొర్రెలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రభుత్వం అందించే ఉచిత నట్టల మందులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జీవాలకు సరైన సమయంలో టీకాలు ఇప్పించి ఆర్థికంగా ప్రయోజనం పొందాలని సూచించారు.గ్రామాల్లో నిర్వహించే శిబిరాల్లో టీకాలు వేయించినట్లయితే వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని అన్నారు. అలాగే సబ్సిడీతో ప్రభుత్వం అందిస్తున్న క్యాటిల్ షెడ్, షిప్ షెడ్, పౌల్ట్రీ షెడ్, అజోల్ సబ్సిడీ పథకాలను రైతులు సద్వినిగం చేసుకోవాలని అన్నారు.

## నూతన సర్పంచ్ కి శుభాకాంక్షలు తెలిపిన కొటాలగూడ నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ మండల పరిధిలోని కొటాలగూడ గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన బచ్చన్ గారి శ్వేత వేమారెడ్డికి కొటాలగూడ గ్రామ నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు మాట్లాడుతూ, స్పీకర్ సహకారంతో గ్రామానికి అధిక నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని అన్నారు. భవిష్యత్తులో నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులకు అండగా ఉండాలని, మా సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు నర్సింలు, యాదయ్య, కృష్ణ, బాల్ రాజ్ ,సత్తయ్య, సుధాకర్, విఠల్, చంద్రయ్య, లక్ష్మణ్, మల్లేష్, సాయిదాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన - మాజీ ఎంపీ నామ

**అక్షర విజేత ఖమ్మం:-** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రైస్తవ సోదర, సోదరీమణులకు బీఆర్ఎస్ మాజీ లోక్సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, దయ, శాంతి మార్గాలను చూపిన క్రీస్తు బోధనలు విశ్వమానవాళికి ఆచరణీయమని, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించేందుకు దారి చూపుతాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో క్రైస్తవుల సంక్షేమానికి అనేక చర్యలు తీసుకున్నారని ఈ సందర్భంగా గుర్తు చేసారు. పండుగలు ప్రజల మధ్య ఐక్యతను పెంచుతాయని, సామాజిక బాధ్యతను గుర్తు చేస్తాయని, క్రైస్తవ సోదరులు నిర్వహించే సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఈ పర్వదినం సందర్భంగా ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని, రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, సుఖసంతోషాలు కలగాలని, క్రైస్తవ సోదర, సోదరీమణులు ఆనందోత్సవాల మధ్య క్రిస్మస్ వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## 29న పర్ణశాల ఆలయంలో బహిరంగ వేలం



**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం నగరం ఇందిరానగర్ కాలనీ పర్ణశాల శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి దేవాలయం లో షాప్ నెంబర్ 6 ను బహిరంగ వేలం ద్వారా కిరాయికి ఇచ్చుటకు గాను ఈ నెల 29 సోమవారం ఉదయం 11గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఈ ఓ వి వి నరసింహ రావు తెలిపారు. ప్రతి షాపుకు టెండర్ షెడ్యూల్ లో చూపిన విధంగా డిపాజిట్ చెల్లించాలన్నారు. ఈ డిపాజిట్ ను డి డి /నగదు రూపంలో చెల్లించి పాటలో పాల్గొనవచ్చని చెప్పారు. బకాయిదారులు పాటలో పాల్గొనుటకు అనర్హులన్నారు. మిగిలిన షరతుల వివరాలు ఆలయం లో సంప్రదించి తెలుసుకోవాలన్నారు. ఈ వేలం పాటను వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు లేదా నిలుపుదల చేయుటకు దేవస్థానం వారికి అధికారం ఉందని తెలియజేసారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాధవరం

**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏసుప్రభువు చల్లని దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని, జీవితంలో వారు అనుకున్న లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. శాంతి, ప్రేమ, క్షమ వంటి విలువలను బోధించిన ఏసుప్రభువు సందేశాలను ప్రతి ఒక్కరూ ఆచరించి, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. ప్రత్యేకంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, వారు తమ జీవిత లక్ష్యాలను చేరుకునేలా దేవుడి చల్లని దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. క్రిస్మస్ పండుగ సమాజంలో ఐక్యత, సోదరభావం మరింత బలపడేలా చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆకాంక్షించారు.



## కార్పొరేటర్ పుట్టినరోజు సందర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరం

**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఓల్డ్ బోయినపల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పుట్టినరోజును పురస్కరించుకుని పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరం డిసెంబర్ 26 (శుక్రవారం) ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 2:00 గంటల వరకు ఓల్డ్ బోయినపల్లి మల్లికార్జున్ నగర్ కాలనీ రోడ్ నెం. 1%--%2లోని సదాశివ స్కూల్, పోచమ్మ ఆలయం సమీపంలో జరుగుతుంది. శిబిరంలో కంటి పరీక్షలు, నిపుణులైన నేత్ర వైద్యుల సలహాలు అందించడంతో పాటు అవసరమైన వారికి ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేయనున్నారు. కంటి పరీక్షలో అద్దాలు సూచించిన వారికి డిసెంబర్ 31 (బుధవారం) ఉదయం కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ నివాసంలో ఉచిత కంటి అద్దాలు అందజేయనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఓల్డ్ బోయినపల్లి, మారేడుపల్లి, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. సంప్రదించవలసిన నంబర్లు: మల్లేష్ యాదవ్ %--% 9000066337, శేఖర్ యాదవ్ %--% 9701612299, బుర్రి యాదగిరి - 9949593983.

## ఏసు బోధనలు ప్రపంచ మానవాళికి ఆదర్శం

### టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఏసు ప్రభువు బోధనలు శాంతి, సహనం, ప్రేమకు చిహ్నాలని, అవి యావత్ ప్రపంచ మానవాళి ఆచరించదగ్గవని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. కెపిహెచ్బి కాలనీ కల్చరల్ వెలేఠ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, అలాగే మూసాపేట జనతా నగర్లోని న్యూ అపోలిస్టిక్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందఠరేగా కెపిహెచ్బి బస్ స్టాప్ వద్ద జరిగిన 16వ క్రిస్మస్ సంబరాలకు బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందఠరేగా నేతలు క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఏసు ప్రభువు సందేశాలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్%--%మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, కల్చరల్ వెలేఠ్ అసోసియేషన్ అధ్యక్షులు రాజేష్ శంకర్ గౌడ్, గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి నుంచి రూ.1.50 లక్షల చెక్కు పంపిణీ



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కూకట్పల్లి నియోజకవర్గంలోని ఫతేనగర్ డివిజన్కు చెందిన తునిమిళ్ళ నాగరాజ్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 1,50,000 చెక్కు మంజూరైంది. కూకట్పల్లి టీపీసీసీ ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ చొరవతో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేయగా ఈ మొత్తం మంజూరైనట్లు తెలిపారు. బుధవారం కూకట్పల్లి నియోజకవర్గం శ్రీ హేమదుర్గ భవన్లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బండి రమేష్ చేతుల మీదుగా లబ్ధిదారుడికి రూ. 1.50 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందఠరేగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, అలాగే ఈ సహాయం అందేలా క ృషి చేసిన బండి రమేష్ కి హ ృదయపూర్వక క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, క ృష?, రాము, రాజ్ కుమార్, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన వసంత్ నగర్ కాలనీ నాయకులు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** రేవంత్ రెడ్డి నేత ృత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రభావంతో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ తెలిపారు. బుధవారం వసంత్ నగర్ కాలనీకి చెందిన పలువురు ఆయన సమక్షంలో జూబ్లీహిల్స్లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందఠరేగా బండి రమేష్ వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో భాను ప్రకాష్, మాకినేని ఏకనారాయణ గుప్తా, సత్యనారాయణ, అనిల్, వెంకట్, చంద్రశేఖర్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పాలనపై విశ్వాసంతోనే తాము కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని నూతన సభ్యులు పేర్కొన్నారు.

## లలితా సత్సంగ్ కమిటీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** శ్రీ రాజరాజేశ్వరీ లలితా సత్సంగ్ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఆవిష్కరించారు. దేవాలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఆలయ అధికారులు సంప్రదాయ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, వేద పండితులచే ఘనంగా ఆశీర్వచనం చేయించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో రవికాంత్, సత్సంగ్ కమిటీ సభ్యులు విజయలక్ష్మి, రుక్మిణి, అరుణ, టెంపుల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు వీరలక్ష్మి, కుమారి, ప్రభావతి పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్ యాదవ్, శేఖర్ ముదిరాజ్, టెంపుల్ కమిటీ చైర్మన్లు ప్రభాకర్ యాదవ్, వెంకట్రాజు తదితరులు హాజరయ్యారు.

## అయ్యప్ప స్వామి పూజలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్






**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ బుధవారం తుకారాం గేట్లోని తమ నివాసంలో అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందఠరేగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ప్రత్యేకంగా ప్రార్థించారు. పూజ అనంతరం మాలధారణ చేసిన అయ్యప్ప స్వామి భక్తులతో కలిసి ఎమ్మెల్యే శ్రీగణేష్ బిక్ష (అన్నప్రసాదం) స్వీకరించారు

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన టీటీడీపీ నాయకులు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** క్రిస్మస్ పండుగ సందఠరేగా పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు, అరవింద్ కుమార్ గౌడ్లు ప్రజలందరికీ, ముఖ్యంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ, ఏసుక్రీస్తు జన్మదినాన్ని స్మరించుకుంటూ జరుపుకునే క్రిస్మస్ పండుగ ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రాముఖ్యత కలిగిన పండుగ అని అన్నారు. ప్రేమ, శాంతి, సేవ వంటి శాశ్వత విలువలను ప్రపంచానికి అందించిన ఏసుప్రభువు బోధనలు నేటి సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, సౌఖ్యం, శాంతిని నింపాలని ఆకాంక్షించారు.

విజేత
గురువారం-25-డిసెంబర్-2025

# గోకొండ గ్రామంలో డ్రెయినేజీ దుస్థితి మురికి నీళ్లతో సీసీ రోడ్లు నరకప్రాయంగా మారిన జీవనం

ఓ దేవుడా కరి?ంచు మా గోస వినేదేవాడు.





**అక్షర విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని గోకొండ గ్రామం ప్రస్తుతం తీవ్రమైన డ్రెయినేజీ సమస్యలతో అల్లాడిపోతోంది. గ్రామంలో సరైన మురికి కాలువలు లేకపోవడం, ఉన్న డ్రెయినేజీలను శుభ్రం చేయకపోవడం వల్ల మురికి నీళ్లు నేరుగా సీసీ రోడ్లపైకి చేరుతున్నాయి. దీంతో గ్రామంలోని ప్రధాన వీధులు, అంతర్గత రహదారులు పూర్తిగా మురికి నీళ్లతో నిండిపోయి ప్రజల నిత్యజీవితాన్ని అస్తవ్యస్తం చేస్తున్నాయి. గ్రామంలో ఎక్కడ చూసినా మురికి నీరు పారుతూ కనిపిస్తుండటంతో సీసీ రోడ్లు జారిపడే ప్రమాదకర మార్గాలుగా మారాయి. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు, మహిళలు రోడ్లపై నడవాలంటే భయంతో అడుగులు వేస్తున్నారు. పలుమార్లు పిల్లలు, పెద్దలు జారి పడిపోవడం వల్ల గాయాలపాలవుతున్న ఘటనలు కూడా చోటు చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, ఉపాధి పనులకు వెళ్లే కూలీలు, వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురికి నీరు నిల్వ ఉండటంతో దుర్వాసనతో పాటు దోమలు, ఈగలు విపరీతంగా పెరిగి ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జ్వరాలు, చర్మ వ్యాధులు, ఇతర అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామం మొత్తం మురికి నీళ్ల రోడ్లుగా మారడంతో గోకొండ గ్రామం నివసించలేని పరిస్థితికి చేరిందని వారు వాపోతున్నారు. ఈ సమస్యపై పలుమార్లు గ్రామపంచాయతీ అధికారులకు, మండల స్థాయి అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి శాశ్వత పరిష్కారం చూపడం లేదని గ్రామస్తులు తెలిపారు. తాత్కాలికంగా ఎక్కడో ఒకచోట మురికి నీరు మళ్లించడం తప్ప, పూర్తి స్థాయి డ్రెయినేజీ వ్యవస్థ ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ తిప్పలు ఎప్పుడు పోతాయో తెలియడం లేదు. అధికారులకు ఎంత చెప్పినా వినిపించుకోవడం లేదు. ఇక దేవుడే మమ్మల్ని కాపాడాలి అంటూ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓ దేవుడా మాకు ఈ కష్టాల నుంచి విముక్తి కలిగించు తండ్రి అంటూ ప్రార్థనలు చేస్తున్న పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు, మండల అధికారులు స్పందించి గోకొండ గ్రామంలో సమగ్ర డ్రెయినేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, రోడ్లపై మురికి నీరు పారకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు తెలిపారు.

# టీఎన్జీవోస్ (ఆర్&బి) ఎంప్లాయిస్ ఫోరం,ఖమ్మం జిల్లా ఏకగ్రీవ ఎన్నిక







ప్రచార కార్యదర్శి ఎర్రమళ్ల శ్రీనివాసరావు టీఎన్జీవో

**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం నగరంలోని ఎస్ ఈ (ఆర్&బి) సర్కిల్ కార్యాలయం , ఖమ్మం నందు ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ రహదారులు మరియు భవనముల శాఖ ఎంప్లాయిస్ ఫోరం ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో ఖమ్మం జిల్లాలోని ఖమ్మం సర్కిల్ పరిధిలో పని చేస్తున్న సభ్యులు పాల్గొన్నారు. సింగిల్ సెట్ నామినేషన్ రావటంతో ఏకగ్రీవంగా టీఎన్జీవోస్ (ఆర్&బి) ఎంప్లాయిస్ ఫోరం ఎన్నికైనట్టు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా యూనిట్ ఉపాధ్యక్షులు బి.శ్రీధర్ సింగ్ ప్రకటించారు. ఎన్నిక అనంతరం జరిగిన కార్యక్రమానికి టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథి గా విచ్చేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, (ఆర్&బి)ఎంప్లాయిస్ ఫోరం ఎన్నికలు ఏకగ్రీవంగా జరగటం సంతోషంగా ఉందని, అందరూ ఐక్యంగా ఉంటూ సభ్యుల సమస్యల పట్ల స్పందిస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని (ఆర్&బి)శాఖ , ఖమ్మం జిల్లా ఉద్యోగులకు ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు. టీఎన్జీవోస్ సెంట్రల్ కార్యదర్శి జెడ్ ఎస్ జైపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధిక సంఖ్యలో ఉద్యోగులను కలిగిన (ఆర్&బి) శాఖలో తెలంగాణ ఉద్యమం లో ఎంతో కృషి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ సెంట్రల్ కార్యదర్శి జెడ్. ఎస్. జైపాల్, టిఎన్జీవోస్ వైస్- ప్రెసిడెంట్స్ యర్రా రమేష్, లలిత కుమారి, సహాయ కార్యదర్శి తాళ్లూరి శ్రీకాంత్, హరిక ృష? కోనార్, ప్రచార కార్యదర్శి,యర్రమళ్ళ శ్రీనివాసరావు రాధికా రెడ్డి, టిఎన్జీవోస్ నగర శాఖ అధ్యక్షులు ప్రభాకరాచారి, జిల్లా మహిళా నాయకులు విజయ, మృదుల,టీఎన్జీవోస్ నాయకులు యాకుబ్ పాషా, మహమ్మద్ రఫీ,(ఆర్&బి) శాఖ ఉద్యోగులు



తదితరులు పాల్గొన్నారు. నూతన టీఎన్జీవోస్ (ఆర్&బి)ఎంప్లాయిస్ ఫోరం, ఖమ్మం జిల్లా బాధ్యులుగా ఈ క్రింది వారు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

**ఎన్నికైన అభ్యర్థుల పేర్లు**

అధ్యక్షుడు ఆర్. సూర్యనారాయణ
సూపరింటెండెంట్ ,ఎస్ ఈ (ఆర్%డ%బి) సర్కిల్ ఖమ్మం లో పని చేస్తున్నారు.
కార్యదర్శి జి. నరసింహారావు
సీనియర్ అసిస్టెంట్ (ఆర్ అండ్ బి) డివిజన్ ఖమ్మం.
అసోసియేట్ అధ్యక్షులు
ఎం. డి . ఖాజా మియా
ఉపాధ్యక్షుడు-I
సి ఎచ్. ఈశ్వర్
ఉపాధ్యక్షుడు-I
డి. శ్రావణ్ కుమార్
ఉపాధ్యక్షుడుబి శ్రీశ్రీశ్రీ
ఎస్ కె. మహమూద్
ఉపాధ్యక్షురాలు (మహిళ)
ఎన్. నాగమణి
సెక్రటరీజి
జి. నరసింహారావు
సంయుక్త కార్యదర్శి-I
%బి. శివ కృష? నాయక్
సంయుక్త కార్యదర్శి-I
టి. శివ అరుణ్ కుమార్
సంయుక్త కార్యదర్శి-శ్రీశ్రీశ్రీ
బి.వి. మహేష్ ఎ
కోశాధికారిజి
వి. ప్రకాష్
ఆర్గనైజింగ్ కార్యదర్శి
బి. కిషోర్ చంద్
పబ్లిసిటీ సెక్రటరీ
బి. రవీందర్
స్పోర్ట్స్ సెక్రటరీ
కె. శ్రీను
ఆఫీస్ సెక్రటరీ
కుమారి బి లహరిత
ఈ.సి సభ్యుడు-I B. కిరణ్ కుమార్
ఈ.సి సభ్యుడు-II పి. యుగంధర్
ఈ.సి సభ్యుడు-III
ఆర్. నాగేంద్రబాబు
ఈ.సి సభ్యుడు-IV
కె. శ్రీనివాసరావు
ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# కిండ్లి రూరల్ వెలేర్ సొసైటీ వారు అనాధ పిల్లలకు దుస్తులు వితరణ





**అక్షర విజేత ఎర్రుపాలెం:** నిరాశ్రయులైన అనాధలను హక్కున చేర్చుకొని తమ దాతృత్వాన్ని అందించడమే లక్ష్యంగా ఈ సేవ కార్యక్రమాలు చేస్తున్నట్టు సొసైటీ అధ్యక్షురాలు వి అనుష తెలిపారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని కొత్తపాలెం బీసీ కాలనీ లో బుధవారం కిడ్లీ రూరల్ వెలేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో అనాధ పిల్లలకు దుస్తులు, పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం సొసైటీ అధ్యక్షురాలు అనూష మాట్లాడుతూ ఎందరో అభాగ్యులు తల్లిదండ్రులను కోల్పోయి దిక్కు మొక్కు లేని అనాధలుగా ఉన్న వారిని గుర్తించి తమ సొసైటీ సహాయంగా దుస్తులు, పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా అనాధ పిల్లల పట్ల సహృదయంతో తమ వంతు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని వారు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యలో పురోగతిని సాధించి తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు కనకవల్లి రమేష్, కృషా?రెడ్డి, వార్డు సభ్యులుకొవ్వాల స్వరూప, గుండ్ల సునీత,మల్లెల శ్రీనివాసరావు, మున్నంగి అనిల్ కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# యేసు క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికీ లభించాలి

చింతపల్లి మండల ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

కంకణాల ప్రవీణ వెంకట్ నల్లగొండ జిల్లా చింతపల్లి మాజీ జడ్పీటిసి



**అక్షరవిజేత, దేవరకొండ :** యేసు క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికీ లభించాలని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ చింతపల్లి మాజీ జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు.క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవ సోదర సోదరిమనులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ప్రేమా భావాన్ని,సేవాతత్పరతను క్షమా గుణాన్నీ బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అని పేర్కొన్నారు పర్వదినం క్రిస్టియన్ సోదరుల అందరికి శుభం చేకూరాలని, కుటుంబ సమేతంగా సుఖసంతోషాలతో క్రిస్మస్ వేడుక జరుపుకోవాలని ఆకాంక్షించారు

# నాణ్యమైన మానవ వనరులతో రాష్ట్ర అభివృద్ధి



డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

మంచి ఆహారం, మెరుగైన విద్య ప్రతి విద్యార్థికి అందించాలి.

గురుకులాలను జిల్లా అధికారులు రెగ్యులర్ గా తనిఖీలు చేయాలి.

ఇందిరా గిరి జల వికాసం క్రింద ప్రతిపాదనలు తయారు చేయాలి

ఎఫ్రీ చైల్డ్ రీడ్ కార్యక్రమం ద్వారా మంచి ఫలితాలు

జిల్లాలో విద్య, సంక్షేమం అమలుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన డిప్యూటీ సీఎం.







**అక్షర విజేత ఖమ్మం:** నాణ్యమైన మానవ వనరులతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్య, సంక్షేమ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి సమీక్షించారు.

**ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ**

రాబోయే విద్యా సంవత్సరం నాటికి మధిర నియోజకవర్గ పరిధిలో చేపట్టిన 3 మోడల్ పాఠశాలల అభివృద్ధి పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులో తీసుకుని రావాలని అన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలలను అభివృద్ధి చేయడంలో ఏదైనా ఇబ్బందులు ఎదురైతే మరొక పాఠశాలను వెంటనే ఎంపిక చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. ఆంగ్లం, మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టు లలో అత్యున్నతమైన బోధన చేసే టీచర్లను గుర్తించి వారి ద్వారా ఆన్ లైన్ పద్ధతిలో 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. జిల్లాలో చేపట్టిన యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనులు వచ్చే విద్యాసంవత్సరం నాటికి అందుబాటు లోకి తీసుకుని రావాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. జనవరి 15 లోపు ఇంటర్ విద్యా సంస్థల మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని, జిల్లాలో నూతనంగా మంజూరైన 5 జూనియర్ కళాశాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. గురుకులాలకు సంబంధించి డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు ప్రభుత్వం రెగ్యులర్ గా విడుదల చేస్తుందని, పిల్లలకు నాణ్యమైన ఆహారం అందేలా చూడాలని అన్నారు. గురుకులాలో ఉన్న పిల్లలను సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు నెలకు ఒకసారి విజిట్ చేసి విద్యార్థులకు హెల్త్ కార్డు తయారు చేయాలని అన్నారు. పిల్లలు కొంచెం అనారోగ్యం బారిన పడిన వెంటనే అవసరమైన చికిత్స అందించాలని ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని అన్నారు. గురుకులాల సందర్శన సందర్భంగా జిల్లా అధికారులు బోధన పద్ధతులు, నాణ్యమైన ఆహారం, రన్నింగ్ వాటర్, పరిసరాల పరిశుభ్రత, పిల్లల ఆరోగ్యం, అక్కడ అవసరమైన సౌకర్యాల కల్పనకు సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించి రిపోర్ట్ అందించాలని అన్నారు. భవిష్యత్తు లో సంక్షేమ హాస్టల్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేస్తామని, అక్కడ ఏమైనా తప్పుడు రిపోర్టులు అందించినట్లు తెలిస్తే పరిశీలించిన జిల్లా అధికారులపై కూడా చర్యలు తీసుకుంటానని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు ఆన్ లైన్ పద్ధతిలో స్పెషల్ క్లాస్ తీసుకునేలా ఏర్పాట్లు చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. గురుకులాలను వీలైనంత వరకు సొంత భవనాలలో నడపాలని, అవసరమైన చోట నూతన హాస్టల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. పిల్లలకు నాణ్యమైన ఆహారం, మంచి నైపుణ్యాలు, నాణ్యమైన సౌకర్యాలు, ఆరోగ్యం, విద్య చిన్నతనం నుండి అందిస్తే మన రాష్ట్రానికి మంచి సంపద సృష్టించే మానవ వనరులు తయారు అవుతారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలను రెన్యువల్ చేసే సమయంలో ప్రభుత్వ నిబంధనలను చెక్ లిస్ట్ ప్రకారం పరిశీలించాలని, నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి రెన్యువల్ చేసిన విద్యాశాఖ అధికారిపై చర్యలు ఉంటాయని డిప్యూటీ సీఎం తెలిపారు. ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలకు సంబంధించి హాస్టల్స్ కు ప్రతి 3 నెలలకు ఒకసారి బిల్స్ చెల్లించడం జరుగుతుందని, దీనికి సంబంధించి అవసరమైన డాక్యుమెంటేషన్ ఎప్పటి కప్పుడు సిద్ధం చేయాలని అన్నారు. ఇందిరా గిరి జల వికాసం క్రింద పోడు పట్టాలు పొందిన లబ్ధిదారులకు సోలార్ పంపు సెట్, డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించాలని, ప్రభుత్వ కార్యాలయాల పైన తప్పనిసరిగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు పథకాలు చివరి లబ్ధిదారుల వరకు చేరుకునేలా అధికారులు పని చేయాలని అన్నారు. ప్రజా సంక్షేమమే అజెండాగా ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేందుకు విద్యుత్, వ్యవసాయం, విద్య, వైద్యం ఇతర రంగాలలో చేపట్టే పనులు అమలులో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అసెంబ్లీలోనే సభ్యులకు ఎఫ్.ఆర్.ఎస్. అమలు చేస్తుందని, అదే విధంగా జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులకు ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా హాజరు నమోదు చేయాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు జవాబుదారీతనంతో పని చేయాలని అన్నారు.

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

విద్యా, సంక్షేమ కార్యక్రమాల అమలుపై డిప్యూటీ సీఎం ప్రత్యేక శ్రద్ధ వహించారని అన్నారు. జిల్లాలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో లక్షా 73 వేల మంది పిల్లలు చదువుతున్నారని, ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా టీచర్ల, విద్యార్థుల హాజరు నమోదులో ఖమ్మం రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉందని అన్నారు. యూ.ఐ.డి.సి లో పాఠశాలల వివరాలు అప్ డేట్ చేయడంలో ఖమ్మం జిల్లా 100 శాతం పని చేస్తుందని అన్నారు. డిప్యూటీ సీఎం ప్రత్యేకంగా కేటాయించిన 7.18 కోట్ల నుంచి నాగులవంచ, మహాదేవపురం, బరిగండ్ల పాడు 3 పాఠశాలల అభివృద్ధి కొరకు చర్యలు చేపట్టామని అన్నారు. ఫోనెటిక్స్ ద్వారా రీడింగ్ స్కిల్స్ విద్యార్థులలో పెంచేందుకు ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం చేపట్టామని, దీనివల్ల మంచి ఫలితాలు వస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యా సంస్థలో అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టేందుకు ప్రభుత్వం 2 కోట్ల 96 లక్షల మంజూరు చేసిందని, వీటిని మార్చి 2026 లోపు పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం ఏటీసీ నిర్మాణం పూర్తి చేసుకున్నామని, మధిర, సత్తుపల్లి ఏటిసి మంజూరు కావడం జరిగిందని, పాలేరు, వైరా నియోజకవర్గాలకు సంబంధించిన ఏటీసి కేంద్రంకు ప్రభుత్వ పరిపాలన అనుమతులు రావాల్సి ఉందని కలెక్టర్ తెలిపారు. గురుకులాలు, ప్రభుత్వ విద్యాలయాలను తనిఖీ నిర్వహిస్తూ ఆహార నాణ్యత, పరిసరాల పరిశుభ్రత మొదలగు అంశాలను పరిశీలించి ప్రతి వారం రివ్యూ చేసుకుంటున్నామని అన్నారు. జిల్లాలో సంక్షేమ శాఖ ద్వారా నిరుద్యోగ యువతకు అందిస్తున్న ఫౌండేషన్ కోర్సు వల్ల అనేకమంది ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక కావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఐటిడిఏ పిఓ బి. రాహుల్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గొర్లకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం



**అక్షర విజేత ఇల్లంతకుంట :** మండలంలోని అనంతారం గ్రామంలో బుధవారం గొల్లకురుమ గొర్రెల పెంపకదారులకు చెందిన గొర్లకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వొల్లాల రజిత,వెంకటేశం పాల్గొని గొర్లకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ గొర్ల ఆరోగ్యం మెరుగ్గా ఉంటేనే గొర్రెల పెంపకదారుల జీవన భద్రత బలపడుతుందని పేర్కొన్నారు. పశువుల ఆరోగ్య పరిరక్షణకు నివారణ చర్యలు ఎంతో అవసరమని,ఇటువంటి కార్యక్రమాలు పెంపకదారులకు ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి పూర? చంద్రిక,ఉప సర్పంచ్ కదం జయంత్,వార్డు సభ్యులు చొప్పరి సాయిలు,ఆక్కెం ఉపేందర్,మల్యాల రాజశేఖర్,గోనపల్లి లావణ్య వెంకటేశం,సిరిపురం రమేష్‌తో పాటు గొల్ల కురుమ గొర్రెల పెంపకదారులు జక్కుల తిరుపతి,జక్కుల పర్శయ,గాంతుల ఎల్లయ్య,ఆక్కెం దేవయ్య,దారవేణి మల్లేశం,ఆసరి నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 26 నుండి జనవరి 26వరకు నెల రోజుల పాటు,రిలే నిరాహార దీక్షలు, నిరసన కార్యక్రమాలు



**అక్షర విజేత ఇల్లంతకుంట :** మండల కేంద్రంలో సామాజిక ఉద్యమ కారుడు సావనపెల్లి రాకేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో అతిపెద్ద మండలం ఇల్లంతకుంట, ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప అభివృద్ధికి నోచుకోవడం లేదు,మండల పరిధిలో ని గ్రామాలల్లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉన్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే,డా కవ్వంపెల్లి సత్యనారాయణ అధికారం లోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన నేటికీ పట్టించుకోకపోవడం చాలా బాధారకమని అన్నారు, ఇల్లంతకుంట నుండి ఆనంతారం, రహీంఖాన్ పేట, వల్లంపట్ల ఒగులాపూర్ మీదుగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి వెళ్ళడానికి సరైన రోడ్లు లేక, గుంతలమయమై బస్ లో ప్రయాణం చేయడానికి ప్రజలు, మహిళలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు, ఇల్లంతకుంట లో డిగ్రీ కళాశాల లేకపోవడం తో ఉన్నత చదువులు చదువుకోవడానికి దూర ప్రాంతాలకు వెళ్లలేక మధ్యలో ఆపేసి బంగారు భవిష్యత్తు కోల్పోతున్నారు,క్రీడాకారులకు మండల స్థాయి క్రీడామైదానం (మినీ స్టేడియం) లేక క్రీడాకారులు, యువకులు,ఇబ్బందులకు గురవుతున్నారు,మండల ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలని,రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ,ఈ నెల డిసెంబర్ 26 నుండి జనవరి 26వరకు నెల రోజుల పాటు, రిలే నిరాహార దీక్షలు, నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు,రాజకీయ పార్టీలకు అతీతంగా తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,యువకులు, విద్యార్థులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు

# వరంగల్ అభివృద్ధిలో పద్మశాలీల పాత్ర మీటింగ్ కు తరలి రావాలి

పద్మశాలి సంఘ నాయకుడు కుసుమ సతీష్




**అక్షర విజేత వరంగల్ తూర్పు ప్రతినిధి :** బుధవారం రోజు వరంగల్ చౌరస్తాలోని ఒక ప్రయివేట్ ఫంక్షన్ లో పద్మశాలి సంఘ నాయకుల విశ్వ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.

**ఈ ప్రెస్ మీట్ లో సంఘ ప్రతినిధి కుసుమ సతీష్ మాట్లాడుతూ**

దివి 27- 12- 2025 శనివారం రోజున సాయంత్రం ఐదు గంటలకు వరంగల్ చౌరస్తాలోని కే కన్వెన్షన్ హాల్ లో పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వరంగల్ అభివృద్ధిలో పద్మశాలీల పాత్ర అనే అంశంపై సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ ఐఏఎస్ డాక్టర్ పరికిపండ్ల నరహరి పాల్గొంటున్నారని కావున పద్మశాలి కులానికి చెందిన వివిధ రంగాల ప్రముఖులు, విద్యావేత్తలు, పారిశ్రామికవేత్తలు,రిటైర్డ్ ఎంప్లాయిస్, వరంగల్ అభివృద్ధిని కోరుకునే ప్రతి ఒక్కరూ ఈ సమావేశంలో భాగస్వామ్యమై విజయవంతం చేయగలరని పత్రికా ప్రకటన ద్వారా పద్మశాలి సంక్షేమ సంఘం ప్రతినిధి కుసుమ సతీష్ తెలిపారు ఈ సమావేశంలో సంఘ ప్రతినిధులు తాళ్ల సమ్మన్న ,బేతి అశోక్ బాబు, బైరి మురళీకృష?, బాలెనే. స్మరక్ ,చిప్ప వెంకటేశ్వర్లు, బైరి శ్యాంసుందర్, కూచన క్రాంతి కుమార్, మెరుగు అశోక్, చిలువేరు రాజేందర్ ,చెన్నూరి దేవేందర్,ఆడెపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# నాకాబంది పత్రాలు లేని వాహనాల స్వాధీనం



**అక్షర విజేత బెల్లంపల్లి :** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బెల్లంపల్లి పట్టణ పరిధిలో నాకాబంది కార్యక్రమాన్ని పోలీసులు నిర్వహించారు. డిసెంబర్ 23న సరైన పత్రాలు లేని ఏడు టూ వీలర్లను పోలీసు తనిఖీల్లో భాగంగా స్వాధీనపరచుకున్నారు. డిసెంబర్ 24న సరైన పత్రాలు, నెంబర్ ప్లేట్లు లేని తొమ్మిది టూ వీలర్లు, ఒక ఆటోను స్వాధీనపరచుకున్నారు. అధికారుల సూచనల మేరకు ఈ నెల 31వ తేదీ వరకు ప్రతిరోజూ బెల్లంపల్లి పట్టణంలో నాకాబంది కొనసాగుతుందని పోలీసులు తెలిపారు. వాహనదారులు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలతో ప్రయాణించాలని సూచించారు. సరైన నెంబర్ ప్లేట్లు లేని వాహనాలతో రోడ్లపై తిరగవద్దని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడిపితే గరిష‘ంగా రూ.10,000 వరకు జరిమానాతో పాటు జైలు శిక్ష విధించే అవకాశం ఉందని బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ కే. శ్రీనివాసరావు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

# పెన్షనర్ బకాయిలను ఏక మొత్తంగా చెల్లించాలి



ప్రభుత్వం స్పందించకపోతే దశల వారీ ఆందోళన

ఖమ్మంలో పెన్షనర్ల దీక్షలను ప్రారంభించిన పరిశ పుల్లయ్య

అధికారులకు వినతి





**అక్షర విజేత ఖమ్మం :** తెలంగాణ రాష్ట్రంలో పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తుందని పెన్షనర్ల బకాయిలను ఏక మొత్తంగా తక్షణం చెల్లించేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య డిమాండ్ చేశారు. 20 మాసాలు గడిచినా బకాయిలను చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం మీన మేషాలు లెక్కిస్తుందని పెన్షనర్ల కుటుంబాలు తీవ్ర ఆర్థిక -ఇబ్బందులను ఎదుర్కొంటున్న ఈ ప్రభుత్వంలో చలనం లేకపోవడం శోచనీయమన్నారు. బుధవారం పెన్షనర్ల బకాయిలను తక్షణం చెల్లించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ సమీపంలోని ధర్నాచౌక్ లో పెన్షనర్ల జేఏసి పిలుపుమేరకు ఒక రోజు నిరాహార దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. దీక్షా శిబిరాన్ని పరిశ పుల్లయ్య ప్రారంభించగా దీక్షలో పెద్ద సంఖ్యలో పెన్షనర్లు పాల్గొన్నారు. ఈ సందరరేగా పుల్లయ్య మాట్లాడుతూ తమ సర్వీసు కాలంలో పొదుపు చేసుకున్న జిపిఎఫ్, జిఐఎస్, ఏపిజిఎల్ఎసి, సెలవు బత్యాన్ని ఇవ్వడంలో ప్రభుత్వం సాగదీత వైఖరిని అవలంభిస్తుందని 2024 మార్చి నుండి ఉద్యోగ విరమణ చేసిన ఏ ఒక్కరికి నేటి వరకు పూర్తి స్థాయిలో బకాయిలను చెల్లించలేదని ఆయన తెలిపారు. బకాయిలతో పాటు ఐదు డిఏలను కూడా విడుదల చేయాలని 2023 జూలై నుండి పిఆర్సి నివేదికను అమలు చేయాలని ఆయన తెలిపారు. పెన్షనర్లకు క్యాష్ లెస్ వైద్యాన్ని అన్ని కార్పోరేట్ ఆసుపత్రుల్లో అందజేస్తామని చెప్పినా ప్రస్తుత పాలకులు వైద్యం విషయంలో నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తున్నారని తెలిపారు. తక్షణం అన్ని కార్పోరేట్ ఆసుపత్రుల్లో చెల్లుబాటు అయ్యేవిధంగా హెల్త్ కార్డులను అందజేయాలన్నారు. 398 వేతనంతో నియామకమైన ఉపాధ్యాయులకు వారు స్పెషల్ టీచర్గా పనిచేసిన కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్స్ ఇవ్వాలని పుల్లయ్య కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాయల రవికుమార్, సంయుక్త అధ్యక్షులు కనపర్తి వెంకటేశ్వర్లు, ఊడుగు వెంకటేశ్వర్లు, కనపర్తి నాగప్రసాద్, జి. లక్ష్మి సుజాత, ఊడుగు సుధాకర్, రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ నాయకులు ఎస్. జయరాం, రామారావు, ఎ. సాగర్, ఈ. రామకోటేశ్వరరావు, డి. లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమీర్పేట్ గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా సర్పంచ్ పోతుల మల్లమ్మ




**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అమీర్పేట్ గ్రామ సర్పంచ్ పోతుల మల్లమ్మ అన్నారు. ఈ సందరరేగా పోతుల మల్లమ్మ,తనయుడు పోతుల నర్సింగ్, మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తానని అదేవిధంగా క్రీడా ప్రాంగణం, హాస్పిటల్ ని కూడా ఏర్పాటు చేస్తానని అన్నారు. నన్ను గెలిపించిన గ్రామ ప్రజలు మహిళలు యువకులు అందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 22న సర్పంచుల ప్రమాణ స్వీకరణలో భాగంగా గ్రామ సమస్యలపై ద ృష్టి పెట్టి ఆ సమస్యల పరిష్కారానికి క ృషి చేస్తానని పోతుల మల్లమ్మ,అన్నారు. గ్రామంలో ప్రధాన సమస్యలు వాటర్ డ్రైనేజ్ సిసి రోడ్లు వీధిలైట్లు సమస్యలన్నిటిని పరిష్కారం చేయడానికి క ృషి చేస్తానని పోతుల మల్లమ్మ తనయుడు పోతుల నర్సింగ్,అన్నారు. గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు ఉన్న సర్పంచ్ ద ృష్టికి తీసుకురావాలని ప్రజల సమస్యలను పరిష్కారం చేయడానికి ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అండగా ఉంటానని నేను ప్రజల మనిషి ప్రజా సంక్షేమం ప్రజాభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని అన్నారు.

# మహేశ్వరం గ్రామ సర్పంచి మునగపాటి నవీన్ ను సన్మానించిన మున్నూరు కాపు సంఘం సభ్యులు




**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం గ్రామా నూతన సర్పంచ్ కి మున్నూరుకాపు సంఘము తరపున మునూరు కాపు భవన్ లో బుదవారం సన్మాన కార్యక్రమం నిర్వహించరు, అధ్యక్షులు గాజుల చంద్రయ్య, సర్పంచ్ మునగపాటి నవీన్,ని వార్డు సభ్యుడు వీరి బాబు,ను శాలువా పులా మాలా తో సత్కారించరు,. కార్యాక్రమం లో గ్రామా పెద్దలు చిపిశెట్టి శ్రీశైలం, .చిపిశెట్టి సేవక్, ఆయిళ్ళ శ్రీరాములు, చిపిశెట్టిరాజు ,వణంపల్లి క ృష? , ఆకుల ఇంద్రయ్య ,గాజుల యాదయ్య ,గాజుల శ్రీనివాస్,గాజుల చిన్న యాదయ్య , ఆయిళ్ళ మల్లేష్,చిపిశెట్టి రవీందర్ ,చిపిశెట్టి మల్లేష్ ,తోటబాయి శేఖర్ ,ఆకుల రాఘవేందర్.ఆకుల ప్రవీణ్ ,గాజుల రాజు, ఆయిళ్ళ శ్రవణ్ ,ఆయిళ్ళశ్రీకాంత్,మామిడి హనుమంతు ,మామిడి రాము పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీ నూతన సర్పంచ్ లను సన్మానించిన మాజీ మంత్రి హరీష్ రావు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి!!




**అక్షర విజేత,శివంపేట :** శివంపేట మండలంలోని వివిధ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో గెలుపొందిన నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ లను వార్డు సభ్యులను బుధవారం రోజు నర్సాపూర్ నియోజకవర్గంలోని సాయి క ృష? గార్డెన్స్ లో రాష్ట్ర మాజీ మంత్రి, ప్రస్తుత సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు మరియు నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి శివంపేట మండలంలోని బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో గెలుపొందిన వారిని ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మెదక్ జిల్లా మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్,శివంపేట తాజా మాజీ ఎంపీపీ కల్లూరి హరిక ృష?, శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, మండలంలోని వివిధ గ్రామాల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు మరియు నూతన సర్పంచ్ లు ఉప సర్పంచులు వార్డు సభ్యులు తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీకృష? ప్రసాద్ మెమోరియల్ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు

పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం





**అక్షర విజేత ఖమ్మం:-** శ్రీక ృష? ప్రసాద్ మెమోరియల్ పోలీస్ సంక్షేమ ఉన్నత పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. స్కూల్ చైర్ పర్సన్ నిష్టాశర్మ విద్యార్థులకు ఏసుక్రీస్తు జన్మదిన ప్రాముఖ్యతను, శాంతి సందేశాన్ని తెలియజేశారు. చిన్నారులు శాంతాక్లాజ్, దేవదూతల వేషధారణలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు పంచుకున్నారు. కార్యక్రమంలో ఆర్ ఐ కామరాజు, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలకు హాజరైన బిఆర్ఎస్ పార్టీ నాయకులు




**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రం లోనిగడ్డమిది రాకేష్ -ప్రత్యుష ల కూమార్తె మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు. గణపురం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దూడపాక దుర్గయ్య కుమారుని వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన దంపతులు శ్రీకాంత్ పల్లవి నీ ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు భూపాలపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, కొండాపూర్ మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి. ఈ కార్యక్రమంలో గణపురం బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు హఫీజ్,నాయకులు గాజర్ల చింటూ గౌడ్, ఎం డి ఇమ్రాన్, ఎం డి వాజిత్, షేక్ సలీం,ఆరెల్లి అభి, తరాల భరత్,షేక్ బాచి తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్‌లు, వార్డ్‌మెంబర్లకు సన్మానం







## కాంగ్రెస్ బలోపేతానికి కలిసి పనిచేయాలి

### రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి సన్మానించారు. నగరంలోని కంఠేశ్వర్ బైపాస్‌లో ఉన్న నిజామాబాద్ రూరల్ క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా ఇందల్వాయి మండలం నల్లవెల్లి గ్రామ సర్పంచ్ రాజేందర్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే భూపతి రెడ్డి గెలుపొందిన సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.అలాగే జక్రాన్‌పల్లి, అర్గుల్ గ్రామాలకు చెందిన వార్డ్ మెంబర్లు, సిరికొండ మండలం రావుట్ల గ్రామ వార్డ్ మెంబర్లను కూడా ఎమ్మెల్యే సన్మానించారు. డిచ్‌పల్లి మండలం బర్థిపూర్‌కు చెందిన కొంతమంది టీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఆహ్వానించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ ప్రజలతో నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లపై ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని సూచించారు. రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించేందుకు సమిష్టిగా క ృషి చేయాలని పిలుపునిచ్చారు.సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతోందని, మరో ఐదేళ్లు అధికారంలో ఉండేలా ప్రతి కార్యకర్త కష్టపడాలని అన్నారు. ఎన్నికల్లో ఓడిన అభ్యర్థులు నిరుత్సాహపడకుండా సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు దగ్గరగా ఉండాలని సూచించారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల విశ్వాసాన్ని పొందిందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారని, రానున్న అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించేలా క ృషి చేయాలని పిలుపునిచ్చారు.

# సావిత్రి బాయి పూలే విగ్రహావిష్కరణ









**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగరంలోని హనుమాన్ జంక్షన్ లో బీసీ సంక్షేమ సంఘంఏర్పాటు చేసిన సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ కార్యక్రమం పీసీసీ చీఫ్ ,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ, అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా లు ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందరరేగా విగ్రహావిష్కరణ కార్యక్రమం అట్టహాసంగాజరిగింది. ఈ సంధర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ....దేశంలో మహిళా విద్యకు పునాది వేసింది సావిత్రిబాయి పూలే అని సావిత్రిబాయిపూలే చేసిన త్యాగం తోనే మహిళలకు సాధికారత లభిస్తుందని అన్నారు. జనవరి 3 తేదీనరాష్ట్ర వ్యాప్తంగా సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు అధికారికంగా నిర్వహిస్తాం అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ కాంగ్రెస్పార్టీ ఇప్పటికే కట్టుబడిందని 42% బీసీ రిజర్వేషన్లను సాధించి తీరుతాం అన్నారు. బీసీరిజర్వేషన్ల బిల్లుల ఆమోదానికి బిజెపి అడ్డుకుంటుందని, బీసీ ప్రధాని ఉన్న బీసీబిల్లుకు న్యాయం జరగడం లేదు అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీసీ, ఎస్సీ ఎస్టీ మైనార్టీలు 86% సర్పంచ్ లుగా గెలవడంబడుగుల లో వస్తున్న చైతన్యకి నిదర్శనం అన్నారు. జిల్లా నుండి బలమైన బీసీ నేతలుగాఎదిగిన డి శ్రీనివాస్, బాలా గౌడ్ ల వారసత్వాన్ని కాపాడుతామని అన్నారు. బీసీసంక్షేమ విషయంలో, బీసీ రాజకీయ ప్రయోజనాలను కాపాడే విషయంలో ఎవరితోరాజీ పడేది లేదని రాహుల్ గాంధీ ఇచ్చిన ఎవరికి ఎంతో వారికంత వాటా నినాదం కాదు అదిఒక ఉద్యమం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంఅధికారంలోకి రాగానే దొరల గడి అయిన ప్రగతి భవన్ పేరు మార్చి మహాత్మ జ్యోతిబాపూలే గాపేరు పెట్టారని గుర్తు చేశారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణబీసీల పట్లబిజెపి ఎప్పుడు సానుకూలంగా ఉంటుందని ఈరోజు దేశ ప్రధాని ఒక బీసీ బిడ్డని అనిఅర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వంబీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేస్తే బిజెపి మద్దతుపలికిందని గుర్తు చేశారు. నిజామాబాద్ లో బీసీ చైతన్యం చాలా ఉంది...రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు నిజామాబాద్ చుక్కాని లాగా ఉందని అన్నారు ధన్పాల్సూర్యనారాయణ గుప్తా అన్నారు.సావిత్రిబాయిపూలే జీవితమే ఒక సందేశం ...బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్గౌడ్ సావిత్రిబాయిపూలే చరిత్ర భవిష్యత్ తరాలకు అందించాలంటే పాఠ్యపుస్తకాల్లో ఆమె జీవిత చరిత్రచేర్చాలి అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ కోరారు. సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలురాష్ట్ర అధికారిక పండుగ గా నిర్వహించాలి.42% రిజర్వేషన్ సాధన కోసం సీఎంనేత ృత్వంలో అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి ప్రధాని కలవాలి .42 శాతం రిజర్వేషన్ సాధనఎజెండా దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ పోరాడాలి. బిసి రిజర్వేషన్లపై కేంద్రంతో పోరాటమే కాదు, రాష్ట్రప్రభుత్వం 42% నామినేటెడ్ పోస్టులు ఇవ్వాల్సిందే అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీఎమ్మెల్సీ ఆకుల లలిత, నుడా చైర్మన్ కేశవ వేణు,డిసిసి అధ్యక్షులు నగేష్రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్, వ్యవసాయ కమిషన్ మెంబర్, గడుగు గంగాధర్, గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, బీసీ సంక్షేమ సంఘం నాయకులు నరాల సుధాకర్ ఆకులప్రసాద్ దర్శనం దేవేందర్ కరిపె రవీందర్, మాడ వేడి వినోద్ కుమార్, శ్రీలత, బగ్గలి అజయ్, కోడూరు స్వామి, పొదిలి శోభ, సాయి బసవ, గోపాలక ృష?, రమణ స్వామి, దాదాపు 30 బీసీ కుల సంఘాల నాయకులు తదితరులుపాల్గొన్నారు.

# డ్రగ్స్ నివారణ, సైబర్ క్రైమ్‌పై విస్తృత అవగాహన కార్యక్రమం




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ వాలంటీర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ మతీన్ ఖాన్ నాయకత్వంలో సికింద్రాబాద్ రేఖతి ఫైల్ బస్ స్టాండ్ వద్ద డ్రగ్స్ నివారణ, సైబర్ క్రైమ్, ట్రాఫిక్ భద్రత, శాంతి%-- %ఐక్యత అంశాలపై ప్రజల్లో విస్త ృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ సిటీ పోలీస్ నార్త్ జోన్ ట్రాఫిక్%-- %1 అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జి. శంకర్ రాజు హాజరై ప్రజా భద్రత, సామాజిక బాధ్యతలపై చైతన్యం కలిగించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే భయంకర ఫలితాలపై ప్రజలను హెచ్చరిస్తూ, యువతే దేశానికి శక్తి అని, డ్రగ్స్ బారిన పడితే దేశ భవిష్యత్తు బలహీనమవుతుందని అన్నారు. అవగాహన, క్రమశిక్షణే ఈ ప్రమాదానికి వ్యతిరేకంగా శక్తివంతమైన ఆయుధాలని పేర్కొన్నారు. విద్యార్థులు, యువత, స్థానిక ప్రజలతో చర్చిస్తూ మాదకద్రవ్య వ్యసనాల నుంచి బయటపడేందుకు కుటుంబం, పోలీసుల సహాయం పొందే మార్గాలను వివరించారు. స్థానికులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ, సమాజం మొత్తం కలిసి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అలాగే సైబర్ నేరాలపై కూడా అవగాహన అవసరమని తెలిపారు. ఓటీపీ మోసాలు, ఆన్‌లైన్ స్కాములు అవగాహన లోపం వల్లనే జరుగుతున్నాయని, వ్యక్తిగత సమాచారం, పాస్‌వర్డ్లు, బ్యాంక్ వివరాలు ఎవరికీ చెప్పకూడదని స్పష్టం చేశారు. మోసపోయిన వారు వెంటనే తెలంగాణ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం సీఐ రవి, ఎస్ఐ నిజాముద్దీన్, అబ్దుల్ సతీన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## గణపురం తహసిల్దార్ ఎస్ఐ లను కలిసిన గణపురం సర్పంచ్ రాధిక శ్రీనివాస్

### గ్రామాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి







**అక్షర విజేత, గణపురం:** గణపురం మండలం గ్రామపంచాయతీనూతనంగా సర్పంచ్ పదవిబాధ్యతలుచేపట్టినగణపురంగ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ దంపతులు బుధవారం గణపురం తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ని,గణపురం ఎస్ఐ రేఖ అశోక్ రెండవ ఎస్ఐ గైక వాడ అమూల్య లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం గ్రామ అభివ ృద్ధికి సహకరించాలని అధికారులను కోరారు. కలిసికట్టుగా పనిచేసి గణపురం పంచాయతీని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేలా సహాయ సహకారాలు అంద జేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## 23.02 ఎకరాల ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ల స్థలాన్ని తక్షణం అప్పగించాల్సిందే

### ఎం.పీ.జే రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ మజీద్ షోయబ్ డిమాండ్



**అక్షర విజేత ఖమ్మం:-** ఎం.పీ.జే జిల్లా పర్యటనలో భాగంగా ఖమ్మం నగరానికి విచ్చేసిన అబ్దుల్ మజీద్ షోయబ్‌ను, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ హెచ్ - 2843) జిల్లా అధ్యక్షులు టి.సంతోష్ చక్రవర్తి నేత ృత్వంలో జర్నలిస్టు నాయకులు, మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా ఖమ్మం జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇళ్ల స్థలాల సమస్యను వినతి పత్రం ద్వారా ఆయన ద ృష్టికి తీసుకువెళ్లారు. ఈ అంశంపై స్పందించిన అబ్దుల్ మజీద్ షోయబ్ మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా గత ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం అర్హులైన ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన, 23.02 ఎకరాల (రెండు కుంటలు) భూమిని ఎలాంటి నిర్లక్ష్యం, కాలయాపన లేకుండా తక్షణమే జర్నలిస్టులకు అప్పగించాలని, మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎం.పీ.జే) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ మజీద్ షోయబ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్టేట్ పాలసీ పేరుతోనూ, సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపుతూ కావాలనే కాలయాపన చేయడం దురద ృష్టకరమని వ్యాఖ్యానించారు. అర్హులైన జర్నలిస్టులకు న్యాయంగా రావాల్సిన ఇళ్ల స్థలాల అప్పగింత జరిగే వరకు ఎం.పీ.జే జర్నలిస్టుల పోరాటానికి పరోక్ష ఉద్యమ రూపంలో సంపూర? మద్దతు అందిస్తుందని, స్పష్టం చేశారు.

**అనంతరం టి.డబ్ల్యూ.జే.ఎఫ్ (హెచ్- 2843) జిల్లా అధ్యక్షులు**

టి.సంతోష్ చక్రవర్తి మాట్లాడుతూ,సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపుతూ, సంవత్సరాల తరబడి ఇళ్ల స్థలాలను జాప్యం చేయడం శోచనీయమని తీవ్రంగా విమర్శించారు. ఇళ్ల స్థలాల విషయంలో జరుగుతున్న నిర్లక్ష్యం కారణంగా జర్నలిస్టులు, వారి కుటుంబాలు తీవ్ర మానసిక, ఆర్థిక వేదనకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అన్యాయానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా టి.డబ్ల్యూ.జే.ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, హెచ్చరించారు. దీనిపై స్పందించిన ఎం.పీ.జే రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ మజీద్ షోయబ్, జర్నలిస్టుల డిమాండ్ పూర్తిగా న్యాయమైనదని, ఇళ్ల స్థలాల మంజూరుకు ఎం.పీ.జే సంపూర? మద్దతు కొనసాగుతుందని మరోసారి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టి.డబ్ల్యూ.జే.ఎఫ్ జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్, నాయకులు కప్పల మధు, ఎం.పీ.జే రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఖాసిమ్, జిల్లా కార్యదర్శి రజబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత

### త్వరలో డిండి రోడ్డుని పూర్తిచేయాలి



**అక్షరవిజేత, దేవరకొండ :** దేవరకొండ మున్సిపాలిటీ లోని డిండి హైవే రోడ్ లో మీనాక్షి సెంటర్ నుండి మైనంపల్లి బ్రిడ్జి వరకు రోడ్డు భవనాల శాఖ రోడ్డు పనులు ప్రారంభించి పూర్తి చేయలేక పోవడం వల్ల అక్కడ నుంచి వెళ్లేటటువంటి ప్రయాణికులకు ఇబ్బంది ఏర్పడుతుందని రోడ్డు భవనాల శాఖ దేవరకొండ జేఈ కు వినతి పత్రం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందరరేగా సామాజికవేత్త, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రోడ్డు పనులు ప్రారంభించి 8 నెలలు కావస్తున్నప్పటికీ ఇంకా పూర్తి చేయక పోవడం వల్ల పట్టణంలో ప్రయాణికులు రాకపోకలలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని , వన్ వే రోడ్డులోనే చాలా వాహనాలు పోవడం వలన ప్రమాదం జరిగే అవకాశం ఉంది కావున రోడ్డు పనులు త్వరితగతంగా పూర్తిచేసి ప్రయాణికులకు అసౌకర్యం లేకుండా చూడాలని అధికారులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పున్నం వెంకటేష్, పెరికేటి శ్రీనివాసచారి, ఎండి ఖాదర్ బాబా, మకాం చంద్రమౌళి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## శివంపేట మండల క్రిస్మస్ సోదరులకుశుభాకాంక్షలు!

### మాజీ జెడ్పీటీసి పబ్బ మహేష్ గుప్తా!!



**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండలంలోని వివిధ గ్రామాలలోని క్రిస్మస్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు అని శివంపేట మండల ఆపద్భాంధవుడు,సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా అన్నారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ యేసు క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికీ లభించాలని క్రిస్మస్ సందరరేగా క్రైస్తవవ సోదర సోదరిమనులకు ప్రత్యేక శుభాకాంక్షలు అని అన్నారు. ప్రతి ప్రేమా భావాన్ని,సేవాతత్పరతను క్షమా గుణాన్నీ బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అని గుర్తు చేశారు. పర్వదినం క్రిస్టియన్ సోదరుల అందరికి శుభం చేకూరాలని, కుటుంబ సమేతంగా సుఖసంతోషాలతో క్రిస్మస్ వేడుక జరుపుకోవాలని క్రిస్మస్ సోదరులకు విజ్ఞప్తి చేశారు.

## వివాహ వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన నాయకులు



**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దూడపాక గీత దుర్గయ్య ల కుమారుడు శ్రీకాంత్ పల్లవి ల రిసెప్షన్ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ వైస్ చైర్మన్ దూడపాక శంకర్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఆరు ముళ్ళ ఎల్ల స్వామి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బొల్లి బాబు మాదిగ,అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు కట్ల సమ్మయ్య, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు పసునూటి శంకర్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

## కుమారుని జన్మదినం సందరరేగా గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు

### గ్రామ అభివ ృద్ధి, పేదల సేవ కొరకే పని చేస్తా చిన్న ఎక్లార సర్పంచ్



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలోని చిన్న ఎక్లార గ్రామ నూతన సర్పంచ్ మాదారావ్ తన కుమారుడు సంగమేశ్వర్ జన్మదినం సందరరేగా గ్రామంలో సుర్నర్ హాస్పిటల్ దేగ్లూర్ వారి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ ప్రజలు, మహిళలు, వ ృద్ధులు, యువకులు ఈ శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందరరేగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్య ద ృష్ట వైద్య శిబిరం నిర్వహించానన్నారు. గ్రామ అభివ ృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు. నిరంతరం గ్రామంలో అందుబాటులో ఉండి గ్రామ సమస్యలను పరిష్కరిస్తానన్నారు. గ్రామ అభివ ృద్ధి, పేదల సేవనే నా యొక్క ముఖ్య లక్ష్యమని, ముందు ముందు ఇలాంటి అనేక కార్యక్రమాలు గ్రామంలో చేపడతానని పేర్కొన్నారు. గ్రామ ప్రజలందరూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, యువ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న బిఆర్ఎస్ పార్టీ కోట్ పల్లి మండల అధ్యక్షుడు సుందరి అనిల్

### భాగ్యమ్మ ఆపరేషన్ కోసం ఆర్థిక సహాయం



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ఇచ్చిన మాట ప్రకారం ప్రవేట్ హాస్పిటల్ లో ఎవరికి ఆపరేషన్ అయినా ఆర్థిక సాయం ఇచ్చిన మాట ప్రకారం కరీంపూర్ గ్రామ నివాసి కావాలి సంజీవ భార్య భాగ్యమ్మ కి శారదా హస్పెటల్ లో ఆపరేషన్ కావటం తో వారికీ హాస్పిటల్ ఖర్చు నిమిత్తం 15000 రూపాయలు కరీంపూర్ మాజీ సర్పంచ్ కోట్ పల్లి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుందరి అనిల్ ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందరరేగా కరీం పూర్ మాజీ సర్పంచ్ సుందర్ అనిల్ మాట్లాడుతూ, గతంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయం అందజేస్తానని అన్నారు. గ్రామ ప్రజల శ్రేయ ముఖ్యమని ఆయన అన్నారు. గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు బాగుండాలని సదుద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలను చేపడుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమం సర్పంచ్ సదత్ పటేల్, వార్డ్ మెంబర్ కావాలి రాజు, మదర్ మొగులయ్య ఇతరులు పాల్గొన్నారు.

# గుగులోత్ దర్గా కు ఆర్థిక సహాయం చేసిన బోడా రమేష్ నాయక్



**అక్షర విజేత మరిపెడ :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని 10వ వార్డు మాకుల తండాకు చెందిన గుగులోత్ దర్గా ఖమ్మం మమత హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు బోడా రమేష్ నాయక్ హాస్పిటల్‌కు వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని పరామర్శించారు. ఈ సందరరేగా ఆయన డాక్టర్లతో మాట్లాడి గుగులోత్ దర్గా కు గుండె ఆపరేషన్ అవసరం ఉందని డాక్టర్లు తెలియజేయడంతో, మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో గుగులోత్ దర్గా కు ఐదు వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ చందు నాయక్, నరేష్, హరికిషన్, సురేష్, సంతోష్, మోతిలాల్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ రాజమూర్ ఆంజనేయస్వామి దేవాలయం హుండి 8లక్షల9 వేల 899

**అక్షర విజేత దేవరకద్ర : -** దేవరకద్ర మండల పరిధిలోని చిన్న రాజమూర్ గ్రామంలో నీ శ్రీరాజముర్ ఆంజనేయస్వామి దేవాలయం హుండీ బుధవారం లెక్కించగా వచ్చిన ఆదాయం తొమ్మిది లక్షల 9 వేల 899 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం ఈవో, చైర్మన్ తెలిపారు. వచ్చిన ఆదాయాన్ని దేవరకద్ర ఎస్బిఐ బ్యాంకులో జమ చేసినట్లు దేవస్థానం ఈవో చైర్మన్ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



# సరస్వతి గూడ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

### సరస్వతి గూడ గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన కంబాలపల్లి గిరిజ విషు?వర్ధన్ రెడ్డి

### కొలవుదీరిన సరస్వతి గూడ గ్రామపంచాయతీ పాలకవర్గం







**అక్షర విజేత మహేశ్వరం :** సరస్వతి గూడ గ్రామాన్ని సంక్షేమ అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని సరస్వతి గూడ గ్రామ సర్పంచ్ కంబాలపల్లి గిరిజ విషు?వర్ధన్ రెడ్డి అన్నారు. ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్ ల ప్రమాణస్వీకారంలో భాగంగా మహేశ్వరం నియోజకవర్గంలో కందుకూరు మండల కేంద్రం సరస్వతి గూడ గ్రామంలో కంబాలపల్లి గిరిజన విషు?వర్ధన్ రెడ్డి సర్పంచిగా ప్రమాణస్వీకారం చేశారు. సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. ప్రధాన సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తూ వాటర్ డ్రైనేజ్ గ్రామంలో ప్రధానంగా రెవెన్యూ భూ సమస్య ఉన్నదని వాటికోసం స్థానిక ఇన్చార్జి కేఎల్ఆర్ దృష్టికి తీసుకెళ్లి మంత్రులను కలిసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంద్రమ్మ కమిటీ మెంబర్స్ భూసరమోని యాదగిరి,కాల్వ యశోద కంబాలపల్లి పాండురంగ రెడ్డి, గ్రామ సీనియర్ నాయకులు,కాల్వ శ్రీనివాస్,ముఖేష్,అంజయ్య సురేష్,నర్సింగ్ రాజ్, చంద్రయ్య,సురేష్,మహేందర్ విజేందర్,మల్లేష్,కుమార్,శంకర్,బాలరాజ్,సలీం ఆశం,రహీం, నజీమ్,యూత్ ప్రెసిడెంట్ మహేందర్,వంశీ,వంశీ,రాఘవేందర్,శ్రీశైలం సాయిరాం, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మూగజీవులకు నట్టల నివారణ మాత్రలు

### బసాయపల్లి సర్పంచ్ శివకుమార్



**అక్షర విజేత దేవరకద్ర : -** మూగజీవులకు నటల నివారణ మందులను పంపిణీ చేశారు. బుధవారం దేవరకద్ర మండల పరిధిలోని బసాయపల్లి గ్రామంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ శివకుమార్ పాల్గొని మూగజీవులకు నటల నివారణ మందులను గొర్రెలకు మేకలకు వేసి ప్రారంభించారు. గ్రామంలోని గొర్రెలకు, మేకలకు, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియం చేసుకోవాలని సూచించారు. ప్రతి జంతువులకు నటన నివారణ మందులను వేయించాలని సర్పంచ్ శివకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం లో బస్వాయిపల్లి గ్రామ సర్పంచ్ శివ కుమార్, మండల వెటర్నరీ హాస్పిటల్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, దివాకర్, గోపాల మిత్ర రాఘవేందర్ గౌడ్, గ్రామ రైతులు, పర్వతలు, శ్రీకాంత్, నరసింహచారి, బోయ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల సంక్షేమానికి రాచకొండ పోలీస్ భరోసా

### ఘనంగా ఉచిత వైద్య శిబిరం..

**అక్షర విజేత, మేడ్చల్ కాప్రా :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపల్ పరిధిలోని లక్ష్మీ గార్డెన్ కన్వెన్షన్ హాల్లో రాచకొండ పోలీస్ కమిషనర్ నిర్వహించిన కార్యక్రమంలో వృద్ధుల సహాయం- సంరక్షణ కోసం రూపొందించిన అత్యున్నతమైన కార్యక్రమ గోల్డెన్ కేర్ గోల్డెన్ కేర్ అందులో భాగంగా రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ ఆలోచన దృక్పథంతో రాచకొండ పోలీస్ కమిషనరేట్, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ఆర్ కె ఎస్ సి సంయుక్తంగా ఈరోజు లక్ష్మీ గార్డెన్స్ కన్వెన్షన్ హాల్‌లో 3వ మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు హాజరయ్యారు. ఈ శిబిరం ద్వారా మొత్తం 244 మంది వృద్ధులకు సమగ్ర వైద్య సేవలు అందించారు. గేమకేర్, జిమ్ కేర్ పాలొమీ, సోలి ఐ కేర్, సౌజన్య డెంటల్, మా ఈ.ఎన్ టి వారి సహకారంతో జనరల్ మెడిసిన్, కార్డియాలజీ, ఆర్థోపెడిక్స్, డెంటిస్ట్రీ మరియు ఆప్తాల్మాలజీ విభాగాలలో నిపుణులైన వైద్యులు సంప్రదింపులు జరిపారు. అలాగే



ఈసిజి, రక్తపోటు బీపీ రాండమ్ బ్లడ్ షుగర్ వంటి కీలక రోగ నిర్ధారణ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. వృద్ధుల సంక్షేమం పట్ల తమ అంకితభావాన్ని ఈ సందరరేగా అధికారులు పునరుదాటించారు. ఈ గొప్ప చొరవ కింద ఒకే చోట అన్ని రకాల వైద్య సదుపాయాలను కల్పించినందుకు లబ్ధిదారులు రాచకొండ కమిషనరేట్‌కు తమ హృదయపూర్వక కృతజ్ఞతలు



తెలియజేశారు. మల్కాజిగిరి డీసీపీ సి. హెచ్. శ్రీధర్, ఉమెన్ సేఫ్టీ డీసీపీ ఉషా రాణి, మల్కాజిగిరి అడిషనల్ డీసీపీ వెంకట రమణ, కుషాయిగూడ ఏసీపీ వై. వెంకట్ రెడ్డి, ఉమెన్ సేఫ్టీ ఏసీపీ వెంకటేశ్వర్లు, ఆర్కెఎస్సి జాయింట్ సెక్రటరీ శ్రీమతి రాధికానాథ్, ఆర్కెఎస్సి చీఫ్ కోఆర్డినేటర్ ఎం. సావిత్రి, కె. సూర్యనారాయణ, కుషాయిగూడ, నెరేడ్‌మెట్, చర్లపల్లి, జవహర్నగర్, కీసర సిఐలు, షి టీమ్ సిఐలు ఎంముని, అంజయ్యలు పాల్గొని విజయవంతంగా నిర్వహించారు.

# బదిలీగా వెళ్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డికి ఘనంగా వీడుకోలు










### జిల్లా న్యాయవాదుల సంఘం వికారాబాద్ జిల్లా

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** 18 నెలల నుండి జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా వికారాబాద్ జిల్లా కోర్ట్ లో సేవాలందించి ఒక సంచలనం సృష్టించిన డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డీ బదిలీగా జ్యూడిషల్ అకాడమీకీ బదిలీ అయ్యారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, వికారాబాద్ జిల్లా కోర్టును, న్యాయవాదులను ఎన్నడూ మర్చిపోలేనని,జిల్లా న్యాయవాదుల సహకారం చాలా అమోఘం అదుతేంగా డిస్పోజల్ కి సహకరించారని అన్నారు. న్యాయవ్యవస్థ మూల సూత్రాలు పదిలంగా ఉంటాయని అంతేకాకుండా, సత్వరమే నూతనంగా శాంక్షన్ అయిన కోర్టు బిల్డింగుకు సంబంధించిన స్థల పరిశీలన విషయాన్ని కూడా పూర్తి చేసి వెళ్ళనున్నారు. జిల్లా న్యావాదుల సంఘం సంయుక్త కార్యదర్శి పి.ఆనంద్ ఆధ్వర్యంలో జిల్లా కోర్ట్ బార్ అసోసియేషన్ హాల్ లో వారికీ ఘనంగా సత్కరిస్తూ వీడుకోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు న్యాయమూర్తి చంద్ర కిషోర్, సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి వైష?వి, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ వికారాబాద్, నరసింహ, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ తాండూర్ నరేందర్, సీనియర్ న్యాయవాదులు పరమానంద రావు, కమల్ రెడ్డి, చౌదరి యాదవ్ రెడ్డీ, లవకుమార్, గోపాల్ రెడ్డి ,సంపూర? ఆనంద్, అశోక్ కుమార్, జనార్ధన్ రెడ్డీ,వసుంధర, సాయికుమార్, యాసీన్ కురేసి, పూజ, అనంతయ్య,సుధాకర్ రెడ్డీ,శ్రీనివాస్ రావు, శుభప్రద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో యువత మద్యానికి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### యువత విద్యారంగంలో ముందుండాలి

### సర్పంచ్ గొల్లూరు రాజు

### గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా చిన్న తూప్రా సర్పంచ్ గోల్లూరు రాజు

### గ్రామంలో డ్రగ్స్ అమ్మిన వారిని పట్టిస్తే 20,000 బహుమతి ప్రకటించిన సర్పంచ్ రాజు




**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం చిన్న తూప్రా గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతానని చిన్న తూప్రా గ్రామ సర్పంచ్ గోల్లూరి రాజు, అన్నారు. ఈ సందరరేగా చిన్న తూప్రా నూతన సర్పంచిగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత గ్రామంలో ఎక్కడైనా డ్రగ్స్ అమ్మిన సేవించిన వారిని పట్టిస్తే 20వేల రూపాయలు బహుమతిగా ఇస్తానని సర్పంచ్ రాజు, ప్రకటించారు. గ్రామంలో మద్యం సేవించిన వారిని పట్టించిన పదివేల రూపాయలు బహుమతి ప్రకటించారు. గ్రామంలో యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో 24 గంటలు పాటు ప్రజలకు అవసరానికి అంబులెన్స్ ఏర్పాటు చేస్తామన్నారు. యువత కోసం డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేస్తామని అన్నారు. గ్రామంలో డ్రైనేజ్, సిసి రోడ్లు, లైట్లు, వాటర్, విద్యుత్ సమస్యలు ఏమున్నా వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు ప్రజలు ఏ సమస్యతో నా వద్దకు వచ్చిన వెంటనే పరిష్కారం చేసి చూపిస్తానని అన్నారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. గ్రామంలో నిరుపేదలకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ సహకారాన్ని అందిస్తానని అన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేఎల్ఆర్ సహకారం తో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. గ్రామంలో నిరుపేదలు అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని అన్నారు. గ్రామంలో ప్రజా సంక్షేమ అభివృద్ధి చేయడమైన లక్ష్యం అని సర్పంచ్ రాజు అన్నారు.

# బంగ్లాదేశ్ హింస: పాకిస్తాన్ కుట్రనా!? - అంతర్గత సంక్షోభమా!?

బంగ్లాదేశ్‌లో రాజకీయ హింస ఇప్పుడు అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించింది. పోలీసు చర్యలు, ఎన్నికలు, భారతదేశాన్ని దోషిగా చిత్రిస్తూ... భారత జోక్యం కోసం అక్కడి మూకలు ఎదురు చూపులు చూస్తున్నాయి. కొత్త కుట్రలకు పాకిస్తాన్ రెడీగా ఉంది. బంగ్లాదేశ్ అంతా అల్లకల్లోలంగా ఉంది. ముఖ్యంగా, భారతదేశాన్ని దృష్టిలో పెట్టుకుని, పాకిస్తాన్, చైనా, బంగ్లాదేశ్ కలిసి కొత్త ప్రాంతీయ ఉమ్మడి సంస్థను ఏర్పాటు చేయాలనే ప్రయత్నాలు ఇటీవల బయటపడ్డాయి. ఈ విషయం దేశ రాజకీయాలపై కొత్త ప్రశ్నలను లేవనెత్తుతోంది.

**ప్రధాన సంఘటనలు:**

ఇటీవల బంగ్లాదేశ్‌లో జరిగిన సంఘటనలు చాలా తీవ్రమైనవి...ప్రముఖ యువనేత హత్య...జూలై 2024లో సైనిక ఉద్యోగాల కోటాలు రద్దు కోసం చేసిన ప్రదర్శనల్లో ముఖ్యమైన పాత్ర పోషించిన, షారిఫ్ ఒస్మాన్ హదీ అనే యువ నాయకుడిని ముసుగు ధరించిన దుండగులు డిసెంబర్ 12, 2025న హత్య చేశారు.. ఈ హత్య బంగ్లాదేశ్ అంతటా తీవ్ర అల్లర్లకు దారితీసింది. భారత్ మీద దాడులు: ప్రదర్శనకారులు భారత డెప్యూటీ హై కమిషనర్ నివాసంపై ఇటుకలు విసిరి, పోలీసులు బాష్ప వాయువును ప్రయోగించి, గుంపును చెదరగొట్టారు. మీడియా, సాంస్కృతిక సంస్థలపై దాడులు చేశారు. ముఖ్యంగా దేశంలోని ప్రముఖ వార్తాపత్రికలు 'ప్రాథోమ్‌ఆలో', 'ది డెయ్లీ స్టార్' కార్యాలయాలపై ఘోరమైన దాడులు జరిగాయి. 1961లో స్థాపించబడి బెంగాలీ సంగీతం, సంప్రదాయాలను ప్రోత్సహించే ప్రసిద్ధ సాంస్కృతిక సంస్థ 'ఛ్వాయనౌత్' పై దాడి జరిగింది, 55 సంవత్సరాల సాంస్కృతిక ఆర్కైవ్స్ తీవ్రంగా నష్టపోయాయి. మీడియా సంస్థలు, సాంస్కృతిక కేంద్రాలపై ఈ దాడులు ఏకీకృత బెంగాలీ గుర్తింపుపై దాడిగా పరిగణించారు. ఈ విషయంలో అంతర్జాతీయ సంస్థలు ఆందోళనలు వ్యక్తం చేశాయి. ఐక్యరాజ్యసమితి హింసను నిందించి, నిష్పాక్షిక, సత్వర విచారణకు డిమాండ్ చేసింది. బంగ్లాదేశ్‌లో శాంతి, శాంతియుత ఎన్నికల వాతావరణాన్ని కాపాడమని అన్ని పార్టీలకు విజ్ఞప్తి చేసింది.

**హింసకు కారణాలు:**

ఈ హింసకు ఒకే ఒక కారణం అంటూ ఏమీ చెప్పలేము. ఇది అనేక రాజకీయ, ప్రాంతీయ శక్తులు కలిసి తీసుకువచ్చిన పరిస్థితి.

**రాజకీయ శూన్యత మరియు అస్థిరత:**

షేక్ హసీనా పాలనకు వ్యతిరేకంగా 2024 జూలై-ఆగస్టులో జరిగిన అల్లర్లలో 1,400 మంది వరకు మరణించారు .వేలాది మంది గాయపడ్డారు. ఆమె దేశం విడిచి పెట్టిన తర్వాత, ఇంటరిమ్ ప్రభుత్వం ఏర్పాటయ్యింది. ఈ పరివర్తన కాలంలో ఏర్పడిన అధికార శూన్యత, అస్థిరత వర్తమాన హింసకు నేపథ్యం అయింది.

**భారతదేశ సహా యం కోసం ఎదురుచూపులు:**

ప్రదర్శనకారులు భారతదేశం పూర్వ ప్రధాని షేక్ హసీనా వంటి మాజీ ప్రభుత్వ సభ్యులకు ఆశ్రయం ఇవ్వకూడదని డిమాండ్ చేశారు. భారత్ డెప్యూటీ హై కమిషనర్ నివాసంపై జరిగిన దాడి ఈ అభిప్రాయాన్ని స్పష్టంగా చూపిస్తుంది.

**సామాజిక వైషమ్యాలు:**

చాలామంది స్త్రీలు బయట ఉండగా లైంగిక హింసకు గురయ్యారని, కొన్ని ప్రాంతాల్లో మతపరమైన ఘర్షణలు సామాజిక ఒడిదుడుకులు కూడా హింసకు దోహదం చేస్తున్నాయని వార్తలు వస్తున్నాయి.

**పాకిస్తాన్ పాత్రనా/ అంతర్గత సమస్యలా?:**

ప్రశ్నలు చాలా ఉన్నాయి. పాకిస్తాన్, చైనా బంగ్లాదేశ్‌తో కలిసి ఒక కొత్త ప్రాంతీయ సంస్థను ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తున్నాయని సూచనలు ఉన్నాయి. పాకిస్తాన్ డెప్యూటీ ప్రధానమంత్రి ఇషాక్ డార్ చెప్పిన ప్రకారం, ఈ కొత్త సంస్థ దక్షిణ ఆసియాలో భారతదేశం యొక్క ఆధిపత్యాన్ని సవాలు చేయడానికి ఉద్దేశించబడింది. షేక్ హసీనా పాలన తర్వాత బంగ్లాదేశ్‌తో పాకిస్తాన్ సంబంధాలు మెరుగుపడ్డాయి, పాకిస్తాన్ ప్రధానమంత్రి 13 సంవత్సరాల తర్వాత బంగ్లాదేశ్ సందర్శించాడు. అయితే, బంగ్లాదేశ్ లోని ప్రస్తుత హింసకు ప్రత్యక్షంగా పాకిస్తాన్ ప్రేరేపించిందని చెప్పే స్పష్టమైన సాక్ష్యాలు అయితే లేవు. బంగ్లాదేశ్ ప్రభుత్వం ఈ విషయంలో నిశ్శబ్దంగా ఉంది. దేశం లోపల అంతర్గత రాజకీయ



అస్థిరతే ప్రధాన కారణంగా కనిపిస్తోంది. అయినప్పటికీ, ఈ కొత్త ప్రాంతీయ ఒప్పందం దేశ లోపలి రాజకీయాలను ప్రభావితం చేయడానికి అవకాశాలు ఉన్నాయి.

**మేధావుల ఆందోళన**

బంగ్లాదేశ్ మేధావి వర్గం, సివిల్ సొసైటీ చాలా ఆందోళన చెందుతున్నారు. ప్రాథమిక స్వేఛలు, మీడియా స్వాతంత్ర్యం పై ఆంక్షలు: ప్రముఖ వార్తాపత్రికల కార్యాలయాలపై, సాంస్కృతిక సంస్థలపై జరిగిన దాడులు భావం వ్యక్తీకరణ స్వేఛ్ఛపై దాడిగా భావించబడ్డాయి. భద్రతా పరిస్థితి దారుణంగా ఉంది: హత్యలు, భౌతిక హింస, దాడులు విస్తరిస్తున్నందున, మహిళలు, బాలికలకు వ్యతిరేకంగా లైంగిక హింస, హిందూ యువకుడిని లించ్ చేయడం వంటి సంఘటనలు చాలా ఆందోళన కలిగిస్తున్నాయి.

**జవాబుదారీతనం లేమి:**

హత్యలు, హింస మితిమీరి జరిగినప్పటికీ, స్పష్టమైన విచారణ, సత్వర న్యాయ విచారణ లేకపోవడం చింతించదగిన విషయం.

**భారతదేశానికి అర్థాలు**

బంగ్లాదేశ్‌లోని పరిస్థితి భారతదేశానికి కొత్త చిక్కులను సృష్టిస్తుంది. సరిహద్దు భద్రతా ముప్పుగా మారుతుంది .బంగ్లాదేశ్‌లో అస్థిరత సరిహద్దు వెంట భద్రతా దళాలకు సవాలుగా మారవచ్చు. ప్రాంతీయ భూగోళ రాజకీయాలను చూస్తే పాకిస్తాన్, చైనా, బంగ్లాదేశ్ మధ్య కొత్త ప్రాంతీయ సంస్థను ఏర్పాటు చేయాలనే ప్రయత్నం జరుగుతోంది. ఈ కుట్ర వల్ల భారతదేశ ప్రాంతీయ ప్రాబల్యానికి ముప్పుగా పరిగణించ బడుతోంది. సాంస్కృతిక సంబంధాలు క్షీణిస్తున్నాయి...బంగ్లాదేశ్‌లో ఉమ్మడి బెంగాలీ భాష, సంస్కృతి గుర్తింపు పై అనుమానాలు... సంస్కృతిపై దాడులు జరగడం విచారకరం. చివరిగా...బంగ్లాదేశ్‌లో హింస దేశ లోపల అంతర్గత రాజకీయ సంక్షోభం. ప్రాంతీయ శక్తుల పోటీ కారణంగా ఏర్పడింది. ఇది ఒక సంక్లిష్టమైన రాజకీయ పజిల్, దీనిలో పాకిస్తాన్ యొక్క ప్రాంతీయ ప్రయత్నాలు ఒక ముఖ్యమైన భాగం. బంగ్లాదేశ్ ప్రజలు, ముఖ్యంగా యువత, ప్రజాస్వామ్యం, ఉద్యోగాలు,సమ న్యాయం కోసం పోరాడుతున్నారు. దేశం ముందుకు సాగాలంటే, పారదర్శకమైన రాజకీయ ప్రక్రియ, అన్ని పార్టీలతో చర్చ జరగాలి. అలాగే అంతర్జాతీయ మానవ హక్కుల ప్రమాణాలకు అనుగుణంగా విచారణ నిష్పాక్షికంగా జరిపించడం ముఖ్యం. బంగ్లాదేశ్‌లోని ప్రజలు, ముఖ్యంగా యువత భవిష్యత్తు రాజకీయ స్థిరత్వం, శాంతి కోసం ఎన్నికలు శాంతి యుతంగా జరగాలి. గెలిచిన పార్టీ ఇరుగుపొరుగు దేశాలతో సత్సంబంధాలు నెలకొల్పుకోవటం అవసరం. డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్. 9849328496.

# మందుమూల పరమేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన దండ్ల మురళి

పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువతో సన్మానం..

పార్టీ కోసం కష్టపడిన వారికి టికెట్ కేజాయించాలి..



**అక్షర విజేత ఉప్పల్ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం పరిధిలోని వంపుగూడ 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దండ్ల మురళి ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి.రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికలు, పార్టీ వ్యవహారాలపై విస్త ృతంగా చర్చించారు.అనేక సంవత్సరాలుగా పార్టీకి అంకితభావంతో కష్టపడుతున్న నాకు టికెట్ కేటాయించాలని ఆశయాన్ని వ్యక్తం చేశారు.అనంతరం బొకే అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అందరం కలిసి కట్టుగా పనిచేద్దాం.

# పని ఒత్తిడి మహమ్మారి




ఢిల్లీలోని బొటిక్ సేవల స్టార్టప్ కంపెనీ 'యెస్ మేడమ్' పేరు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరలవుతున్నది. పని ఒత్తిడికి గురవుతున్నట్టు అభ్యర్థించిన కొందరు ఉద్యోగులను తొలగించినట్టు వార్తలు వ్యాపించాయి. దీంతో ఆ వివాదం ముదిరిందని గమనించిన సదరు కంపెనీ దిద్దుబాటు చర్యలు చేపట్టింది. 'ఎవరినీ తొలగించలేదని, కొంతకాలం పాటు విరామం మాత్రమే' అని వివరణ ఇచ్చింది. దీంతో, ప్రైవేటు ఉద్యోగుల పని పరిస్థితులు ఒక్కసారిగా దేశవ్యాప్తంగా చర్చకు వచ్చాయి. నేడు పని ఒత్తిడి అనే సమస్య ప్రపంచవ్యాప్త మహమ్మారిలా మారిపోయింది. ఉద్యోగులు ఎదుర్కొనే శారీరక, మానసిక సమస్యలకు పని ఒత్తిడే కారణమని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. 'నిరంతరం అందుబాటులో ఉండటం' అనే సూత్రం ఈ రోజుల్లో తప్పనిస రైంది. ఒక సర్వే ప్రకారం ప్రతి పది మందిలో తొమ్మందుగురికి పనిగంటల వెలుపల ఆఫీసు ఫోన్లు వస్తున్నాయి. ఆ కాల్స్ ఎత్తకపోతే ప్రమోషన్లు నిలిపివేయడం వంటి సమస్యలు ఎదురైనట్టు 79 శాతం మంది చెప్పారు. దీని పర్యవసానంగా వ్యకిగతమనేది కుంచించుకుపోతున్నది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి నలుగురిలో ఒకరు పని ఒత్తిడి వల్ల చతికిలపడుతుంటే ఆసియాలో మాత్రం వారి సంఖ్య ప్రతి ముగ్గురిలో ఒకరుగా ఉండటం బాధాకరం. పని చేసే వయసులో ఉన్న 15 శాతం మంది వయోజనులు మానసిక సమస్యలతో బాధపడుతున్నట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక తెలియజేసింది. ఉద్యోగుల్లో మానసిక సమస్యల వల్ల ఏటా ప్రపంచవ్యాప్తంగా 1200 కోట్ల పనిదినాలు వ్యర్థమవుతున్నాయి. తద్వారా రూ.80 లక్షల కోట్ల పైచిలుకు నష్టం వాటిల్లుతున్నది. ఆర్థిక సరళీకరణల అనంతర కాలంలో హక్కులు, యూనియన్లు బలహీనపడిపోవడం ప్రస్తుత పరిస్థితులకు ప్రధాన కారణం. ఉద్యోగ భద్రత అనేది ఉల్లిపొరలా పలుచనైంది. ఈ నేపథ్యంలోనే ఉద్యోగ భారం ఉసురు తీస్తున్నది. లక్ష్యాలు అందుకోవడం కోసం తీసే పరుగుల్లో అలసిసొలసి అసువులు బాసేవారి సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నది. బహుళజాతి దిగ్గజ సంస్థ 'ఎర్నెస్ట్ అండ్ యంగ్'లో పనిచేస్తున్న 26 ఏండ్ల యువతి పని ఒత్తిడి కారణంగా ఇటీవల మరణించిందన్న వార్త సంచలనమైంది. నిజానికి ఈ తరహా మరణాలు లెక్కల్లోకి ఎక్కవన్నది తెలిసిందే. ఓ వైపు ఈ సమస్యకు పరిష్కారం కనుగొనడంపై ఆరోగ్య, సామాజికరంగ నిపుణులు బుర్రలు బద్దలు కొట్టుకుంటుంటే ఇన్ఫోసిస్ నారాయణమూర్తి మాత్రం పనిగంటలు పెంచాలని బాంబు పేలుస్తున్నారు. వారానికి 48 గంటల పని సమయంతోనే తిప్పలు పడుతుంటే ఆయ న ఏకంగా 70 గంటలకు పెంచాలని సూచించడం విడ్డూరం. ఈ ఆచరణ సాధ్యం కాని ప్రతిపాదనల మాట అలా ఉంచితే తక్షణం కావాల్సింది ఉద్యోగుల సంక్షేమం. ఉద్యోగం చేయడానికి బతుకుతున్నామో లేక బతికేందుకు ఉద్యోగం చేస్తున్నామో తెలియని విషమ వలయంలో వారు ఊగిసలాడుతున్నారు. వీలైనంత త్వరలో పని పరిస్థితులు చక్కదిద్ది బతుకుపై భరోసా కల్పించాల్సిన అవసరం ఉన్నది. ప్రాజెక్టులు, కాంట్రాక్టుల విషయంలోనే కాదు, ఉద్యోగుల సంక్షేమం విషయంలోనూ ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం అభిలషణీయమే.

# ఫ్రీజ్‌లో తరచుగా ఐస్ పేరుకుపోతుందా ఇలా తొలగించండి బెస్ట్ ట్రిక్స్



వేసవి కాలంలో రిఫ్రిజిరేటర్ల వాడకం మరింత పెరిగింది. నీటిని చల్లబరచడానికి రిఫ్రిజిరేటర్‌ను సాధారణంగా ఉపయోగిస్తారు. కానీ మీ ఫ్రిజ్ కొంచెం పాతదైతే, దాని ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవచ్చని మీరు చాలాసార్లు గమనించి ఉంటారు. ఈ సమస్య చాలా సాధారణం. కానీ ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోయినప్పుడు దానిని తొలగించడం కష్టమవుతుంది. సాధారణంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవడం చూస్తూనే ఉంటాము. ఇలాంటి సమస్య ఎక్కువగా పాత రిఫ్రిజిరేటర్లలో కనిపిస్తుంది. అధికంగా మంచు పేరుకుపోవడం వల్ల, రిఫ్రిజిరేటర్ స్థలం తగ్గుతుంది. అందుకే ఇంట్లో రిఫ్రిజిరేటర్‌లో మంచు పేరుకుపోవడం సమస్యను ఎలా పరిష్కరించవచ్చో తెలుసుకుందాం. సాధారణంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవడం చూస్తూనే ఉంటాము. ఇలాంటి సమస్య ఎక్కువగా పాత రిఫ్రిజిరేటర్లలో కనిపిస్తుంది. అధికంగా మంచు పేరుకుపోవడం వల్ల, రిఫ్రిజిరేటర్ స్థలం తగ్గుతుంది. అందుకే ఇంట్లో రిఫ్రిజిరేటర్‌లో మంచు పేరుకుపోవడం సమస్యను ఎలా పరిష్కరించవచ్చో తెలుసుకుందాం.

**1 / 6**

గోరువెచ్చని నీటిని వాడండి: డీఫ్రాస్టింగ్ ప్రక్రియను వేగవంతం చేయడానికి మీరు రిఫ్రిజిరేటర్‌లో వెచ్చని నీటిని ఉంచవచ్చు. ఆవిరి బయటకు వెళ్ళినప్పుడు మంచు కరగడం ప్రారంభమవుతుంది. ఒక బకెట్, కుండ లేదా పాన్‌లో వేడి నీటిని నింపి, ఫ్రీజర్ కంపార్ట్‌మెంట్‌లో ఉంచి తలుపు మూసివేయండి. గోరువెచ్చని నీటిని వాడండి: డీఫ్రాస్టింగ్ ప్రక్రియను వేగవంతం చేయడానికి మీరు రిఫ్రిజిరేటర్‌లో వెచ్చని నీటిని ఉంచవచ్చు. ఆవిరి బయటకు వెళ్ళినప్పుడు మంచు కరగడం ప్రారంభమవుతుంది. ఒక బకెట్, కుండ లేదా పాన్‌లో వేడి నీటిని నింపి, ఫ్రీజర్ కంపార్ట్‌మెంట్‌లో ఉంచి తలుపు మూసివేయండి.

**2 / 6**

డీఫ్రాస్ట్ డ్రెయిన్ శుభ్రం చేయడం మర్చిపోవద్దు: చాలా రిఫ్రిజిరేటర్ల ఉపరితలంపై ఒక డ్రెయిన్ ఉంటుంది. అది రిఫ్రిజిరేటర్ నుండి మురికి నీటిని బయటకు పంపుతుంది. ఈ గొట్టం మూసుకుపోతే మీ రిఫ్రిజిరేటర్‌లో ఎక్కువ మంచు పేరుకుపోవచ్చు. దీన్ని నివారించడానికి ప్రతిరోజూ రిఫ్రిజిరేటర్‌ను శుభ్రం చేస్తూ ఉండండి. అలాగే మురికిని తొలగించండి. మంచును కరిగించడానికి మీరు రిఫ్రిజిరేటర్ తలుపు తెరిచి ఉంచవచ్చు. కానీ శుభ్రం చేసే ముందు ఫ్రిజ్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేయండి. డీఫ్రాస్ట్ డ్రెయిన్ శుభ్రం చేయడం మర్చిపోవద్దు: చాలా రిఫ్రిజిరేటర్ల ఉపరితలంపై ఒక డ్రెయిన్ ఉంటుంది. అది రిఫ్రిజిరేటర్ నుండి మురికి నీటిని బయటకు పంపుతుంది. ఈ గొట్టం మూసుకుపోతే మీ రిఫ్రిజిరేటర్‌లో ఎక్కువ మంచు పేరుకుపోవచ్చు. దీన్ని నివారించడానికి ప్రతిరోజూ రిఫ్రిజిరేటర్‌ను శుభ్రం చేస్తూ ఉండండి. అలాగే మురికిని తొలగించండి. మంచును కరిగించడానికి మీరు రిఫ్రిజిరేటర్ తలుపు తెరిచి ఉంచవచ్చు. కానీ శుభ్రం చేసే ముందు ఫ్రిజ్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేయండి.

**3 / 6**

మంచును కరిగించడానికి హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించడం: మంచును కరిగించడానికి ఫ్యాన్ లేదా హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించండి. మీ ఇల్లు వెచ్చగా ఉంటే గాలి మంచును కరిగించడానికి సహాయపడుతుంది. మంచును త్వరగా కరిగించడానికి మీరు ఫ్రీజర్ లోపల హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించవచ్చు.

# తెలంగాణ తల్లిపై కుట్రల రాజకీయమా?

కాంగ్రెస్ ప్రభుత్వం పట్టుబట్టి మరీ 'తెలంగాణ తల్లి' కొత్త విగ్రహాన్ని ప్రతిష్ఠించింది. సోమవారం సాయంత్రం సచివాలయంలో వేలాదిమంది మహిళల సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. సచివాలయ ప్రధాన ద్వారం ఎదురుగా ప్రభుత్వం ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. అయితే, కాంగ్రెస్ పార్టీ రూపొందించిన కొత్త విగ్రహం తెలంగాణ తల్లి కాదని, కాంగ్రెస్ తల్లి అని బీఆర్ఎస్ తీవ్రంగా విమర్శించింది. అంతేకాదు, కావాలంటే ఆ విగ్రహాన్ని గాంధీభవన్‌లో ప్రతిష్ఠించుకోవాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వానికి సూచించారు. కానీ, సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం ఇప్పటివరకున్న విగ్రహం తెలంగాణ తల్లి వలె లేదని, దేవత లాగా ఉన్నదనే బలహీన వాదన వినిపించారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ స్పృహను మరిపించడానికి పరాయి పాలకులు అన్నిరకాలుగా ప్రయత్నించారు. దానికి విరుగుడుగా తెలంగాణ తల్లి ఆవిర్భవించింది. మేధావులు, కవులు, కళాకారులు యోచించి, చర్చించి తెలంగాణ చారిత్రక, సాంస్కృతిక, సామాజిక నేపథ్యంలోంచి ఉద్యమ అవసరంగా 2007లో తెలంగాణ తల్లి రూపాన్ని తీర్చిదిద్దుకున్నాం. ఆ రూపాన్ని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మార్చడం అనవసరం. తెలంగాణ తల్లి కొత్త విగ్రహం పలు వివాదాలు, ఆరోపణలకు గురై రాజకీయ ఉపకరణంగా మారిం ది. తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని మార్చడంపై బీఆర్ఎస్ మొదటి నుంచీ విమర్శిస్తూనే వస్తున్నది. మతపరమైన భావనలు పుష్కలం గా ఉండే ఎంఐఎం దేవతలను, అమ్మలను విగ్రహాలుగా పెట్టడాన్ని ఎలాగూ ఆమోదించదు. ఇక బీజేపీ నేతలు తమాషా చూసే ధోరణిని అవలంబిస్తున్నట్టుగానే కనిపిస్తున్నది. సగటు తెలంగాణ అమ్మ, సాధారణ మహిళ రూపంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని రేవంత్ రెడ్డి ఆవిష్కరించగా, అందుకు పోటీగా మేడ్చల్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆ పార్టీ నేతలు మునపటి తెలంగాణ తల్లి విగ్రహాన్నే మళ్లీ తాజాగా ఆవిష్కరించారు. ఉద్యమ సమయంలో రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహంలో రాచరికపు ఆనవాళ్లున్నాయని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ఆరోపించింది. గతేడాది డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ వెంటనే తెలంగాణ తల్లి విగ్రహ రూపు మార్చడంపై దృష్టిపెట్టింది. విగ్రహం ఎలా ఉండాలనే దానిపై అందుబాటులో ఉన్న తమ పార్టీ అనుకూలురతో సమాలోచనలు జరిపి కొత్త విగ్రహాన్ని రూపొందించింది. ఈ నేపథ్యంలో 'దేవత వరాలు ఇస్తుంది, అమ్మ ఆకలి తీరుస్తుంది. ఈ తల్లి మన అమ్మకు ప్రతిరూపం' అని కొత్త విగ్రహంపై వస్తున్న విమర్శలపై సీఎం రేవంత్ వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. 'ఈమె అమ్మ, ఆమె దేవత. దేవత కన్నా అమ్మే గొప్ప' అనే అర్థం వచ్చేటట్టు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారు. కానీ, ఇది రాజకీయ ఉద్దేశంతో చేసిన ప్రతిచర్య తప్ప ఇందులో ఔచిత్యం అంతగా లేదు. పరిపాలనలో తమ ముద్ర ఉండాలని పాలకులు అనుకోవడం సహజమే. కానీ, ఉన్నవాటిని తుడిచి తమ ముద్ర వేసుకోవడం వర్తమాన ప్రజాస్వామికపు రోజుల్లో సబబు కాదు. చివరికి ఇది కాంగ్రెస్, బీఆర్ఎస్ గొడవగా, ఇంకా పిండితార్థం తీస్తే కులాల గొడవగా మార్చారు. 'తెలంగాణ తల్లి రూపాన్ని మార్చడం మూర?త్వం. సీఎం తల తిక్క ఆలోచనలతో తెలంగాణ అస్తిత్వాన్ని గాయపరుస్తున్నారు. తెలంగాణ అస్తిత్వం, ప్రజల ఆకాంక్షల గురించి తెలియని రేవంత్‌రెడ్డి.. రాజకీయ స్వార్థంతో, నా మీద కక్షతో పిచ్చి పనులకు పూనుకొంటున్నారు' అని కేసీఆర్ అన్నారు. నిజానికి,



తెలంగాణ తల్లి భావన కేసీఆర్ ఒక్కరిది కాదు, యావత్ తెలంగాణ సమాజానిది. ఈ మాటను కేసీఆర్ కూడా స్పష్టం చేశారు. అయితే, ఆ భావనకు రూపం ఇచ్చే పనికి మాత్రమే కేసీఆర్ పూనుకున్నారు. కేసీఆర్ ఆహ్వానం మేరకు కొందరు తెలంగాణ ఆలోచనాపరుల సూచన ప్రకారం%ౌ% ప్రొఫెసర్ తోమారపు గంగాధర్ తెలంగాణ తల్లి విగ్రహానికి తుది రూపునిచ్చారు. కేసీఆర్ పెట్టిండని విగ్రహరూపు మార్చాలనుకోవడం సబబు కాదు. తెలంగాణను ఆంధ్రాలో కలుపుకోవాలనే కుట్రలో భాగంగా ఆంధ్రా మాతను పక్కనబెట్టి తెలుగుతల్లిని నాడు పరాయి పాలకులు తెరమీదికి తెచ్చారు. అయితే, 70 ఏండ్ల కిందటనే దాశరథి, రావెళ్ల వెంకట్రామారావు వంటి కవులు, తెలంగాణ తల్లి భావనను చిక్కబరిచారు, ప్రచారంలోకి తీసుకువచ్చారు. భాషాప్రయుక్త రాష్ట్రాల పేరిట తెలంగాణ, ఆంధ్రా విలీనానికి ముందే 'నా తెలంగాణ తల్లి కంజాతవల్లి' అని దాశరథి అనగా.. 'నా తల్లి తెలంగాణరా.. వెల లేని నందనోద్యానమ్మురా' అని రావెళ్ల వెంకట్రామారావు అన్నారు. కాకతీయుల కాలం నాటి మూలాలతో సాంస్కృతిక అస్తిత్వ భావనలు ప్రతి తెలంగాణ పౌరుడిలో నిక్షిప్తమై ఉంటాయి. వారందరి ఆకాంక్షల ఫలితమే తెలంగాణ తల్లి. ప్రజల్లో తెలంగాణ స్పృహను పెంచి వారిలో ఐక్యతను పెంచడానికి తెలంగాణ తల్లి భావన అవసరమైంది. ఉద్యమ కాలంలో తెలంగాణ అస్తిత్వానికి ఒక ప్రతీక అవసరమై, దానికొక పవిత్రతను ఆపాదించడానికి ఒక రూపం కావాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలోంచే తెలంగాణ తల్లి రూపుదిద్దుకున్నది.

అయితే, ప్రస్తుత పాలకులు అల్పమైన తాత్కాలిక ప్రయోజనాల కోసం ఈ విషయాన్ని రాజకీయం చేస్తున్నారు. 'మా తెలుగు తల్లికి మల్లెపూ దండా' అని తెలంగాణ పిన్న పెద్దలతో పరాయి పాలకులు పాడించారు. కానీ, వట్టికోట ఆళ్వారుస్వామి, కాళోజీ నారాయణరావు, పల్లా దుర్గయ్య, సురవరం ప్రతాపరెడ్డి లాంటి వారు ఆంధ్రా వేరు, తెలంగాణ వేరు అనే స్పృహతో పని చేశారు. ఆ స్పృహ చిక్కబడి తెలంగాణ ఉద్యమమైంది. ఉమ్మడి రాష్ట్రంలో రెడ్ల ప్రాబల్యం ఉన్న కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు వారు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో మనస్ఫూర్తిగా పాల్గొనలేదు. కవులు, రచయితలు, కళాకారులు, జర్నలిస్టులు, ఉపాధ్యాయ, ఉద్యోగులు తెలంగాణ ఉద్యమానికి బాసటగా నిలిచారు. భాష, యాసలు, సంస్కృతి, చరిత్ర, అస్తిత్వాల పట్ల తమ కవిత్వం, రచనలు ఆటపాటల ద్వారా ప్రజల్లో ఉద్యమం పట్ల అవగాహన పెంచారు. భావజాలాన్ని వ్యాప్తిజేశారు. ఆ క్రమంలో తెలంగాణ తల్లి రూపుదిద్దుకున్నది. మలిదశ ఉద్యమ సమయంలో తెలంగాణ అస్తిత్వ చేతన బలంగా ముందుకువచ్చింది. తెలంగాణ ప్రజల్లో అస్తిత్వ భావనకు ఊపిరిపోసింది. అప్పుడే తెలుగు తల్లిని 'ఎవడి తల్లి దిక్కుమాలిన తల్లి' అని ఉద్యమ నాయకుడు కేసీఆర్ ఈసడించుకున్నారు. 'మా తల్లి మాకు ఉంటుం ది. మా తల్లి తెలంగాణ తల్లి' అని అన్నారు. గిరిజనుల్లో పొలానికి, పశువుల పాకకు, పురిటిగడ్డకు కూడా దేవత ఉంటుంది. తెలంగాణ గ్రామాల్లో ఇంటికో మైసమ్మ, ఊరికో ఊరడమ్మ, చెరువుకో కట్ట మైసమ్మ, కోటకో కోట మైసమ్మ ఉంటుంది. అన్ని శుభకార్యాల్లో నేటికీ తొలి పూజలు వీరికే అందుతాయి. అటువంటిది నాలుగు కోట్ల మందికి, రెండు కోట్ల చదరపు కిలోమీటర్ల ప్రాంతానికి తల్లి ఎందుకు ఉండొద్దనే ఉద్దేశం నుంచే తెలంగాణ తల్లి ఆలోచన పుట్టిం ది. ఎల్లమ్మకు ప్రతీకగా గవ్వలు చలామణిలో ఉన్నాయి. సమ్మక్క-సారలమ్మలకు ప్రతీకగా కుంకుమ భరిణని భావిస్తున్నాం. శంఖుచక్రాలను విష్ణుమూర్తిగా కొలుస్తాం. అలాగే తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక తెలంగాణ తల్లి. 'ఒక ప్రాంత ప్రజల అస్తిత్వానికి చిహ్నంగా ఉండాల్సిన తల్లి రూపం దివ్యంగా, భవ్యంగా, భగవత్ స్వరూపంగా ఉండాలె. ప్రజలు చూడగానే చేతులెత్తి నమస్కరించుకునేలా ఉండాలె' అని బీఆర్ఎస్ నేతలు మొదటి నుంచీ చెప్తున్నారు. కొత్త విగ్రహావిష్కరణ గొప్ప నిర్ణయమని ప్రభుత్వం అంటున్నది. నాలుగు కోట్ల ప్రజల ఆలోచన కొత్త తల్లి అని సీఎం చెప్తున్నారు. అంతేకాదు, దయచేసి రాజకీయాలకతీతంగా తెలంగాణ తల్లి రూపాన్ని ఆమోదిద్దామని అన్నారు. కానీ, పాత ప్రభుత్వం తీసుకున్న అన్ని నిర్ణయాలను తిరగదోడుదామనేది మంచి సంప్రదాయమైతే కాదు. ఇది అలవాటుగా మారితే ప్రభుత్వం మారినప్పుడల్లా ఈ మార్పులు ప్రధాన వ్యాపకాలు అయిపోతాయి. పాత వారి ఆనవాళ్లు లేకుండా చేస్తామనే తలంపు మంచిది కాదు. సరికొత్త ఆలోచనలు, ప్రజారంజక పాలనా పద్ధతులతో చరితార్థులు కావాలె కానీ, ఇలా చేయడం రాజకీయం తప్ప మరేమీ కాదు.

# మజ్జిగలో ఇది ఒక్కస్పూన్ కలుపుకొని తాగితే చాలు బొడ్డు చుట్టూ కొవ్వు కొవ్వొత్తిలా కరగాల్సిందే



మజ్జిగ శరీర వేడిని తగ్గించి బాడీని చల్లబరుస్తుంది. మజ్జిగ దాహాన్ని తీర్చడమే కాకుండా శరీరానికి అవసరమయ్యే సోడియం, క్యాల్షియంను అందిస్తుంది. ఇవి శరీరానికి శక్తిని అందించి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అనేక అనారోగ్య సమస్యల నుంచి దూరంగా ఉంచుతాయి. దీంతో ఆరోగ్యం మెరుగుపడుతుంది. అయితే, ఇన్ని లాభాలున్న మజ్జిగను అల్లంతో కలిపి తీసుకుంటే రెట్టింపు లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఒక గ్లాస్ మజ్జిగలో 1 టీస్పూన్ అల్లం రసం కలిపి, కొద్దిగా జీలకర్ర పొడి, నిమ్మరసం వేసి మిక్స్ చేయాలి. చల్లగా తాగితే మరింత లాభదాయకం అంటున్నారు ఆరోగ్యనిపుణులు. వేసవిలో మజ్జిగ ఒక గొప్ప పానీయం అంటున్నారు. ఇది లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉందని చెబుతున్నారు. ఒక గ్లాస్ మజ్జిగలో 1 టీస్పూన్ అల్లం రసం కలిపి, కొద్దిగా జీలకర్ర పొడి, నిమ్మరసం వేసి మిక్స్ చేయాలి. చల్లగా తాగితే మరింత లాభదాయకం అంటున్నారు ఆరోగ్యనిపుణులు. వేసవిలో మజ్జిగ ఒక గొప్ప పానీయం అంటున్నారు. ఇది లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉందని చెబుతున్నారు.

**1 / 5**

అల్లం మజ్జిగ వేసవిలో శరీర ఉష్ణోగ్రతను తగ్గించడానికి సహాయపడుతుంది. డీహైడ్రేషన్ సమస్యలు నివారించడంలో ఇది మంచి శీతల పానీయం. మజ్జిగలో ప్రోబయాటిక్స్ ఉండటంతో జీర్ణవ్యవస్థ బలపడుతుంది. అల్లం కలిపి తాగితే అజీర్ణం, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి. అల్లం మజ్జిగ వేసవిలో శరీర ఉష్ణోగ్రతను తగ్గించడానికి సహాయపడుతుంది. డీహైడ్రేషన్ సమస్యలు నివారించడంలో ఇది మంచి శీతల పానీయం. మజ్జిగలో ప్రోబయాటిక్స్ ఉండటంతో జీర్ణవ్యవస్థ బలపడుతుంది. అల్లం కలిపి తాగితే అజీర్ణం, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి.

**2 / 5**

అల్లంలో యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటంతో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వేసవికాలంలో ఇన్‌ఫెక్షన్లను నివారించడంలో ఇది సహాయపడుతుంది. మజ్జిగ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచే మంచి సహజ పానీయం. వేసవిలో డిహైడ్రేషన్ గా ఉన్నప్పుడు ఇది తాగడం చాలా మంచిది. అల్లంలో యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటంతో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వేసవికాలంలో ఇన్‌ఫెక్షన్లను నివారించడంలో ఇది సహాయపడుతుంది. మజ్జిగ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచే మంచి సహజ పానీయం. వేసవిలో డిహైడ్రేషన్ గా ఉన్నప్పుడు ఇది తాగడం చాలా మంచిది.

**3 / 5**

అల్లం మజ్జిగ పొట్టలో మంటను తగ్గిస్తుంది. ఇది గ్యాస్, గ్యాస్ట్రిక్ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మజ్జిగ తక్కువ కేలరీలతో ఉండటంతో బరువు తగ్గే వారికి ఇది మంచి ఎంపిక. అల్లం మెటబాలిజాన్ని పెంచి కొవ్వు కరిగించడంలో సహాయపడుతుంది. అల్లం మజ్జిగ పొట్టలో మంటను తగ్గిస్తుంది. ఇది గ్యాస్, గ్యాస్ట్రిక్ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మజ్జిగ తక్కువ కేలరీలతో ఉండటంతో బరువు తగ్గే వారికి ఇది మంచి ఎంపిక. అల్లం మెటబాలిజాన్ని పెంచి కొవ్వు కరిగించడంలో సహాయపడుతుంది.

**4 / 5**

పాలతో పోలిస్తే మజ్జిగలో కొవ్వు, కేలరీలు తక్కువగా ఉంటాయి. కానీ, ఇది ప్రోటీన్, కాల్షియం ఎక్కువగా వుంటుంది. అంతే కాకుండా, మజ్జిగలో సోడియం, పొటాషియం, భాస్వరం, విటమిన్లు తక్కువ మొత్తంలో ఉంటాయి. మిక్సర్ జార్‌లో కొద్దిగా పెరుగు వేసి, చిన్న అల్లం ముక్కను మెత్తగా కోసి, అవసరమైనంత ఉప్పు వేసి బాగా గ్రైండ్ చేసుకోవాలి.

# చలికాలంలో కిడ్నీలను కాపాడుకుందాం ఇలా



చలికాలం.. కిడ్నీలకు కీడు తెస్తుంది. చల్లని వాతావరణం.. మూత్రపిండాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. శీతకాలంలో రోగనిరోధక శక్తి తగ్గిపోవడం.. కిడ్నీల పనితీరును మరింత దెబ్బతీస్తుంది. 'చలి'లో దాహం వేయకపోవడం, నీళ్లు తక్కువగా తీసుకోవడం కూడా.. మూత్రపిండాలపై ఒత్తిడిని పెంచుతుంది. ఈ క్రమంలో కిడ్నీలను కాపాడుకోవాలంటే.. ప్రత్యేక ఆహారాన్ని తీసుకోవడంతోపాటు, కొన్ని పదార్థాలను దూరం పెట్టాల్సిన అవసరం ఉన్నది. వేసవి, వర్షాకాలంతో పోలిస్తే.. చలికాలంలో రక్తపోటు అధికంగా ఉంటుందని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ కాన్ఫరెన్స్‌లో సమర్పించిన కొత్త పరిశోధన చెబుతున్నది. దీని అధిక రక్తపోటు.. కిడ్నీలను తీవ్రంగా దెబ్బతీస్తుంది. మూత్రపిండాల్లోని రక్తనాళాలపై అధిక ఒత్తిడి పడి.. బలహీనంగా మారిపోతాయి. క్రమంగా కిడ్నీలు పనిచేయకుండా పోతాయి. కాబట్టి, ఆహారంలో ఉప్పును తగ్గించాలి. బీపీని కంట్రోల్‌లో ఉంచుకోవాలి. చలికాలంలో తీపి పదార్థాలపైకి మనసు ఎక్కువగా మళ్లుతుంది. కాఫీలు, టీలు తాగడం కూడా పెరుగుతుంది. ఈ రెండు కారణాలతో రక్తంలో చక్కెర స్థాయులు అదుపు తప్పుతాయి. కిడ్నీలు దెబ్బతిని.. 'డయాబెటిక్ నెఫ్రోపతీ' అనే పరిస్థితికి దారితీస్తుంది. ఫలితంగా.. రక్తంలోని వ్యర్థాలను వడపోసే సామర్థ్యం తగ్గిపోతుంది. ఇది దీర్ఘకాలికంగా కొనసాగితే.. కిడ్నీలు పనిచేయకుండా పోతాయి. కాబట్టి, ఈకాలంలో తీపిని దూరం పెట్టడమే క్షేమం. శీతకాలంలో చెమట తక్కువగా పడుతుంది. దాంతో చెమట రూపంలో బయటికి వెళ్లిపోవాల్సిన సోడియం.. మూత్రంలో కలిసిపోతుంది. ఫలితంగా.. మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే అవకాశం ఉంటుంది. కాబట్టి, ఈ సమస్య నుంచి బయటపడేందుకు నిత్యం వ్యాయామం తప్పనిసరి. ఒళ్లంతా చెమట పట్టేలా.. వ్యాయామం చేయడం మంచిది. చలికాలంలో జలుబు, దగ్గు, తుమ్ములు, జ్వరాలు.. ఇలా అనేక ఆరోగ్య సమస్యలు పలకరిస్తాయి. వాటి నుంచి బయటపడేందుకు ట్యాబ్లెట్లను ఆశ్రయిస్తుంటారు చాలామంది. అయితే, కొన్నిరకాల మందులు కిడ్నీల పనితీరుపై ప్రభావం చూపుతాయి. కిడ్నీలకు రక్తప్రసరణను తగ్గిస్తాయి. అందుకే.. చిన్నచిన్న సమస్యలకూ మాత్రలు వేసుకోవడం తగ్గించాలి.

**వీటిని తినాల్సిందే..**

ఒమేగా-3 కొవ్వులు అధికంగా ఉండే సాల్మన్, ట్యూనా చేపలను తినడం వల్ల మూత్రపిండాల ఆరోగ్యం మెరుగుపడుతుందని 'నేషనల్ కిడ్నీ ఫౌండేషన్' అధ్యయనం చెబుతున్నది. వీటి వల్ల రక్తంలో కొవ్వు స్థాయులు, అధిక రక్తపోటు తగ్గి.. మూత్రపిండాలపై ఒత్తిడి తగ్గుతుంది.

సిట్రస్ జాతి పండ్లు.. మూత్రపిండాల్లోని రాళ్లను కరిగిస్తాయి. మూత్రనాళాలను సంరక్షిస్తాయి.

పొటాషియం అధికంగా ఉండే చిలగడ దుంపలు.. శరీరంలో సోడియం స్థాయులను సమతుల్యం చేస్తాయి. మూత్రపిండాలపై సోడియం ప్రభావాన్ని తగ్గిస్తాయి.

నీటి శాతం ఎక్కువగా ఉండే దోసకాయలు.. శరీరంలోని టాక్సిన్స్‌ను బయటికి పంపించడంతోపాటు మూత్ర పిండాలను హైడ్రేటెడ్‌గా ఉంచడంలోనూ ముందుంటాయి.

## లక్ష దాటిన వెండి ధర..! బంగారంతో పోటీ పడే రోజులు దగ్గరల్లోనే..




వెండి ధరలు గణనీయంగా పెరిగి కిలో రూ.1 లక్షకు పైగా చేరాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గించే అంచనాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, రూపాయి బలహీనత వంటి కారణాల వల్ల ఈ పెరుగుదల సంభవించింది. యాక్సిస్ సెక్యూరిటీస్ ప్రకారం, వెండి ధర మరింత పెరిగే అవకాశం ఉంది. ఒకవైపు బంగారం ధర పెరుగుదల చూసి భయపడుతున్న వారికి మరోవైపు వెండి నేనేం తక్కువ కాదు అని చెబుతోంది. తాజాగా వెండి ధర గణనీయంగా పెరిగింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ రేపో రేటు తగ్గింపు అంచనాలు పెరుగుతున్నాయి. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ లో జూలై గడువు ముగియడంతో వెండి భవిష్యత్ ఒప్పందాలు 2 శాతానికి పైగా పెరిగి తొలిసారిగా కిలోకు రూ.1.09 లక్షల కీలక స్థాయిని దాటాయి. ఆగస్టు నెల గడువు ముగిసే ఫ్యూచర్స్ కాంట్రాక్టులు బుధవారం లో కిలోకు రూ.1,09,250 వద్ద ఆల్ టైమ్ గరిష్ట స్థాయిని తాకాయి. అవి వాటి ఆల్ టైమ్ కనిష్ట స్థాయి అయిన కిలోకు రూ.88,050 నుండి దాదాపు 24 శాతం పెరిగాయి. సెప్టెంబర్ నెల గడువు ముగిసే ఫ్యూచర్ కాంట్రాక్టులు కూడా ఈ రోజు కిలోకు రూ.1,10,420 వద్ద కొత్త ఆల్ టైమ్ గరిష్ట స్థాయిని తాకాయి. దేశీయ మార్కెట్లో ధరలు కూడా గణనీయంగా పెరిగాయి. ఇన్వెస్టర్‌గెయిన్ డేటా ప్రకారం.. భారత్‌లో వెండి సగటు ధర కిలోకు రూ.1,10,000గా ఉంది. ముఖ్యంగా చమురు సంపన్న మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు కూడా వెండి ధరల పెరుగుదలకు కారణం కావచ్చు. రూపాయి బలహీనత బంగారం, వెండి ధరలకు కూడా మద్దతు ఇవ్వవచ్చు. డాలర్ ఇండెక్స్‌లో అస్థిరత, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల మధ్య ఈ వారం బంగారం, వెండి ధరలు అస్థిరంగా ఉంటాయని పృథ్వీ ఫిన్‌మార్ట్ డైరెక్టర్ మనోజ్ కుమార్ జైన్ ఇటీవల అన్నారు. యాక్సిస్ సెక్యూరిటీస్ ప్రకారం.. వెండి ధర రూ.107,400 కంటే మరింత పెరిగి రూ.1,11,000, రూ.1,13,000 కు వెళ్తుందని అంచనా వేసింది. ఇలా వెండి ధర పెరుగుతూ పోతే భవిష్యత్తులో బంగారం ధరతో కూడా పోటీ పడే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## త్వరలో పట్టాలెక్కనున్న వందే భారత్ స్లీపర్ రైళ్లు.. ఎలా ఉందో చూశారంటే ఆగలేరు!




పూర్తి అందుబాటులోకి రాకమునుపే.. నిర్మాణంలో ఉన్న వందే భారత్ స్లీపర్ ట్రైన్‌కు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వీడియోలో ట్రైన్ లోపలి ఇంటీరియర్, బెడ్లు, సౌకర్యాలన్నీ ఆ వీడియోలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ రైళ్లో ప్రయాణించడం అంటే..హై-ఎండ్ హోటల్‌లో ఒకరాత్రి గడిపిన ఫీలింగ్ తప్పక కలుగుతుందని చెబుతున్నారు. రైలు ప్రయాణికులకు నిజంగానే ఇది గుడ్‌న్యూస్‌గా చెప్పాలి. ఎందుకంటే.. వచ్చే నెల నుండి వందే భారత్ స్లీపర్ రైళ్లు పట్టాలపై పరిగెత్తనున్నాయి. ఈ రైళ్లు రాత్రిపూట ప్రయాణాల కోసం ప్రత్యేకంగా రూపొందించబడ్డాయి. వేగవంతమైన ప్రయాణం, ఆధునిక సౌకర్యాలతోపాటు హాయిగా నిద్రపోయేందుకు అనుకూలంగా బెర్తులు అందుబాటులో ఉండున్నాయి. ప్రస్తుతం ఉన్న సీటింగ్ వందే భారత్ రైళ్లకు కొనసాగింపుగా ఇవి ప్రయాణికులకు సరికొత్త అనుభూతిని అందించనున్నట్టు రైల్వే వెల్లడించింది. వందేభారత్ స్లీపర్ కోచ్ రైలుకు సంబంధించిన వీడియో ఒకటి ఇప్పుడు ఇంటర్‌నెట్‌లో చక్కర్లు కొడుతోంది. పూర్తి అందుబాటులోకి రాకమునుపే.. నిర్మాణంలో ఉన్న వందే భారత్ స్లీపర్ ట్రైన్‌కు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వీడియోలో ట్రైన్ లోపలి ఇంటీరియర్, బెడ్లు, సౌకర్యాలన్నీ ఆ వీడియోలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ రైళ్లో ప్రయాణించడం అంటే..హై-ఎండ్ హోటల్‌లో ఒకరాత్రి గడిపిన ఫీలింగ్ తప్పక కలుగుతుందని చెబుతున్నారు. స్లీపర్ కోచ్ వేరియంట్లను ప్రవేశపెట్టడం ద్వారా వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను విస్తరించాలని భారత రైల్వే నిర్ణయించింది. ప్రారంభంలో 9 వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఉత్పత్తి చేస్తారు. తదుపరి దశలో ఈ సంఖ్యను 50కి పెంచాలని ప్రణాళికలు వేస్తున్నారు. ఇందుకోసం బెంగళూరులోని భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ )కి తయారీ బాధ్యతలు అప్పగించినట్టుగా సమాచారం. ఈ వందేభారత్ రైళ్లు పూర్తిగా మేక్ ఇన్ ఇండియా కింద రూపుదిద్దుకుంటున్నాయి. చెన్నైలోని ఫ్యాక్టరీలో కోచ్‌ల తయారీ శరవేగంగా జరుగుతోంది. గంటకు 160 కి.మీ వేగంతో ఈ ట్రెయిన్ ప్రయాణిస్తుంది.

## రూ.3 వేలతో ఏడాదంతా ప్రయాణం.. కొత్త ఫాస్టాగ్ పాలసీని తీసుకొచ్చిన కేంద్రం




వాహనదారులకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. ఫాస్టాగ్ విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. నేషనల్ హైవేలపై ప్రయాణాన్ని సులభతరం చేయడానికి కొత్త ఫాస్టాగ్ పాలసీని తీసుకొచ్చింది. అన్ని రహదారులపై ప్రతిసారీ టోల్‌ట్యాక్స్ చెల్లించాల్సిన పనిలేకుండా ఒకేసారి ఏడాదికి చెల్లించేలా ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌ను తీసుకొచ్చింది. ఈ పాస్ ద్వారా వాహనదారులు రూ.3వేలు చెల్లించి ఏడాదంతా జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలపై ప్రయాణించొచ్చు. ఇందుకు సంబంధించిన వివరాలను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ బుధవారం ఎక్స్‌లో పంచుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజైన ఆగస్టు 15వ తేదీ నుంచి ఈ వార్షిక పాస్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. యాక్టివేట్ చేసిన పాస్‌లు ఏడాదిపాటు లేదా 200 ట్రిప్పులు (ఏది ముందైతే అది) చెల్లుబాటు అవుతాయని వెల్లడించారు. కార్లు, వ్యాన్లు వంటి నాన్ కమర్షియల్ వాహనాలకు మాత్రమే ఇది వర్తిస్తుందని స్పష్టం చేశారు. ఈ పాస్ యాక్టివేషన్ కోసం త్వరలోనే లింక్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు నితిన్ గడ్కరీ వెల్లడించారు. రాజ్‌మార్గ్ యాప్‌తోపాటు వెబ్‌సైట్లలో ఈ లింగ్ అందుబాటులోకి వస్తుందన్నారు.

## ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు.. నష్టాల్లో ముగిసిన మార్కెట్లు..



దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. పశ్చిమాసియాలో ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య తీవ్ర ఉద్రికత్తలు కొనసాగుతున్నాయి. యుద్ధ భయాలు నెలకొన్నాయి. ఈ ప్రభావం దేశీయ మార్కెట్లపై ప్రభావం పడింది. అదే సమయంలో మెరికా ఫెడరల్ రిజర్వ్ పాలసీ నిర్ణయం బుధవారం రాత్రి వెలువడనున్న నేపథ్యంలో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించారు. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్.. 81,314.62 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఆ తర్వాత సూచీలు లాభాల్లోకి దూసుకెళ్లాయి. కొద్దిసేపటికే మళ్లీ ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. ఇంట్రాడేలో 81,858.97 పాయింట్ల గరిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యల్పంగా 81,237.01 పాయింట్లకు చేరింది. చివరకు 138 పాయింట్ల నష్టంతో 81,444.66 వద్ద ముగిసింది. నిఫ్టీ 41 పాయింట్లు పతనమై 24,812.05 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 1486 షేర్లు లాభపడగా.. 2,342 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో అత్యధికంగా నష్టపోయిన వాటిలో టీసీఎస్, అదానీ పోర్ట్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, హెచ్‌యూఎల్, అదానీ ఎంటర్‌ప్రైజెస్ ఉన్నాయి. ఇండస్‌ఇండ్ బ్యాంక్, ట్రెంట్, టైటాన్ కంపెనీ, మారుతి సుజుకి, మహీంద్రా అండ్ మహీంద్రా లాభాలను ఆర్జించాయి. రంగాల వారీగా, ఆటో, ప్రైవేట్ బ్యాంక్, కన్స్యూమర్ డ్యూరబుల్స్ మినహా, అన్ని ఇతర సూచీలు ఐటీ, మీడియా, మెటల్, ఆయిల్, గ్యాస్, రియాల్టీ 0.5-1 శాతం పతనమయ్యాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు 0.3 శాతం పడిపోయాయి.

## ఈ బైక్స్ సూపర్ స్మార్ట్.. లుక్స్‌తో పాటు అదిరేలా ఫీచర్స్..!












ఇటీవల కాలంలో స్మార్ట్ ఫోన్ వాడకం బాగా పెరిగింది. ముఖ్యంగా స్మార్ట్ ఫోన్ మన జీవితంలో భాగమైపోయింది. ఈ నేపథ్యంలో చాలా బైక్ కంపెనీలు స్మార్ట్ ఫోన్ కనెక్టవిటీతో పాటు టచ్ స్క్రీన్ సదుపాయంతో బైక్స్‌ను లాంచ్ చేస్తున్నాయి. ముఖ్యంగా యువతను అమితంగా ఆకర్షిస్తున్న సూపర్ బైక్‌లు టచ్ స్క్రీన్ ఫెసిలిటీతో ఆకట్టుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో మార్కెట్‌లో అందుబాటులో ఉన్న టాప్-5 బైక్స్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. బజాజ్ డామినార్ 400 బైక్ రూ.2.38 లక్షల ధరతో లాంచ్ చేశారు. ఈ బైక్ డాట్-మ్యాట్రిక్స్ ఎల్‌సీడీ/టీఎఫ్‌టీ -శైలి ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్ ఉంది. ఇది బజాజ్ రైడ్ యాప్ ద్వారా బ్లూటూత్ కనెక్టివిటీని అందిస్తుంది. కాల్/ఎస్ఎంఎస్ హెచ్చరికలు, సంగీత నియంత్రణకు మద్దతు ఇస్తుంది. బ్లూటూత్ ఇంటిగ్రేషన్‌తో, డిస్ప్లే టర్న్-బై-టర్న్ నావిగేషన్ సూచనలను అందిస్తుంది. రైడర్లు రైడ్ చేసే సమయం, సగటు ఇంధన సామర్థ్యం, ల్యాప్ టైమర్ వంటి రియల్ టైమ్ గణాంకాలను యాక్సెస్ చేయవచ్చు. ఈ బైక్ 373.3% లిక్విడ్-కూల్డ్ సింగిల్- సిలిండర్ ఇంజిన్‌తో ఆకర్షిస్తుంది.

హీరో కరిజ్మా ఎక్స్ఎంఆర్ బైక్ రూ 1.81 లక్షల ధరతో అందుబాటులో ఉంటుంది. 4.2 అంగుళాల ఫుల్ కలర్ టీఎఫ్‌టీ ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్‌తో పాటు హీరో కనెక్ట్ యాప్ ద్వారా బ్లూటూత్ కనెక్టివిటీ అందుబాటులో ఉంది. అందువల్ల కాల్స్, ఎస్ఎంఎస్ అలర్ట్స్, మ్యూజిక్ కంట్రోల్, ఫోన్ బ్యాటరీ స్టేటస్‌ను తెలుసుకోవచ్చు. క్లస్టర్ రియల్-టైమ్ ఇంధన సామర్థ్యం, గేర్ షిఫ్టు, తక్కువ-ఇంధన హెచ్చరికలు, యాంబియంట్ లైట్ సర్దుబాట్లను కూడా ప్రదర్శిస్తుంది. ఈ బైక్ 124.7 సీసీ సింగిల్-సిలిండర్, లిక్విడ్-కూల్డ్ ఇంజిన్‌తో రైడర్లకు కొత్త అనుభూతిని ఇస్తుంది.

హెరీండా ఎన్ఎక్స్ 200 బైక్ రూ. 1.69 లక్షల ధరతో అందుబాటులో ఉంటుంది. ఈ బైక్‌లో పాత ఎల్‌సీడీ సెటప్ స్థానంలో 4.2 అంగుళాల ఫుల్ కలర్ ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్‌తో ఆకట్టుకునేలా డిజైన్ చేశారు. హెరీండా రోడిసింక్ యాప్ ద్వారా బ్లూటూత్ కనెక్టివిటీని అనుమతిస్తుంది. అలాగే కాల్/ఎస్ఎంఎస్ అలెర్ట్స్, సంగీత కంట్రోల్, ఫోన్ బ్యాటరీ స్టేటస్‌ను కూడా చూపుతుంది. అయితే టర్న్- బై-టర్న్ నావిగేషన్‌తో పాటు 184.4 సీసీ ఎస్ఐ ఇంజిన్‌తో ఆకట్టుకుంటుంది.

కేటీఎమ్ 390 డ్యూక్ బైక్ రూ.2.96 లక్షల ధరతో లాంచ్ చేశారు. ఈ బైక్‌లో డ్యూక్ రేస్-ఫోకస్డ్, బ్లూటూత్-ఎనేబుల్డ్ 5 అంగుళాల టీఎఫ్‌టీ డిస్ ప్లే ఆకట్టుకుంటుంది. అలాగే కేటీటం కనెక్ట్ యాప్ ద్వారా స్మార్ట్ ఫోన్‌ను కనెక్ట్ చేసి హ్యాండిల్ బార్ స్విచ్ల ద్వారా కాల్/మెసేజ్ అలర్టు, మ్యూజిక్ కంట్రోల్‌ను ఎనేబుల్ చేయవచ్చు. డౌన్లోడ్ చేసిన మ్యాప్లతో టర్న్-బై-టర్న్ నావిగేషన్ అందుబాటులో ఉంది 398.63 సీసీ సింగిల్-సిలిండర్, లిక్విడ్-కూల్డ్ ఇంజిన్ ఈ బైక్ ప్రత్యేకత.

టీవీఎస్ అపాచీ ఆర్టిఆర్ 310 బైక్ రూ.2.49 లక్షల ధరతో కొనుగోలుకు అందుబాటులో ఉంది. స్మార్ట్ ఎక్స్ కనెక్ట్‌తో బ్లూటూత్-ఎనేబుల్డ్ 5 అంగుళాల ఫుల్ కలర్ టీఎఫ్‌టీ రేస్ కంప్యూటర్ స్క్రీన్‌తో ఆకట్టుకుంటుంది. టీవీఎస్ కనెక్ట్ యాప్ ద్వారా మీ ఫోన్‌కు ఈ స్క్రీన్ లింక్ అవతుంది. ఇంటిగ్రేటెడ్ జీపీఎస్ ద్వారా కచ్చితమైన టర్న్-బై-టర్న్ నావిగేషన్‌ను అందిస్తుంది. ఈ బైక్ 312.2 సీసీ సింగిల్ సిలిండర్, లిక్విడ్-కూల్డ్ ఇంజిన్‌తో ఆకర్షిస్తుంది.

## పని చేస్తే సరే.. ఖాళీగా ఉంటే కుదరదు..టీసీఎస్ ఉద్యోగులకు కొత్త విధానం




ఏ సంస్థ అయినా ప్రగతి పథంలో పయనించడానికి ఉద్యోగుల పనితీరు చాలా కీలకం. వారందరూ ఆ సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా విధులు నిర్వర్తించినప్పుడే ఉన్నత స్థానానికి చేరుకుంటుంది. దీని వల్ల ఆ కంపెనీతో పాటు ఉద్యోగులకు కూడా ఎంతో ప్రయోజనం కలుగుతుంది. దీనిలో భాగంగా టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) తన ఉద్యోగుల కోసం కొత్త పని విధానం తీసుకువచ్చింది. దాని ప్రకారం ప్రతి ఉద్యోగికి ఏడాదికి కనీసం 225 రోజులు క్లయింట్ ప్రాజెక్టుల్లో పనిచేయాలి. గరిష్టంగా 35 రోజులు మాత్రమే బెంచ్ (ప్రాజెక్టు లేని సమయం)లో ఉండవచ్చు. ఈ విధానం జూన్ 12 నుంచి అమల్లోకి వచ్చింది. ఉద్యోగుల ఖాళీ సమయాన్ని తగ్గించి, సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేసేలా ప్రోత్సాహించడం దీని ప్రధాన ఉద్దేశం.

దిరిసోర్స్ మెనేజ్ మెంట్ గ్రూప్ (ఆర్ఎంజీ) గ్లోబల్ హెడ్ చంద్రశేఖరన్ రామ్ కుమార్ ఈ కొత్త పని విధానాన్ని రూపొందించారు. టీసీఎస్ లోని శ్రామిక శక్తి విస్తరణను ఆర్ఎంజీ పర్యవేక్షిస్తుంది. ప్రతి ప్రాజెక్టుకు ప్రతిభ కలిగిన వారిని కేటాయించేలా చూస్తుంది. ఉద్యోగులందరికీ అన్ని సమయాల్లో ప్రాజెక్టులు కేటాయిస్తుంది. కొత్త విధానం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని ఆ సంస్థ ప్రతినిధులు చెబుతున్నారు. ఉద్యోగులు ఎక్కువ కాలం బెంచ్ లో ఉంటే జీతం, కెరీర్ గ్రోత్, విదేశీ అవకాశాలు తదితర వాటిపై ప్రతి కూల ప్రభావం పడుతుందన్నారు.

కొత్త నిబంధనల ప్రకారం ప్రాజెక్టు లేని ఉద్యోగులు తమకు తాముగా పని వెతుక్కోవాలి. అంటే బెంచ్ లో ఉన్న ఉద్యోగి తమ యూనిట్ లేదా, రీజినల్ ఆర్ఎంజీని సంప్రదించాలి. సంస్థ అందించే అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. తద్వారా తమ నైపుణ్యాలను పెంచుకునేందుకు చర్యలు తీసుకోవాలి. బెంచ్ లో ఉండే ఉద్యోగులు రోజుకు 4 నుంచి 6 గంటల పాటు టీసీఎస్ ఐఇవాల్వ్ ఫ్రోస్కో ప్లే వీఎల్ఎస్ వంటి అంతర్గత ప్లాట్ ఫాంలతో పాటు, లింక్డ్ ఇన్ వంటి బయట వాటిని నేర్చుకోవాలి. ఆర్ఎంజీ సిఫారసు చేసిన విధంగా వ్యక్తిగత సెషన్లకు హాజరుకావాలి.

టీసీఎస్ లో పనిచేసే ఉద్యోగులందరూ తప్పనిసరిగా ఆఫీసుకు రావాలని నిబంధనలు చెబుతున్నాయి. వారందరూ ఆఫీసు నుంచి పని చేయాల్సి ఉంటుంది. వర్క్ ఫ్రం హెూమ్, ఫ్లెక్సిబుల్ పని ఏర్పాట్లకు అనుమతి ఇవ్వరు. అయితే అత్యవసర సమయలో ఆర్ఎంజీ అనుమతితో తాత్కాలికంగా ఫ్లెక్సిబుల్ పని చేసేలా అవకాశం కల్పిస్తారు. అలాగే ఉద్యోగులు షార్ట్ టర్మ్ ప్రాజెక్టులో ఎక్కువగా ఉండకుండా చూసుకోవాలి. తరచూ ఇలాంటి వాటిలో పనిచేస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది.

## మ్యూచువల్ ఫండ్స్ లో అధిక రాబడి కావాలా..?
## ఈ జాగ్రత్తలు తీసుకుంటే లాభాల పంటే




డబ్బులు సంపాదించాలని, ఆస్తులను కూడబెట్టాలని, భవిష్యత్తులో ఆర్థిక ఇబ్బందులు లేకుండా జీవించాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. దీని కోసం వివిధ పెట్టుబడి మార్గాల్లో డబ్బులను ఇన్వెస్ట్ చేస్తారు. వాటి నుంచి అధిక రాబడి పొంది ఆర్థిక స్థిరత్వం సాధించాలని భావిస్తారు. బ్యాంకులు అమలు చేసే ఫిక్స్ డ్ డిపాజిట్ పథకాల (ఎఫ్ డీలు)లో గతంలో డబ్బులను పెట్టుబడి పెట్టేవారు. ఇప్పుడు వాటితో పాటు మ్యూచువల్ ఫండ్స్ లో ఇన్వెస్ట్ చేస్తున్నారు. వీటికి ఇటీవల ఆదరణ బాగా పెరిగింది. అయితే వీటిలో పెట్టుబడి పెట్టేముందు పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవడం చాలా అవసరం. ఈ నేపథ్యంలో ఉత్తమ మ్యూచువల్ ఫండ్ ను ఎలా ఎంపిక చేసుకోవాలో తెలుసుకుందాం. పెట్టుబడిదారుల నుంచి డబ్బులను సేకరించి, వాటితో వివిధ స్టాక్ లు, బాండ్లు, ఇతర ఆస్తులను కొనుగోలు చేసే వాటినే మ్యూచువల్ ఫండ్స్ అంటారు. వీటిని స్టాక్ మార్కెట్ లో అనుభవం కలిగిన మేనేజర్లు నిర్వహిస్తారు. పెట్టుబడిదారుడికి అధిక రాబడి అందించడమే వీరి ప్రధాన లక్ష్యం. పెట్టుబడిదారులు ఆయా మ్యూచువల్ ఫండ్స్ లో వాటాలు, యూనిట్లు కలిగి ఉంటారు. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ)లో మ్యూచువల్ ఫండ్స్ రిజస్టర్ అయి ఉంటాయి.

మ్యూచువల్ ఫండ్స్ లో పెట్టుబడి పెట్టాలనుకునే వారు కొన్ని విషయాలపై అవగాహన పెంచుకోవాలి. దానిలో భాగంగా అవి ఎన్ని రకాలు, వ్టాటి వల్ల కలిగే లాభాల గురించి తెలుసుకుందాం. మ్యూచువల్ ఫండ్స్ లో ఈక్విటీ, డెట్, హైబ్రిడ్ అనే మూడు రకాలు ఉంటాయి.

### ఈక్విటీ ఫండ్స్

బహిరంగంగా వ్యాపారం నిర్వహిస్తున్న వివిధ సంస్థల్లో స్టాక్ లు, ఈక్విటీని కలిగి ఉన్న పెట్టుబడి సంస్థలను ఈక్విటీ ఫండ్స్ అంటారు. ధీర్ఘకాలంలో మూలధనం పెంచడం, రాబడిని సంపాదించడం వీటి ప్రధాన లక్ష్యం. దీని కోసం పెట్టుబడి దారుల నుంచి నిధులు సేకరించి, స్టాక్ లను కొనుగోలు చేస్తాయి.

### డెట్ ఫండ్స్

బాండ్లు, ప్రభుత్వ సెక్యూరిటీలు, స్థిర ఆదాయ ఆస్తులు తదితర డెట్ సాధనాలలో పెట్టుబడిని పెడతాయి. పెట్టుబడిదారుల నుంచి డబ్బులను సమీకరించి, వాటిని కొనుగోలు చేస్తాయి.

### హైబ్రిడ్ ఫండ్స్

స్టాక్ లు, బాండ్లు తదితర ఒకటి కంటే ఎక్కువ విభిన్న ఆస్తి తరగతులను కలిగిన ఉన్న మ్యూచువల్ ఫండ్స్ ను హైబ్రిడ్ ఫండ్స్ అంటారు. అధిక రాబడి, స్థిరమైన ఆదాయం పొందేందుకు ఉపయోగపడతాయి. మ్యూచువల్ ఫండ్స్ ను కొనుగోలు చేసే ముందుకొన్ని అంశాలను జాగ్రత్తగా పరిశీలించాలి. పెట్టుబడి పెట్టే ముందుగానే మీ లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి. ఎంత పెట్టుబడి పెడుతున్నారు, రాబడి ఎంత రావాలనుకుంటున్నారో అంచనా వేసుకోవాలి. మార్కెట్ ఒడిదొడుకులకు లోబడి మ్యూచువల్ ఫండ్స్ నుంచి రాబడి ఉంటుంది. వాటిని అంచనా వేయడం అసాధ్యం. అయినా మార్కెట్ హెచ్చుతగ్గులను అర్థం చేసుకుంటూ ఉండాలి. మీకు ఎప్పుడైనా అవసరమైనప్పుడు డబ్బులను ఉపసంహరించుకోవడానికి వీలున్న ఫండ్స్ ను ఎంపిక చేసుకోవాలి. మీ ఫండ్ మేనేజర్ వ్యూహాలు, తెలివితేటలతో పోర్టుపోలియోను విస్తరించుకోవడానికి అవకాశం ఉంటుంది. తద్వారా రాబడి కూడా పెరుగుతుంది. మ్యూచువల్ ఫండ్స్ నుంచి వచ్చిన రాబడిపై ఆదాయపు పన్ను చెల్లించాలి. ఆ విషయంపై అవగాహన పెంచుకోవడం చాలా అవసరం.

## ఛీ..ఉలవలు తింటారా అనుకోవద్దు..

# రేసు గుర్రంలా ఉరికే ఆరోగ్యం కోసం..



జ్వరం, ఆయాసం, దగ్గు వంటి సమస్యలతో బాధపడేవారు ఉలవల కషాయం తాగడం ఎంతో మేలు. ఈ కషాయం జ్వరం, దగ్గు వంటి సమస్యల నుంచి తక్షణ ఉపశమనం అందిస్తుంది. అంతేకాదు.. తరచూ ఎక్కిళ్లు వచ్చేవారికి ఉలవలు మంచి మందులా పనిచేస్తుంది. తరచూ ఉలవలు తీసుకోవడం వల్ల ఎక్కిళ్ల సమస్య నుంచి తక్షణ ఉపశమనం పొందుతారు. ఉలవలు..మంచి బలవర్ధకమైన ఆహారం. మన శరీరానికి శక్తిని అందించడంతో పాటు అనేక అనారోగ్య సమస్యలను దూరం చేస్తాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఉలవల్లో ఫైబర్ పుష్కలగా ఉంటుంది. ప్రోటీన్, ఐరన్, కాల్షియం, ఫాస్పరస్, పీచుపదార్థం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఊబకాయం సమస్య ఉన్నవారు ఉలవలను తినటం మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఉలవల్లోని ఫైబర్ శరీరంలో చెడు కొలెస్ట్రాల్ కరిగించడంలో దోహదపడుతుంది. తద్వారా బరువు అదుపులో ఉంచుతుంది. మూత్ర సంబంధిత సమస్యలు నివారించడంలో ఉలవలు సహాయపడతాయి. దీనికోసం ఓ కప్పు ఉలవ చారుకు సమానంగా కొబ్బరి నీళ్లు తీసుకుంటే మూత్రంలో మంట తగ్గుతుంది. తరచూ మూత్రంలో మంటతో బాధపడేవారు ఈ చిట్కా పాటించండి. జ్వరం, ఆయాసం, దగ్గు వంటి సమస్యలతో బాధపడేవారు ఉలవల కషాయం తాగడం ఎంతో మేలు. ఈ కషాయం జ్వరం, దగ్గు వంటి సమస్యల నుంచి తక్షణ ఉపశమనం అందిస్తుంది. అంతేకాదు.. తరచూ ఎక్కిళ్లు వచ్చేవారికి ఉలవలు మంచి మందులా పనిచేస్తుంది. తరచూ ఉలవలు తీసుకోవడం వల్ల ఎక్కిళ్ల సమస్య నుంచి తక్షణ ఉపశమనం పొందుతారు. కిడ్నీ సమస్యల నుంచి ఉపశమనం కల్పించడంలో ఉలవలు దోహదపడతాయి. వీటిలోని పోషకాలు కిడ్నీలో రాళ్లు ఏర్పడకుండా రక్షిస్తాయి. అంతేకాదు హృదయ సంబంధ సమస్యలు రాకుండా ఉలవలు రక్షిస్తాయి. పిల్లల ఎదుగుదలకు ఉలవలు ఎంతో మేలు చేస్తాయి. ఇవి పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యానికి సహాయపడతాయి. వారికి బలాన్ని ఇస్తాయి. అనారోగ్య సమస్యలు రాకుండా కాపాడతాయి. చర్మ సమస్యల నివారణలో, కీళ్ళ నొప్పుల నివారణలో బాగా పని చేస్తాయి.

## చియా సీడ్స్, నల్ల ఎండు ద్రాక్ష కలిపి

# నానపెట్టి తీసుకుంటే ఇన్ని లాభాలా..?



చియా విత్తనాలు ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతాయి. ఎండుద్రాక్ష స్వీట్ తినాలన్న కోరికను తగ్గిస్తుంది. వాటి నీరు కొవ్వును వేగంగా కరిగిస్తుంది. బరువు తగ్గడానికి సహాయ పడుతుంది. నల్ల ఎండుద్రాక్ష, చియా విత్తనాలు రెండూ యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. ఇవి నానబెట్టిన నీటిని ప్రతిరోజూ ఉదయం తాగడం వల్ల చర్మం ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా మారుతుంది. నల్ల ఎండుద్రాక్ష, చియా విత్తనాల నీరు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఈ రెండింటినీ కలిపి తాగడం వల్ల శరీరానికి లోపలి నుంచి పోషణ, శక్తి లభిస్తాయి. నల్ల ఎండుద్రాక్షలో ఐరన్, చియా విత్తనాలలో ఫైబర్, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. వీటి నీటిని తాగడం వల్ల శరీరంలో హిమోగ్లోబిన్ పెరిగి రక్తహీనత సమస్య తొలగిపోతుంది. చియా విత్తనాలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఎండుద్రాక్ష కూడా జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఇవి నానబెట్టిన నీరు మలబద్ధకం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలను తొలగిస్తుంది. నల్ల ఎండుద్రాక్షలో విటమిన్ సి, చియా విత్తనాలలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. వీటి నీరు రోగ నరోధక శక్తిని పెంచుతుంది. జలుబు, ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. ఎండుద్రాక్ష, చియా విత్తనాలలో ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు, పొటాషియం ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ ను నియంత్రిస్తాయి. వాటి నీరు గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఈ రెండింటిలో కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు ఉన్నాయి. ప్రతిరోజూ వాటి నీటిని తాగడం వల్ల ఎముకలు బలోపేతం అవుతాయి. నల్ల ఎండుద్రాక్ష, చియా విత్తనాలు రెండూ సహజ చక్కెర, ప్రోటీన్ కలిగి ఉంటాయి. ఇవి శరీరానికి తక్షణ శక్తిని ఇస్తాయి. ఉదయాన్నే వీటి నీటిని తాగడం వల్ల రోజంతా చురుగ్గా ఉండవచ్చు. చియా విత్తనాలు ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతాయి. ఎండుద్రాక్ష స్వీట్ తినాలన్న కోరికను తగ్గిస్తుంది. వాటి నీరు కొవ్వును వేగంగా కరిగిస్తుంది. బరువు తగ్గడానికి సహాయ పడుతుంది. నల్ల ఎండుద్రాక్ష, చియా విత్తనాలు రెండూ యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. ఇవి నానబెట్టిన నీటిని ప్రతిరోజూ ఉదయం తాగడం వల్ల చర్మం ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా మారుతుంది.

## పొరపాటున కూడా ఉదయం ఖాళీ

# కడుపుతో ఇవి అస్సలు తినకండి.. పెద్ద ప్రమాదమే!



ఉదయం అల్పాహారంలో తినడం వల్ల కడుపులో అసౌకర్యం, శక్తి లేకపోవడం లేదా పోషకాలను సరిగా గ్రహించకపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయి. రోజు మీ అల్పాహారం సమతుల్యంగా ఉండటం ముఖ్యం. ఇందులో ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వు, సంక్లిష్ట కార్బోహైడ్రేట్లు ఉంటాయి.. కొన్ని ఆహారాలు ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా భావిస్తారు. కానీ ఉదయం అల్పాహారంలో వాటిని తినడం ఆరోగ్యానికి మంచిది కాదంటున్నారు వైద్య నిపుణులు. కొన్ని ఆహారాలను ఖాళీ కడుపుతో తినడం వల్ల మీ శరీరంపై ప్రతిచర్యలు కలుగుతాయి. ఈ ఆహారాలలో పోషకాలు పుష్కలంగా ఉన్నప్పటికీ, ఆమ్లత్వం, ఫైబర్, చక్కెర అధికంగా ఉండే ఈ పదార్థాలను ఉదయం అల్పాహారంలో తినడం వల్ల కడుపులో అసౌకర్యం, శక్తి లేకపోవడం లేదా పోషకాలను సరిగా గ్రహించకపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయి. రోజు మీ అల్పాహారం సమతుల్యంగా ఉండటం ముఖ్యం. ఇందులో ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వు, సంక్లిష్ట కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఉదయాన్నే మీరు ఏమి తినకూడదో తెలుసుకుందాం. సిట్రస్ పండ్లు: సిట్రస్ పండ్లలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కానీ వాటి అధిక ఆమ్లత్వం ఖాళీ కడుపుతో తింటే కడుపు పొరను చికాకుపెడుతుంది. ఇది ముఖ్యంగా యాసిడ్ రిఫ్లక్స్ ఉన్నవారిలో అసౌకర్యాన్ని కలిగిస్తుంది.

**పచ్చి కూరగాయలు:** పచ్చి కూరగాయలలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కానీ వాటిలో కరగని ఫైబర్ కూడా ఎక్కువగా ఉంటుంది. వీటిని ఖాళీ కడుపుతో తింటే హానికరం కావచ్చు. ఉదయం వాటిని తినడం వల్ల ఉబ్బరం, గ్యాస్ లేదా కడుపు తిమ్మిర్లు వస్తాయి.

**గ్రానోలా:** ప్రజలు తరచుగా వాటిని ప్రయోజనకరంగా భావిస్తారు, కానీ గ్రానోలాలో అధిక మొత్తంలో చక్కెర మరియు శుద్ధి చేసిన నూనె ఉంటాయి. ఉదయం ఖాళీ కడుపుతో చక్కెరతో కూడిన వస్తువులను తినడం వల్ల శక్తి తగ్గుతుంది.

**గ్రీన్ స్మూతీ:** కాలే, పాలకూర వంటి ఆకు కూరలు ఆరోగ్యకరమైనవి. కానీ మీరు వాటిని పచ్చిగా తింటే వాటిలో అధిక మొత్తంలో ఆక్సలేట్, ఫైబర్ ఉంటాయి. ఖాళీ కడుపుతో వీటిని తీసుకోవడం వల్ల కాల్షియం లోపం నిరోధించవచ్చు. దీనివల్ల మీరు ఉబ్బరం లేదా గ్యాస్ వంటి సమస్యలను ఎదుర్కొంటారు. ఎల్లప్పుడూ ఉడికించిన వాటిని తినండి.

**టమోటాలు:** యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. టమోటాలు చాలా పుల్లగా ఉంటాయి. అల్పాహారంగా వీటిని తినడం వల్ల కడుపు పొర చికాకు కలిగిస్తుంది. కాలక్రమేణా గ్యాస్ట్రిటిస్ లేదా యాసిడ్ రిఫ్లక్స్ సమస్యను పెంచుతుంది.

**అరటిపండ్లలో.. :** పొటాషియం పుష్కలంగా ఉంటుంది. కానీ చక్కెర అధికంగా ఉంటుంది. ఖాళీ కడుపుతో తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి పెరుగుతుంది. రక్తంలో మెగ్నీషియం అకస్మాత్తుగా పెరుగుతుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని పాడు చేస్తుంది.

# సంతానం లేమి సమస్యకు చెక్ పెట్టే దివ్య ఔషధం..! పతంజలి ఔషధ ప్రయోజనాలు




నేటి తరంలో పెరుగుతున్న వంధ్యత్వ సమస్యకు పతంజలి ఆయుర్వేదం సహజమైన పరిష్కారాలను అందిస్తోంది. అశ్వగంధ, శతావరి వంటి ఔషధాలు, దివ్య పుష్పాంజలి క్వాత్, దివ్య చంద్రప్రభ వతి వంటి మందులు పురుషులు, స్త్రీలలో సంతానోత్పత్తిని పెంచుతాయి. యోగా, ప్రాణాయామం, ఆరోగ్యకరమైన జీవనశైలి వంధ్యత్వ నివారణలో కీలకపాత్ర పోషిస్తాయి. నేటి కాలంలో వేగంగా మారుతున్న జీవనశైలి, ఒత్తిడి, క్రమరహిత ఆహారపు అలవాట్లు, శరీరంలో హార్మోన్ల మార్పుల కారణంగా చాలా మంది దంపతులు ఇన్‌ఫర్టిలిటీ సమస్యను ఎదుర్కొంటున్నారు. దీని చికిత్స వైద్య శాస్త్రంలో అందుబాటులో ఉంది. పతంజలి ఆయుర్వేదం ఈ దిశలో అనేక ప్రభావవంతమైన మందులు, నివారణలను కూడా సూచించింది, ఇది ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా ఈ సమస్యను మూలం నుండి నిర్మూలించడంలో సహాయపడుతుంది. పతంజలి పరిశోధనా సంస్థ హరిద్వార్ వంధ్యత్వ చికిత్సపై కూడా పరిశోధన చేసింది. దీనిలో కొన్ని మందులు ప్రయోజనకరంగా ఉన్నాయని వివరించబడింది. మందుల గురించి తెలుసుకునే ముందు ఇన్‌ఫర్టిలిటీకి కారణం ఏమిటో తెలుసుకుందాం.. దీని వెనుక చాలా కారణాలు ఉండవచ్చు. హార్మోన్ల అసమతుల్యత ఒక ప్రధాన సమస్య. స్త్రీలలో క్రమరహిత పీరియడ్స్ లేదా వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. దీని కారణంగా ఇన్‌ఫర్టిలిటీ సమస్య పెరుగుతుంది. పురుషులు, స్త్రీలలో శుక్రకణాల సంఖ్య తగ్గడం ప్రారంభమవుతుంది. అధిక ఒత్తిడి, నిరాశ కూడా దీనికి కారణం కావచ్చు. ఊబకాయం లేదా చాలా తక్కువ బరువు ఉండటం కూడా దీనికి కారణం కావచ్చు. థైరాయిడ్ లేదా డయాబెటిస్ వంటి వ్యాధులు, ధూమపానం వంటి వ్యసనం, మద్యం సేవించడం, వయస్సు పెరగడం కూడా దీనికి కారణం కావచ్చు.

**పతంజలి ఔషధాల ప్రయోజనాలు :** పతంజలి పరిశోధనలో అశ్వగంధ పొడి వంధ్యత్వానికి చికిత్స చేయడంలో ప్రయోజనకరంగా ఉంటుందని తేలింది. అశ్వగంధ పురుషులలో శుక్రకణాల నాణ్యత, సంఖ్యను పెంచడంలో సహాయపడుతుంది. ఇది మహిళలకు అండోత్సర్గమును కూడా నియంత్రిస్తుంది.

**శతావరి పొడి :** ఆస్పరాగస్ మహిళలకు ఒక వరంలా పరిగణించబడుతుంది. ఇది గర్భధారణ అవకాశాలను పెంచుతుంది, గర్భాశయాన్ని బలపరుస్తుంది. ఇది హార్మోన్ల అసమతుల్యతను కూడా నియంత్రిస్తుంది.

**దివ్య పుష్పాంజలి క్వాత్ :** ఈ ప్రత్యేక రకం కషాయం మహిళల్లో సంతానోత్పత్తిని పెంచడంలో, రుతుక్రమ సమస్యలను నయం చేయడంలో సహాయపడుతుంది.

**దివ్య చంద్రప్రభ వతి :** ఈ ఔషధం పురుషులు, మహిళలు ఇద్దరికీ ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది శరీరం నుండి విషపూరిత అంశాలను తొలగించడం ద్వారా శారీరక బలహీనతను తొలగిస్తుంది.

**దివ్య యౌవ్నామృత వతి :** ఇది ముఖ్యంగా శుక్రకణం లేకపోవడం, బలహీనత వంటి పురుషుల వంధ్యత్వానికి సంబంధించిన సమస్యలను తొలగిస్తుంది.

**పతంజలి ప్రత్యేక చిట్కాలు :** పతంజలి కేవలం మందులపైనే కాకుండా జీవనశైలి మార్పులపై కూడా దృష్టి పెడుతుంది. వంధ్యత్వాన్ని అధిగమించడానికి క్రమం తప్పకుండా యోగా, ప్రాణాయామం చాలా ముఖ్యమైనవని స్వామి రామ్‌దేవ్ స్వయంగా చెప్పారు. ముఖ్యంగా కపాల్‌భతి, అనులోమ-విలోమ, భస్త్రిక వంటి ప్రాణాయామాలు సంతానోత్పత్తిని పెంచడంలో సహాయపడతాయి. దీనితో పాటు ఆకుపచ్చ కూరగాయలు, కాలానుగుణ పండ్లు, డ్రై ఫ్రూట్స్, నెయ్యి, పాలు తీసుకోవాలి. వేయించిన ఆహారాలు, జంక్ ఫుడ్, ఎక్కువ కారంగా ఉండే ఆహారానికి దూరంగా ఉంటే మంచిది. ఎక్కువ నీరు తాగాలి :

# మీ బడ్జెట్?లో యూరప్ ట్రిప్.. టాప్ 5 చౌక యూరప్ దేశాలు ఇవే..






యూరప్‌కు వెళ్లడం ఎల్లప్పుడూ ఖరీదైనదిగా ఉండనవసరం లేదు. చాలా మంది యూరప్ అంటే పారిస్, లండన్ లేదా రోమ్ వంటి పెద్ద నగరాలు అని అనుకుంటారు. ఇది చాలా ఖరీదైనది కావచ్చు. కానీ నిజం ఏమిటంటే యూరప్‌లో చాలా అందమైన, సరసమైన దేశాలు ఉన్నాయి. ఇక్కడ మీరు ఎక్కువ డబ్బు ఖర్చు చేయకుండా గొప్ప సమయాన్ని గడపవచ్చు. యూరప్‌లోని 5 చౌక దేశాలు ఏంటి.? ఈరోజు తెలుసుకుందాం..

**బల్గేరియా:** యూరప్‌లో సందర్శించడానికి అత్యంత చౌకైన ప్రదేశాలలో బల్గేరియా ఒకటి. రంగులు, చరిత్రతో నిండిన ప్లోవ్‌డివ్ పాత పట్టణం గుండా మీరు నడవవచ్చు. ఎండ ఎక్కువగా ఉండే, రద్దీగా లేని నల్ల సముద్రం వెంబడి ఉన్న బీచ్‌లను కూడా మీరు ఆస్వాదించవచ్చు. మీరు ప్రకృతిని ఇష్టపడితే, హైకింగ్ లేదా స్కీయింగ్ కోసం పర్వతాలను వీక్షించవచ్చు. ఇక్కడ ఆహారం చౌకగా, రుచికరంగా ఉంటుంది. పబ్లిక్ బస్సులు, రైళ్లు ఉపయోగించడానికి సులభమైనవి, చాలా సరసమైనవి. డబ్బు ఆదా చేయాలనుకునే ప్రయాణికులకు ఈ దేశం నిజంగా మంచిది.

**రొమేనియా:** రొమేనియా ఒక అద్భుత కథలోని ప్రదేశంలా అనిపిస్తుంది. మీరు డ్రాక్యులా కోట అని పిలువబడే ప్రసిద్ధ బ్రాన్ కోట వంటి కోటలను సందర్శించవచ్చు. ఈ దేశం పచ్చని కొండలు, ప్రశాంతమైన గ్రామాలు, పాత సంప్రదాయాలతో నిండి ఉంది. ట్రాన్సిల్వేనియా అన్వేషించడానికి గొప్ప ప్రాంతం, మీరు హైకింగ్ లేదా ప్రకృతి పర్యటనలను ఇష్టపడితే కార్పాతియన్ పర్వతాలు ఉన్నాయి. రాజధాని బుకారెస్ట్‌లో చాలా పార్కులు, మ్యూజియంలు, చూడటానికి సరదా ప్రదేశాలు ఉన్నాయి. ఉత్తమ భాగం ఏమిటంటే ప్రతిదీ చాలా ఇతర యూరోపియన్ దేశాల కంటే చాలా చౌకగా ఉంటుంది.

**అల్బేనియా:** అల్బేనియా అంతగా ప్రసిద్ధి చెందలేదు. కానీ ఇది యూరప్‌లోని ఉత్తమ బడ్జెట్ గమ్యస్థానాలలో ఒకటి. ఇది గ్రీస్‌లో ఉన్న బీచ్‌ల మాదిరిగానే కనిపించే శుభ్రమైన నీలిరంగు బీచ్‌లను కలిగి ఉంది. ప్రజలు దయగలవారు. ఆహారం తాజాగా మరియు రుచితో నిండి ఉంటుంది. రాతి ఇళ్ళు, అద్భుతమైన దృశ్యాలను కలిగి ఉన్న బెరాట్, జిరోకాస్టర్ వంటి పాత పట్టణాలను మీరు సందర్శించవచ్చు. ఎక్కువ మంది పర్యాటకులు ఉండరు కాబట్టి ఇది మరింత ప్రశాంతంగా, ప్రత్యేకంగా అనిపిస్తుంది. బీచ్ సంస్కృతి, పొదుపు కోరుకునే వ్యక్తులకు అల్బేనియా సరైనది.



**పోలాండ్:** పోలాండ్ చరిత్ర, ఆకర్షణలతో నిండి ఉంది. క్రాకో, వార్సా వంటి నగరాల్లో అందమైన వీధులు, పాత భవనాలు, ఆనందించడానికి చాలా సంస్కృతి ఉన్నాయి. క్రాకో చౌకగా, శక్తితో నిండినందున విద్యార్థులు, బ్యాక్‌ప్యాకర్లకు చాలా నచ్చుతుంది. మీరు రుచికరమైన పోలిష్ ఆహారాన్ని ప్రయత్నించవచ్చు. మ్యూజియంలను సందర్శించండి. ఎక్కువ డబ్బు ఖర్చు చేయకుండా నడక పర్యటనలకు వెళ్లండి. మీరు ప్రకృతిని ఇష్టపడితే పోలాండ్‌లో అందమైన గ్రామీణ సరస్సులు, అడవులు కూడా ఉన్నాయి. మీరు బడ్జెట్‌లో ప్రయాణిస్తుంటే యూరప్‌లో వెళ్ళడానికి ఇది ఉత్తమమైన ప్రదేశాలలో ఒకటి.

**హంగేరీ:** బడ్జెట్ ప్రయాణికులకు హంగేరీ మరో అగ్ర ఎంపిక. రాజధాని నగరం బుడాపెస్ట్ వెచ్చని స్నానపు గదులు, వంతెనలు, అద్భుతమైన భవనాలకు ప్రసిద్ధి చెందింది. ఇది గతం నుంచి వచ్చిన నగరంలా కనిపిస్తుంది. కానీ ఇప్పటికీ జీవితం, వినోదంతో నిండి ఉంది. మీరు చౌకైన ఆహారం, చౌకైన బస స్థలాలను కనుగొనవచ్చు. ఇది సుదీర్ఘ పర్యటనలకు గొప్పగా చేస్తుంది. దేశంలోని ఇతర ప్రాంతాలలో కోటలు, చిన్న పట్టణాలు, సరస్సులు కూడా ఉన్నాయి. హంగేరీ అందం, చరిత్ర కలిగి ఉంది.

# అరటి పండు తిన్న తర్వాత ఈ పదార్థాలు తింటున్నారా..? మీ లైఫ్ డెంజర్‌లో పడినట్టే..





అరటి పండులో లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. దీనిని పోషకాల పవర్ హౌస్ అంటారు. ఈ పండులో అనేక రకాల పోషకాలు ఉంటాయి. దీన్ని తినడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. అరటి పండులో మెగ్నీషియం, పొటాషియం, పీచు మొదలైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అరటి పండుతో అనేక ప్రయోజనాలున్నప్పటికీ.. కొన్ని ఫుడ్స్‌తో కలిపి తినకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అలాంటి ఆహారాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. అరటిపండు తిన్న తర్వాత పుల్లని పండ్లు తినకూడదు. అరటిపండు తిన్న తర్వాత పుల్లని పండ్లు తినడం వల్ల అజీర్ణం చేస్తుంది. దీంతో జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. అలాగే, అరటిపండ్లు, పాలు ఎప్పుడూ కలిపి తినకూడదని నిపుణులు చెబుతున్నారు. ఈ కలయిక మీ ఆరోగ్యానికి హానికరం. అరటిపండ్లు తిన్న తర్వాత వీటిని తీసుకోవడం వల్ల పొట్ట సమస్యలు కలిగిస్తాయి. అరటిపండు తిన్న తర్వాత పుల్లని పండ్లు తినకూడదు. అరటిపండు తిన్న తర్వాత పుల్లని పండ్లు తినడం వల్ల అజీర్ణం చేస్తుంది. దీంతో జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. అలాగే, అరటిపండ్లు, పాలు ఎప్పుడూ కలిపి తినకూడదని నిపుణులు చెబుతున్నారు. ఈ కలయిక మీ ఆరోగ్యానికి హానికరం. అరటిపండ్లు తిన్న తర్వాత వీటిని తీసుకోవడం వల్ల పొట్ట సమస్యలు కలిగిస్తాయి.

అరటిపండ్లు తిన్న తర్వాత తీపి పదార్థాలు కూడా తినకూడదని నిపుణులు చెబుతున్నారు. అరటిపండ్లు తిన్న తర్వాత వాటిని తీసుకోవడం వల్ల శరీరంలో రక్తంలో చక్కెర స్థాయి పెరుగుతుంది. మధుమేహం లేకపోయినా అరటి పండు తర్వాత స్వీట్స్ తినకూడదని చెబుతున్నారు.

అంతేకాదు.. రాత్రిపూట కూడా అరటి పండును అస్సలు తినకూడదని నిపుణులు చెబుతుంటారు. బనానా తిన్న తర్వాత వేయించిన పదార్థాలు తినకూడదు. కారంతో చేసిన పదార్థాలకు వీలైనంత దూరంగా ఉండాలి. కాఫీలు, టీలు బనానా తిన్నాక తాగడం మానేయాలి. దీని వల్ల జీర్ణసమస్యలు , అలెర్జీలు, ముఖంపై మచ్చలు వస్తాయి.

అలాగే అరటిపండు తిన్న తర్వాత కాఫీ తాగకూడదు. ఈ సమయంలో కాఫీ తాగడం వల్ల మలబద్ధకం ఏర్పడుతుంది. అరటిపండు తిన్న వెంటనే చల్లటి నీరు తాగకూడదు. దీనివల్ల జీర్ణ ప్రక్రియలో ఆటంకాలు ఏర్పడతాయి. రాత్రిపూట సాధ్యమైనంతవరకు అరటి పండును తినకపోవడమే మేలు.

బంగాళదుంప, అరటి పండును కలిపి తినకూడదని నిపుణులు చెబుతున్నారు. బంగాళదుంపలో పిండిపదార్థం ఎక్కువగా ఉంటుంది. రెండింటినీ కలిపి తినడం వల్ల జీర్ణ సమస్యలు, గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు ఏర్పడవచ్చు. అందుకే ఈ రెండింటి కాంబినేషన్‌కు దూరంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

# అలసత్వం వద్దు.. నిద్ర తగ్గితే వచ్చే 5 ప్రమాదకర సమస్యలు ఇవే



నిద్ర అనేది మనిషి ఆరోగ్యం, శ్రేయస్సులో అత్యంత ముఖ్యమైన భాగం. అవసరమైన గంటలు నిద్ర లేకపోవడం, మంచి నాణ్యత గల నిద్ర దొరకకపోవడం వల్ల ఆరోగ్యంపై అనేక విధాలుగా ప్రభావం పడుతుంది. ప్రతిరోజూ కనీసం 7-8 గంటలు నిద్రపోవడం చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. అయితే, చాలామంది తమ నిద్ర సమయాన్ని ఇతర పనుల కోసం కేటాయించి విశ్రాంతి తీసుకోవడం లేదు ఇలా చేయడం వల్ల కేవలం నిద్ర ఆరోగ్యంపైనే కాదు, మొత్తం శరీరం, శ్రేయస్సుపైనా ప్రతికూల ప్రభావం పడుతుంది. బరువు పెరగడం నుంచి క్యాన్సర్, మధుమేహం, డిప్రెషన్ వంటి తీవ్రమైన వ్యాధుల ముప్పు పెరగడం వరకు, ఈ జాబితా అంతులేనిది. అందుకే, చక్కగా నిద్రపోవడం అత్యవసరం. మీరు నిద్ర గంటలను తగ్గించుకుంటే మీ శరీరానికి ఏమి జరుగుతుందో తెలుసుకోండి..

**1. బరువు పెరుగుట:** మీరు నిద్ర లేకపోతే, అది ఆకలిని నియంత్రించే హార్మోన్లైన 'ఘ్రెలిన్', 'ల్యాప్టిన్' సమతుల్యతను ప్రభావితం చేస్తుంది. దీనివల్ల మీకు అధిక కేలరీలు, చక్కెర పదార్థాలపై కోరిక పెరిగి, ఎక్కువగా తినేలా చేస్తుంది. ఇది తక్కువ శక్తి, తక్కువ శారీరక శ్రమతో కలిసి బరువు పెరగడానికి దారితీస్తుంది.

**2. టైప్ 2 మధుమేహం ప్రమాదం:** మీరు నిద్రలేమితో బాధపడుతున్నప్పుడు, ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకునే మీ శరీర సామర్థ్యం దెబ్బతింటుంది. దీనివల్ల 'ఇన్సులిన్ రెసిస్టెన్స్' ఏర్పడుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది, కాలక్రమేణా టైప్ 2 మధుమేహానికి దారితీస్తుంది.

**3. గుండె జబ్బుల ప్రమాదం:** నిద్రలేమి గుండె ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. ఇది అధిక రక్తపోటుకు దారితీస్తుంది, 'కార్టిసాల్' వంటి ఒత్తిడి హార్మోన్లను పెంచుతుంది మరియు మంటను కలిగిస్తుంది. ఈ కారకాలన్నీ కలిసి గుండె జబ్బులు, స్ట్రోక్ మరియు ఇతర గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతాయి.

**4. బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ**: నిద్రలో మీ శరీరం 'సైటోకైన్‌లను' విడుదల చేస్తుంది, ఇవి అంటువ్యాధులు మరియు మంటలతో పోరాడటానికి సహాయపడతాయి. అయితే, మీకు అవసరమైన నిద్ర లేకపోతే, సైటోకైన్ ఉత్పత్తి తగ్గుతుంది. ఇది రోగనిరోధక వ్యవస్థను బలహీనపరుస్తుంది. **5. క్యాన్సర్ ప్రమాదం:** తక్కువ నిద్ర దెబ్బతినడాన్ని సరిచేసే మరియు కణాల పెరుగుదలను నియంత్రించే శరీర సామర్థ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. దీనితో పాటు, ఇది 'మెలటోనిన్' ఉత్పత్తిని కూడా ప్రభావితం చేస్తుంది, ఇది రొమ్ము, ప్రోస్టేట్ మరియు కొలొరెక్టల్ క్యాన్సర్ వంటి కొన్ని క్యాన్సర్‌ల అభివృద్ధికి దారితీస్తుంది

విజేత
గురువారం-25-డిసెంబర్- 2025

# వెండి జోరు.. దెబ్బకు తారుమారైన లెక్కలు.. ప్రపంచంలోనే మూడో స్థానానికి..



గత కొద్దిరోజులుగా బంగారం, సిల్వర్ ధరలు ఎంత భారీ మొత్తంలో పెరుగుతున్నాయే ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పెరుగుదలకు అసలు బ్రేక్ అనేదే పడటం లేదు. బంగారంకు తానే తక్కువ అన్నట్లు వెండి ధరలు రికార్డులు స ృష్టిస్తున్నాయి. ఈ క్రమంలో వెండి సరికొత్త రికార్డును నమోదు చేసింది. ప్రస్తుతం అంతర్జాతీయంగా బంగారం, వెండి ధరలు భారీగా అందనంత ఎత్తుకి చేరుకుంటున్నాయి. తులం బంగారం ఏకంగా రూ.1.40 లక్షల మార్క్‌కు చేరుకుంది. గత మూడు రోజుల క్రితం రూ.1.34 లక్షల వద్ద కొనసాగిన గోల్డ్.. ఇప్పుడు భారీగా పెరిగి లక్షా 40 వేల మార్క్‌కు చేరుకున్నాయి. గతంలో తులం బంగారం రూ.1.47 లక్షలకు చేరుకుని ఆల్ టైం రికార్డ్ నమోదు చేయగా.. త్వరలోనే ఆ రికార్డును అధిగమించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇదే స్థాయిలో పెంపు కొనసాగితే ఈ ఏడాదిలోనే లక్షన్నర మార్క్‌కు చేరుకునే అవకాశం లేకపోలేదని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక బంగారానికి మించి వెండి ధరలు మరింతగా పెరుగుతున్నాయి. 20 రోజుల క్రితం రూ.2 లక్షలు పలికిన కిలో వెండి ఇప్పుడు రూ.2.45 లక్షలకు చేరుకుంది. త్వరలోనే రెండున్నర లక్షలకు చేరుకోనుంది. బుధవారం ఒక్కరోజే కేజీ వెండి ధర రూ.10 వేలు పెరిగింది. ఈ పెరుగుదలతో వెండి అరుదైన రికార్డు స ృష్టించింది. ప్రపంచంలోనే అత్యంత విలువైన పెట్టుబడి అస్సెట్‌గా సిల్వర్ మారింది. మార్కెట్ క్యాపిటలైజేషన్ ప్రకారం ప్రస్తుతం సిల్వర్ 4.04 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. మార్కెట్ క్యాపిటలైజేషన్ ప్రకారం చేస్తే గోల్డ్ తొలి స్థానంలో ఉండగా.. కంప్యూటర్ల తయారీ సంస్థ ఎన్‌విడియా రెండో స్థానంలో ఉంది. ఇప్పుడు యాపిల్‌ను అధిగమించి సిల్వర్ మూడో స్థానానికి చేరుకుంది. వారం రోజుల్లోనే వెండి ధరలు ఏకంగా 9 శాతం మేర పెరగ్గా.. ఈ ఏడాదిలో వెండిపై పెట్టుడులు పెట్టినవారికి 140 శాతం మేర రాబడి పొందగలిగారు. దీంతో వెండి ప్రపంచంలోనే అతి విలువైన ఇన్వెస్ట్‌మెంట్‌గా మారింది. యూఎస్ ఫెడ్ బ్యాంక్ వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్న క్రమంలో పెట్టుబడిదారులు పసిడిని సురక్షితంగా భావిస్తూ వీటిపై ఇన్వెస్ట్ చేస్తున్నారు. దీంతో పసిడి ధరలు ఆమాంతం పెరుగుతున్నాయి. అలాగే ఈటీఎఫ్‌ల రూపంలో కూడా సిల్వర్‌పై పెట్టుబడుల ప్రవాహం కొనసాగడం కూడా ధరల పెరుగుదలకు కారణమవుతుంది. వెండిపై ఇన్వెస్టర్లు ఎక్కువ మక్కువ చూపిస్తుండటంతో రానున్న రోజుల్లో రికార్డ్ స్థాయిలో పెరిగే అవకాశముంది.

## బంగారం, వెండి కాదు.. ఇప్పుడు మార్కెట్‌లో దీనిదే హవా.. ఏడాదిలోనే ఎంత పెరిగిందంటే..?




ప్రపంచ మార్కెట్లో రాగి ధరలు రికార్డు స్థాయికి చేరాయి. ఇప్పుడు దీనిని కొత్త బంగారం లేదా కొత్త వెండి అని అంటున్నారు పిలుస్తున్నారు. ఎలక్ట్రిక్ వాహనాలు, డిమాండ్, సరఫరాలో ఆటంకాలు, చైనా ఉత్పత్తి తగ్గింపు వంటివి ఈ ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలుగా చెప్పొచ్చు. భవిష్యత్తులో దీన్ని ధరలు ఎలా ఎంటాయి అనేది ఇప్పుడు తెలుసుకుందాం.. సాధారణంగా మనం పెట్టుబడి అంటే బంగారం, వెండి గురించే ఆలోచిస్తాం. కానీ ఇప్పుడు ప్రపంచ మార్కెట్లో రాగి ధరలు అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాయి. మునుపెన్నడూ లేని విధంగా రాగి ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో ఒక టన్ను రాగి ధర 12,000 డాలర్లు దాటిపోయింది.ఈ ఏడాదిలోనే రాగి ధర 35 శాతం పెరిగింది. 2009 తర్వాత ఇంత భారీగా ధరలు పెరగడం ఇదే మొదటిసారి. అందుకే విశ్లేషకులు దీనిని కొత్త బంగారం లేదా కొత్త వెండి అని పిలుస్తున్నారు. ఈ ధరల పెరుగుదల వెనుక ప్రధానంగా మూడు కారణాలు ఉన్నాయి..

### ధరలు పెరగడానికి ప్రధాన కారణాలు ఏమిటి?

రాగికి ఒక్కసారిగా ఇంత డిమాండ్ పెరగడానికి పారిశ్రామిక భౌగోళిక రాజకీయ కారణాలు ఉన్నాయి.. టెక్నాలజీ ఎనర్జీ డిమాండ్: ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, డేటా సెంటర్ల విస్తరణ, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులలో రాగి వినియోగం విపరీతంగా పెరిగింది. అమెరికా సుంకాల భయం: అమెరికా భవిష్యత్తులో విధించబోయే సుంకాల భయంతో, కొనుగోలుదారులు ఇప్పుడే భారీగా రాగిని కొనుగోలు చేసి గిడ్డంగులలో నిల్వ చేస్తున్నారు. సరఫరాలో ఆటంకాలు: ఇండోనేషియాలోని ప్రధాన గనిలో ప్రమాదం, కాంగోలో గనుల్లో వరదలు, చిలీలో గని పేలుడు వంటి ఘటనల వల్ల ఉత్పత్తి తగ్గింది.చైనా కోత: ప్రపంచంలోనే అతిపెద్ద వినియోగదారు అయిన చైనా 2026లో తన రాగి ఉత్పత్తిని 10శాతం తగ్గించనున్నట్లు ప్రకటించడం మార్కెట్‌ను వేడెక్కించింది.

### రాగిని కొత్త బంగారం అని ఎందుకు అంటున్నారు?

ఒకప్పుడు కేవలం వస్తువుల తయారీకే పరిమితమైన రాగి, ఇప్పుడు ఇన్వెస్టర్లకు భారీ లాభాలను తెచ్చిపెడుతోంది. డిమాండ్ ఎక్కువగా ఉండటం, సరఫరా తక్కువగా ఉండటంతో దీనిని కొత్త బంగారం లేదా కొత్త వెండి అని పిలుస్తున్నారు.

### 2026లో ధరలు తగ్గుతాయా?

ప్రముఖ ఆర్థిక సంస్థ గోల్డ్‌మన్ సాచ్స్ అంచనా ప్రకారం.. 2026 నాటికి ఈ ధరలు కొంచెం తగ్గే అవకాశం ఉంది. అప్పట్లో టన్ను ధర 10,000 డాలర్ల నుండి 11,000 డాలర్ల మధ్య ఉండవచ్చని సమాచారం. అంటే ధరలు భారీగా పడిపోకపోయినా ప్రస్తుతం ఉన్నంత వేగంగా పెరగకపోవచ్చు. ప్రపంచవ్యాప్తంగా సరఫరా పెరిగి, మార్కెట్ సమతుల్యత సాధించడం వల్ల ధరలు స్వల్పంగా తగ్గే అవకాశం ఉంది. ప్రస్తుతం పారిశ్రామిక రంగంలో రాగి పాత్ర కీలకంగా మారడంతో, దీని ధరలు సాధారణ ప్రజల నుండి పారిశ్రామికవేత్తల వరకు అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాయి. భవిష్యత్తులో ఇది ఎంతవరకు స్థిరంగా ఉంటుందో చూడాలి.

## ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తున్నారా..? ఈ జాగ్రత్తలు తీసుకోకపోతే మీకే నష్టం..

# ఈ విషయాలు తప్పక తెలుసుకోండి

బ్యాంకుల్లో డబ్బులు పొదుపు చేసుకునేందుకు అనేక మార్గాలు అందుబాటులో ఉన్నాయి. సేవింగ్స్ అకౌంట్ గురించి మనందరికీ తెలిసే ఉంటుంది. రోజువారీ ఖర్చులకు ఉపయోగించుకునేందుకు సేవింగ్స్ అకౌంట్ వాడుతూ ఉంటారు. ఇక ఫిక్స్‌డ్ డిపాజిట్ అకౌంట్ డబ్బులు పొదుపు చేసుకోవడానికి ఉపయోగిస్తారు. ఫిక్స్‌డ్ డిపాజిట్ ఎలా చేయాలంటే.. బ్యాంకుల్లో డబ్బులు పొదుపు చేసుకునేందుకు చాలామంది ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తూ ఉంటారు. ఎఫ్‌డీ వల్ల మనం డబ్బులు పొదుపు చేసుకునే డబ్బులపై బ్యాంకులు వడ్డీ అందిస్తుంటాయి. అంతేకాకుండా మన డబ్బులను అవసరమైన సమయంలో ఎప్పుడైనా విత్ డ్రా చేసుకుని ఎఫ్‌డీ అకౌంట్ క్లోజ్ చేయవచ్చు. బ్యాంకులతో పాటు పోస్టాఫీసులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియర్ కంపెనీస్ (ఎన్‌ఎఫ్‌బీసీ)లలో కూడా ఎఫ్‌డీ చేసుకోవచ్చు. కొంతమంది ముందుచూపు లేకుండా ఎలా పడితే అలా చేస్తూ ఉంటారు. ఎఫ్‌డీ చేసేముందు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం వల్ల మీరు అధిక ఆదాయం కూడా పొందోచ్చు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

### ఒకే ఎఫ్‌డీ చేయవద్దు

మీ దగ్గర ఉన్న సొమ్మునంతా ఒకేసారి ఎఫ్‌డీ చేయవద్దు. పలు దఫాలుగా వేర్వేరు ఎఫ్‌డీలు చేయండి. ఒక ఎఫ్‌డీకి మరో ఎఫ్‌డీకి గ్యాప్ ఉండేలా చూసుకోండి. వేర్వేరు టెన్యూర్స్‌లో ఎఫ్‌డీలు చేయండి. ఒకేసారి కాకుండా టెన్యూర్స్ వేర్వేరుగా ఉండటం వల్ల మీ పెట్టుబడి ఎక్కువ కాలం ఉంటుంది. అలాగే వేర్వేరు సమయాల్లో మెచ్యూరిటీ అవ్వడం వల్ల మీకు కూడా అవసరమైన సమయాల్లో ఉపయోగపడుతుంది. అంతేకాకుండా వడ్డీ రేట్లలో హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ మీపై పెద్దగా ప్రభావం పడదు.

### వడ్డీని ఇలా చేయండి

ఇక ఎఫ్‌డీ కాలవ్యవధి పూర్తయిన తర్వాత వచ్చే వడ్డీని ఖర్చు చేయకండి. ఆ డబ్బును ప్రిన్సిపల్ అమౌంట్‌తో కలిపి కొత్త ఎఫ్‌డీ వేయండి. దీని ద్వారా మీ నగదు కొన్నేళ్లల్లో మరింతగా పెరుగుతోంది. దీనినే కాంపౌండింగ్ అని పిలుస్తారు. ఇక ఐదేళ్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై సెక్షన్ 8సీ ప్రకారం ఇన్‌కమ్ ట్యాక్స్ మినహాయింపు ఉంటుంది. దీని వల్ల మీకు ట్యాక్స్ ఆదా అవుతుంది. అందుకే ఐదేళ



ఉండేలా చూసుకోండి.

### వేర్వేరు బ్యాంకుల్లో..

ఒకే బ్యాంకులో కాకుండా వేర్వేరు బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేయండి. ప్రతీ బ్యాంక్ డిపాజిట్‌పై మీకు రూ.5 లక్షల బీమా కవరేజ్ లభిస్తుంది. దీని వల్ల మీ డిపాజిట్లు సురక్షితంగా ఉంటాయి. ఎఫ్‌డీ వడ్డీ రేట్లు ఎక్కువగా ఉన్న బ్యాంకులను ఎంచుకోండి. స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లో ఎక్కువ వడ్డీ ఇస్తుంటేరీ దానినే ఎంచుకోండి.

## న్యూ ఇయర్ వేళ షాకిచ్చే న్యూస్..

# మొబైల్ రీఛార్జ్ ధరలు పెంపు..! ఏ రీఛార్జ్‌పై ఎంతంటే..?



కొత్త సంవత్సరంలో మొబైల్ వినియోగంపై చేసే ఖర్చు మరింత పెరగనుంది. సామాన్యులపై మరో బండ వేసేందుకు టెలికాం కంపెనీలు సిద్ధమవుతున్నాయి. అదే రీఛార్జ్ ధరల పెంపు.. త్వరలోనే దీని గురించి ప్రకటన విడుదల కానుంది. ఏ రీఛార్జ్ ధరలు ఎంతవరకు పెరుగుతాయంటే.. మొబైల్ వినియోగదారులకు కొత్త ఏడాదిలో షాక్ తగలనుంది. రీచార్జ్ ధరలు ఊహించని స్థాయిలో పెరగనున్నాయి. ఏకంగా 16 నుంచి 20 శాతం వరకు టారిఫ్ ధరలు పెరగనున్నాయి. 2026 జనవరి ప్రారంభంలోనే పెంచేందుకు టెలికాం కంపెనీలు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాయి. కొత్త ఏడాది స్టార్ట్ అవ్వగానే వెంటనే ప్రకటన చేసేందుకు సర్వం సిద్ధం చేసుకున్నాయి. కొత్త సంవత్సరంలోకి హ్యాపీగా అడుగుపెట్టాలనుకుంటున్న ప్రజలకు ఇది చేదువార్తగానే చెప్పవచ్చు. దీని ప్రభావంతో మొబైల్ వినియోగదారులకు ఖర్చు మరింత పెరగనుంది. ఒక రీఛార్జ్‌పై ఏకంగా రూ.100 మేర పెంచనున్నారని తెలుస్తోంది.

### రీఛార్జ్‌లపై పెంపు ఇలా..

ప్రస్తుతం ఎయిర్‌టెల్ 28 రోజుల వ్యాలిడిటీ గల బేసిక్ 5జీ ప్లాన్ రూ.319కు లభిస్తుంది. జనవరిలో ఈ ప్లాన్ ధర రూ.419 కానుంది. అంటే మీపై అదనంగా రూ.100ల భారం పడనుంది. ఇక జియో బేసిక్ రీచార్జ్ ప్లాన్ రూ.299కే ప్రస్తుతం అందుబాటులోకి ఉంది. దీని ధర కూడా రూ.359కు పెంచే అవకాశముందని తెలుస్తోంది. ఇక రూ.349లుగా ఉన్న 28 రోజుల వ్యాలిడిటీతో కూడిన 5జీ ప్లాన్ రూ.429కి పెరగవచ్చు.

### డేటా ప్లాన్ల ధరలు

ఇక డేటా ప్లాన్ల ధరలు కూడా అధికం కానున్నాయి. వొడాఫోన్ ఐడియా ప్రస్తుతం 28 రోజుల వ్యాలిడిటీ, రోజుకు 1జీబీ డేటాతో అందిస్తున్న ప్లాన్ ధర రూ.340గా ఉండగా.. త్వరలో ఇది రూ.419 కానుంది. ఇక 56 రోజుల వ్యవధిలో రోజువారీ 2జీబీ డేటా అందించే ప్లాన్ ధర రూ.579 నుంచి రూ.699కి చేరుకోనుంది.

### త్వరలోనే షాక్

ఎయిర్‌టెల్, జియో, వొడాఫోన్ ఐడియా కంపెనీలన్నీ ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్, డేటా రీచార్జ్‌ల ధరలన్నీ పెంచనున్నాయి. 20 శాతం వరకు పెంచవచ్చని మార్కెట్‌ను రీసెర్చ్ చేసి అంచనా వేస్న మోర్గాన్ స్టాన్లీ సంస్థ తెలిపింది. 2026లో యావరేజ్ రెవెన్యూ పర్ యూజర్ పెంచాలని టెలికాం కంపెనీలు నిర?యించాయని ,దీని వల్ల రీఛార్జ్ ధరలు పెంచనున్నాయని తన నివేదికలో స్పష్టం చేసింది. ప్రతీ ఏటా టెలికాం కంపెనీలు రీఛార్జ్ ధరలను పెంచుతున్నాయని, వచ్చే ఏడాది కూడా అదే జరగనుదని పేర్కొంది. అతి త్వరలోనే పెంపు చూడవచ్చని

## న్యూ ఇయర్ వేళ ఎస్బీఐ నుంచి దిమ్మతిరిగే న్యూస్.. అదుతే ప్రయోజనాలతో కొత్త స్కీమ్ లాంచ్.. ఒక్కసారి చూడండి




నూతన సంవత్సరం వస్తుండటంతో కస్టమర్లకు ఎస్‌బీఐ గుడ్‌న్యూస్ అందించింది. అదిరిపోయే ఆఫర్లతో ఓ ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీమ్‌ను కొత్తగా ప్రారంభించింది. ఇందులో డిపాజిట్ చేసినవారికి అనేక సదుపాయాలు కల్పిస్తోంది. లోన్ పొందే సౌకర్యంతో పాటు ఓవర్ డ్రాఫ్ట్ బెనిఫిట్ కూడా ఇస్తోంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. బ్యాంకింగ్ కస్టమర్లకు గుడ్‌న్యూస్. దేశంలోనే నెంబర్ వన్ ప్రభుత్వ రంగ బ్యాంకుగా ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రజలకు న్యూ ఇయర్ సందరరేగా అద్భుతమైన కొత్త స్కీమ్‌ను ప్రవేశపెట్టింది. తక్కువ పెట్టుబడితో ఎక్కువ రాబడి పొందగలిగే నూతన ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాన్ని లాంచ్ చేసింది. అధిక వడ్డీ అందించే ఈ ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీమ్‌లో డబ్బులు పెట్టుబడి పెడితే అధిక రిటర్న్ అందుకోవచ్చు. ఈ కొత్త ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీమ్ గురించి పూర్తి వివరాలు తెలుసుకుందాం.

### ఎస్‌బీఐ గ్రీన్ రూపీ టర్మ్ డిపాజిట్

గ్రీన్ రూపీ టర్మ్ డిపాజిట్ పేరుతో దీనిని ఎస్బీఐ ప్రారంభించింది. ఈ పథకంలో భారత్‌లో నివసించేవారితో పాటు ప్రవాస భారతీయులు, ఎన్‌ఆర్‌ఐలు పెట్టుబడి పెట్టవచ్చు. మూడు కాల పరిమితులతో మనం ఇన్వెస్ట్ చేయవచ్చు. 1,111, 1,777, 2,222 రోజుల కాలపరిమితులు ఎంచుకుని పెట్టుబడి పెట్టవచ్చు. ప్రస్తుతం ఎస్‌బీఐ బ్రాంచుకి వెళ్లి ఈ స్కీమ్‌లో పెట్టుబడి పెట్టే అవకాశం ఉండగా.. త్వరలో యోనో యాప్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా కూడా ఇన్వెస్ట్ చేసే వెసులుబాటు రానుంది.

### వడ్డీ రేట్లు ఎంతంటే..?

1,111 రోజుల టెన్యూర్ ఎంచుకున్నవారికి 6.65 శాతం, 1,777 కాలపరిమితితో 6.65 శాతం, 2,222 రోజుల కాలవ్యవధి ఎంచుకుంటే 6.40 శాతం వడ్డీ లభిస్తుంది. ఇక సీనియర్ సిటిజన్లు, ఎస్‌బీఐ ఉద్యోగులు, ఎన్‌ఆర్‌ఐ కస్టమర్లకు అధిక వడ్డీ ఆఫర్ చేస్తోంది.

### ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యం

ఇక ఈ పథకం ద్వారా ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసినవారికి లోన్, ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యం కూడా అందుబాటులో ఉంటుంది. మీ అకౌంట్లో డబ్బులు లేనప్పుడు ఓవర్ డ్రాఫ్ట్ బెనిఫిట్ ఉపయోగించుకోవచ్చు. ఇక టీడీఎస్ ఈ పథకానికి వర్తిస్తుంది. ఈ పథకం ద్వారా సమీకరించిన నిధులను పర్యావరణ అనుకూల ప్రాజెక్టులకు ఉపయోగించనున్నారు. తక్కువ రిస్క్ ఎక్కువ రాబడి కావాలనుకునేవారికి ఇది మంచి ఎంపిగా చెప్పవచ్చు.

## మెట్రో నగరాలకు పోటీగా బెజవాడ..

# ఆన్‌లైన్ షాపింగ్‌లో సరికొత్త రికార్డ్!



ఒకప్పుడు ఇంట్లోకి అవసరమైన కిరాణా సరుకులు కొనాలంటే కాగితంపై రాసుకొని దుకాణానికి వెళ్లేవారు. కానీ ఇప్పుడు కాలం మారింది. దీంతో కొనుగోలు విధానం కూడా మారిపోయింది. ఇప్పుడు మొబైల్‌లో ఒక్క క్లిక్ చేస్తే చాలు.. బిస్కెట్ ప్యాకెట్ నుంచి ఖరీదైన గ్యాడ్జెట్ వరకు అన్ని నిమిషాల్లో ఇంటి తలుపు తడుతున్నాయి. అయితే ఈ మారుతున్న ట్రెండుకు విజయవాడ వాసులు సరికొత్త అర్థం చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ ఇప్పుడు రాష్ట్రంలోనే ప్రధాన వ్యాపార కేంద్రంగా పేరు పొందింది. 2025లో పూర్తిగా కొత్త తరహా షాపింగ్ కల్చర్‌ను నమోదు చేసింది. నిత్యవసర కూరగాయల నుంచి ప్రీమియం ఉత్పత్తుల వరకు అన్ని ఆన్లైన్లోనే ఆర్డర్లు చేస్తూ కార్పొరేట్ నగరాలకు దీటుగా నిలుస్తోంది. ఉదయం లేవగానే ఉప్పు , పప్పులతో మొదలై.. రాత్రి పడుకునే లోపు బ్యూటీ ప్రొడక్ట్స్ , ఎలక్ట్రానిక్స్ వరకు అన్ని డోర్ డెలివరీనే ప్రజలు ఎంచుకుంటున్నారు. ఇటీవల దేశంలో ప్రముఖ క్విక్ కామర్స సంస్థలో ఒకటైన ఇన్స్టామార్ట్ విడుదల చేసిన నివేదిక ఈ మార్పులు స్పష్టంగా చూపిస్తుంది. గత ఏడాదితో పోలిస్తే విజయవాడలో అనేక కేటగిరీలలో కొనుగోలు ఆశ్చర్యకరంగా పెరిగినట్లు వెల్లడించి. నివేదిక ప్రకారం చూస్తే.. బ్యాగులు , వాలెట్ల ఆర్డర్లు ఏకంగా 538% పెరిగాయి. క్రీడలు , ఫిట్నెస్ పరికరాలు 495% , బ్యూటీ ప్రొడక్ట్స్ , ఆభరణాల్లో 330% , బొమ్మలలో 240% , ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల్లో 223% వృద్ధి నమోదు అయింది. ఉదయం వేళల్లో ముఖ్యంగా నిత్యవసర సరుకులు ఆర్డర్లు అధికంగా ఉంటున్నాయి. వాటిలో చుక్కకూర మొదటి స్థానంలో ఉండగా.. ఉల్లిపాయలు , టమాటాలు , తర్వాత స్థానాల్లో ఉన్నాయి. బంగాళదుంపలు , సన్ఫ్లవర్ ఆయిల్ వంటి ఉత్పత్తుల డిమాండ్ కూడా గణనీయంగా పెరిగింది. థమ్సు అప్ , లేస్ , బింగో , కురుకురే , పంచదార , బిస్లరీ , విమ్ వంటి బ్రాండ్ల వినియోగదారుల ఎంపికతో ముందంజలో కొనసాగుతున్నాయి.. ఇక ప్రీమియం షాపింగ్ విషయానికి వస్తే.. విజయవాడ నగరానికి చెందిన ఓ వ్యక్తి ఒక్క ఏడాదిలోనే 3.62 లక్షల విలువైన ఉత్పత్తులు కొనుగోలు చేసి టాప్ లో నిలిచారు.. మరో నలుగురు 3 లక్షల పైగా ఖర్చు చేసినట్లు నివేదిక చెప్తుంది. ఇవన్నీ బెజవాడ వాసులు నాణ్యత సౌకర్యానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు అన్న విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి.

## వామ్మో.. నాన్‌స్టాప్‌గా పెరుగుతున్న బంగారం ధరలు.. లేటెస్ట్‌గా తులం ఎంతుందంటే..



రూపాయి బలహీనత ప్రభావవం, ప్రపంచ వ్యాప్తంగా చోటుచేసుకుంటున్న పరిణామాలతో.. బంగారం, వెండి ధరలు భారీగా పెరుగుతున్నాయి.. గతంలో ఎన్నడూ లేని విధంగా పసిడి ధర ఏకంగా లక్షా 40 వేల మార్క్ కు చేరుకుంది. ముమ్మందు ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. పసిడి ధరలు భగ్గుమంటున్నాయి.. రూపాయి బలహీనత ప్రభావవం, ప్రపంచ వ్యాప్తంగా చోటుచేసుకుంటున్న పరిణామాలతో.. బంగారం, వెండి ధరలు భారీగా పెరుగుతున్నాయి.. గతంలో ఎన్నడూ లేని విధంగా స్వఛమైన పసిడి ధర ఏకంగా లక్షా 40 వేల మార్క్ కు చేరుకుంది. వారం రోజుల్లోనే బంగారం ధర దాదాపు 4వేల వరకు పెరిగింది. అయితే.. అంతర్జాతీయంగా పసిడి ధరలు భారీగా.. పెరుగుతుండటంతో.. దేశీయంగా కూడా పెరుగుతున్నాయని, ముమ్మందు మరింత పెరిగే అవకాశం ఉందని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. తాజాగా.. గోల్డ్, సిల్వర్ ధరలు పెరిగాయి.. పలు వెబ్‌సైట్ల ఆధారంగా.. బుధవారం (డిసెంబర్ 24 2025) ఉదయం నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా బంగారం, వెండి రేట్లు ఈ కింది విధంగా ఉన్నాయి. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.380 మేర పెరిగి.. రూ.1,38,930 గా ఉంది. 22 క్యారెట్ల గోల్డ్ పది గ్రాముల ధర రూ.350 మేర పెరిగి.. 1,27,350 గా ఉంది. వెండి కిలో ధర రూ.10వేల మేర పెరిగి.. 2,33,000 గా ఉంది. అయితే.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది.

### ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఇలా..

హైదరాబాద్‌లో బంగారం 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,38,930, 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,27,350 ఉంది. వెండి కిలో ధర రూ.2,44,000 ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,38,930, 22 క్యారెట్ల ధర రూ.1,27,350 ఉంది. కిలో వెండి ధర రూ.1,44,000 ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,39,080, 22 క్యారెట్ల ధర రూ.1,27,500 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,33,000 ఉంది. ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,38,930, 22 క్యారెట్ల ధర రూ.1,27,350 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,33,000 లుగా ఉంది.

# 2025 లో కూడా ఆమెనే బోణి కొట్టబోతోందా?

2024 లో కూడా ఆమెనే బోణి కొట్టబోతోందా?

రస్తుతం ఇండియాలోనే నెంబర్ వన్ హీరోయిన్ గా దూసుకుపోతున్న దీపికా పదుకొనే ఒక్కో సినిమాకి 15 కోట్ల పైనే రెమ్యునరేషన్ తీసుకుంటోంది. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొనే గురించి తెలిసిందే. ప్రస్తుతం బాలీవుడ్ లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్న ఈ ముద్దుగుమ్మ త్వరలోనే ప్రభాస్ 'కల్కి' సినిమాతో టాలీవుడ్ కి హీరోయిన్ గా ఎంట్రీ ఇవ్వబోతోంది. ఇక ఈ ఏడాది బాలీవుడ్ లో రెండు భారీ హిట్స్ కూడా అందుకుంది. ప్రస్తుతం ఇండియాలోనే నెంబర్ వన్ హీరోయిన్ గా దూసుకుపోతున్న దీపికా పదుకొనే ఒక్కో సినిమాకి 15 కోట్ల పైనే రెమ్యునరేషన్ తీసుకుంటోంది. ఇండియాలో ఈ రేంజ్ రెమ్యునేషన్ తీసుకుంటున్న ఏకైక హీరోయిన్ కూడా ఈమెనే కావడం విశేషం. ఇక 2023లో దీపిక షారుక్ ఖాన్ సరసన పఠాన్, జవాన్ వంటి సినిమాల్లో నటించి బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకుంది. వీటిలో పఠాన్ 2023 జనవరి 25న విడుదలైంది. ఈ ఇయర్ బాలీవుడ్ లో ఫస్ట్ సక్సెస్ అందుకున్న సినిమా ఇదే. దాంతో 2023లో మొదటి బ్లాక్ బస్టర్ అందుకున్న హీరోయిన్ అనిపించుకుంది దీపికా పదుకొనే. - హీరో షాకింగ్ ట్రాన్సఫర్మేషన్ సర్ ప్రైజింగ్ ! అయితే 2024 లో కూడా దీపిక ఇదే రిపీట్ చేయబోతోంది. 2024 ఆరంభంలో దీపికా పదుకొనే నటించిన సినిమానే బాక్స్ ఆఫీస్ వద్ద బోణి కొట్టబోతోంది. 2024 జనవరిలో బాక్సాఫీస్ వద్ద పలు సినిమాలు రిలీజ్ కాబోతున్నాయి. వీటిలో బాలీవుడ్ నుంచి కొత్త ఏడాదిలో విడుదలవుతున్న మొదటి సినిమా 'ఫైటర్'. హృతిక్ రోషన్ హీరోగా నటిస్తున్న ఈ సినిమా రిపబ్లిక్ డే కానుకగా జనవరి 25న విడుదల కానుంది. ఈ సినిమాలో దీపిక పదుకొనే ఫిమేల్ లీడ్ గా నటిస్తోంది. - చిత్తూరు బ్యూటీ సత్తా చాటేనా? ఈ ఏడాది రిపబ్లిక్ డే కి 'పఠాన్' తో సక్సెస్ అందుకున్న దీపిక వచ్చే ఏడాది అదే రిపబ్లిక్ డే రోజున 'ఫైటర్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అందులో షారుక్ ఖాన్ హీరో అయితే ఇందులో హృతిక్ రోషన్ హీరో. అయితే రెండు సినిమాల్లో డైరెక్టర్ సిద్ధార్థ్ ఆనంద్, హీరోయిన్ దీపికా పదుకొనే మాత్రం కామన్. కాగా ఫైటర్ మూవీ నుంచి ఇప్పటికే రిలీజ్ అయిన టీజర్, సాంగ్స్ మంచి రెస్పాన్స్ అందుకున్నాయి. ఈ మూవీ ప్రమోషనల్ కంటెంట్ చూస్తుంటే మళ్లీ కొత్త ఏడాదిలో బాలీవుడ్ నుంచి తొలి హిట్ దీపిక పదుకొనే ఖాతాలోనే పడేట్లు కనిపిస్తోంది. ఇక ఈ సినిమాలో దీపిక ఎయిర్ ఫోర్స్ ఈ చెందిన వార్ పైలట్ గా కనిపించనుంది. సినిమాలో ఓ వైపు గ్లామర్ వలకబోస్తూనే మరోవైపు సోల్జర్ గా భారీ విన్యాసాలు చేయబోతుంది. ఫైటర్ కూడా సక్సెస్ అయితే బాలీవుడ్ లో వరుసగా రెండేళ్లు ఈ హీరోయిన్ దే హవా అని చెప్పొచ్చు.



# ఆషిఖి 3'లో 'యానిమల్' బ్యూటీ జాక్ పాట్



ఇంతలోనే ఇప్పుడు ట్రిప్తీకి మరో అద్భుతమైన అవకాశం దక్కింది. బ్లాక్ బస్టర్ ఫ్రాంఛైజీ ఆషిఖిలో తదుపరి భాగంలో నటించే అవకాశం తనను వెతుక్కుంటూ వచ్చింది. సందీప్ వంగా 'యానిమల్' విడుదలకు ముందు ట్రిప్తి డిమ్రీ ఎవరో ఎవరికీ తెలీదు. అంతగా పాపులర్ నటి కానే కాదు. భారతీయ %యు% స్పేస్‌లో తెలిసిన నటి మాత్రమే. కానీ రణబీర్ కపూర్ నటించిన యానిమల్ చిత్రం విడుదలైన తర్వాత ఈ బ్యూటీ మాస్‌లో ప్రజాదరణ పొందడమే కాకుండా కొత్త జాతీయ క్రష్‌గా మారింది. యానిమల్ లో జోయాగా ట్రిప్తి నటనకు మంచి పేరొచ్చింది. ట్రిప్తీకి రక్తి కట్టించే సన్నివేశాలలో రణబీర్‌తో నటించే అవకాశం వచ్చింది. - హీరో షాకింగ్ ట్రాన్సఫర్మేషన్ సర్ ప్రైజింగ్ ! ఓవర్ నైట్‌లో సీన్ అంతా మారిపోయింది. ట్రిప్తి దిమ్రీ ఇప్పుడు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ల జాబితాలో చేరిపోయింది. సందీప్ వంగానే తెరకెక్కించే తదుపరి చిత్రం స్పిరిట్ లో ఏకంగా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సరసన అవకాశం దక్కించుకుందని కూడా టాక్ వినిపిస్తోంది. వరుసగా అగ్ర హీరోల సరసన అవకాశాలొస్తున్నాయి. టాలీవుడ్ ఇప్పటికే ఈ భామకు గ్రాండ్ వెల్ కం చెప్పేస్తోందని గుసగుస వినిపిస్తోంది. ఇంతలోనే ఇప్పుడు ట్రిప్తీకి మరో అద్భుతమైన అవకాశం దక్కింది. బ్లాక్ బస్టర్ ఫ్రాంఛైజీ ఆషిఖిలో తదుపరి భాగంలో నటించే అవకాశం తనను వెతుక్కుంటూ వచ్చింది. ఆషిఖి 3లో కార్తిక్ ఆర్యన్ సరసన ట్రిప్తి డిమ్రీ సంతకం చేసిందనేది తాజా సమాచారం. ఇది 2024లో మోస్ట్ అవైటెడ్ రొమాంటిక్ డ్రామా కానుంది. ఈ చిత్రానికి అనురాగ్ బసు దర్శకత్వం వహించనున్నారు. ఆషికీ ఫ్రాంచైజీ మూడవ చిత్రంలో కథానాయిక కోసం చాలా కాలం నుండి అన్వేషణ కొనసాగుతోంది. పలువురు భామలు నటిస్తారని ప్రచారం కూడా సాగింది. కానీ చివరకు ట్రిప్తీ ఎంపికతో సెర్చ్ ముగిసింది. నిజంగానే ఈ సినిమా ట్రిప్తీ కెరీర్‌లో మైలురాయిగా నిలిచిపోతుందని ఆషిఖి ఫ్రాంఛైజీ ఫ్యాన్స్ భావిస్తున్నారు. - చిత్తూరు బ్యూటీ సత్తా చాటేనా? ఆషిఖి మొదటి చిత్రం 1990లో విడుదలైంది. ఇందులో ఇద్దరు కొత్తవారు నటించారు. ఆ ఇద్దరూ ఓవర్ నైట్ సెన్సేషన్స్ గా మారారు. రాహుల్ రాయ్ - అను అగర్వాల్ జంటకు మంచి పేరొచ్చింది. ఈ సినిమా ఊహించని మ్యూజికల్ హిట్‌గా నిలిచింది. రెండవ చిత్రం ఆషిఖి 2 చాలా సంవత్సరాల తర్వాత 2013లో వచ్చింది. ఇందులో ఆదిత్య రాయ్ కపూర్ -శ్రద్ధా కపూర్ జంటగా నటించారు. మోహిత్ సూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రం మ్యూజికల్ హిట్‌గా నిలిచింది. ఇందులో నటించిన ఆదిత్య, శ్రద్ధా ఇద్దరి లైఫ్ మారిపోయింది. ముఖ్యంగా శ్రద్ధా కపూర్ కెరీర్ ఒక్క సారిగా టేకాఫ్ తీసుకుంది. అనంతరం స్టార్ హీరోయిన్ గా ఎదిగింది. ఆషికీ 3తో ఇప్పుడు ట్రిప్తీ కెరీర్ కూడా అమాంతం మారిపోనుందని అభిమానులు భావిస్తున్నారు. కార్తీక్-ట్రిప్తీ మధ్య కెమిస్ట్రీని చూడటం ఆసక్తికరంగా ఉంటుందని అభిమానులు అంచనా వేస్తున్నారు. పెద్ద తెరపై చెలరేగి రొమాంటిక్ సీన్స్ లో నటించగలిగే ట్రిప్తీ, లవ్ మేకింగ్ సీన్లలో జీవిస్తుందని కూడా యూత్ ఊహిస్తున్నారు. ట్రిప్తీ చేరికతో ఇప్పుడు ఆషిఖి 3 కి కూడా ఊపొచ్చిందని భావిస్తున్నారు.

# సంక్రాంతి 'టికెట్' ట్విస్ట్.. పరిస్థితి ఎలా ఉండబోతోంది?




రాబోయే 2026 సంక్రాంతి బాక్సాఫీస్ రేస్ నెవ్వర్ బిఫోర్ అనేలా ఉండనున్నట్లు అర్థమవుతోంది. ఒకవైపు ప్రభాస్, చిరంజీవి వంటి అగ్ర హీరోలు, మరోవైపు రవితేజ, శర్వానంద్, నవీన్ పోలిశెట్టి వంటి మిడ్ రేంజ్ హీరోలు బరిలో దిగుతున్నారు. అయితే ఈసారి పోటీ కేవలం కంటెంట్ పరంగానే కాదు, టికెట్ రేట్ల విషయంలోనూ ఆసక్తికరంగా మారింది. పెద్ద సినిమాలు టికెట్ హైక్స్ కోసం చూస్తుంటే, చిన్న హీరోలు మాత్రం రెగ్యులర్ ప్రైజులకే మొగ్గు చూపుతున్నారు. ఇదే ఇప్పుడు పెద్ద సినిమాలకు అసలైన షాక్ ఇచ్చేలా ఉంది. మొత్తం అందరికి ఇచ్చి పడేసాడు ... 'ధురంధర్' డైరెక్టర్ స్ట్రాంగ్ కౌంటర్! ప్రభాస్ నటిస్తున్న 'ది రాజా సాబ్', చిరంజీవి 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్రాలు భారీ బడ్జెట్ తో తెరకెక్కినవి. కాబట్టి ఈ సినిమాలకు టికెట్ రేట్ల పెంపు అనేది అవసరమే. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల నుంచి వీరు స్పెషల్ పర్మిషన్లు, రేట్ల పెంపు కోరుకుంటున్నారు. సంక్రాంతి సీజన్ కాబట్టి ఫ్యాన్స్ ఎంత రేటైనా పెట్టి చూస్తారు అనేది నిర్మాతల నమ్మకం. కానీ సామాన్య ప్రేక్షకుల పరిస్థితి వేరు. ఇక్కడే అసలు ట్విస్ట్ ఉంది. రవితేజ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి', శర్వానంద్ 'నారీ నారీ నడుమ మురారి', నవీన్ పోలిశెట్టి 'అనగనగా ఒక రాజు' చిత్రాలు రెగ్యులర్ టికెట్ రేట్లకే వెళ్లాలని నిర?యించుకున్నట్లు టాక్ వస్తోంది. సంక్రాంతికి ఫ్యామిలీ ఆడియెన్స్ సినిమాలకు వెళ్లడం ఆనవాయితీ. ఐదుగురు కలిసి సినిమాకు వెళ్లాలంటే, టికెట్ రేట్లు తక్కువగా ఉండటమే సేఫ్. ఈ సింపుల్ లాజిక్ ని పట్టుకునే ఈ ముగ్గురు హీరోలు సేఫ్ గేమ్ ఆడుతున్నారు. మరణశిక్షకు కూడా రెడీగానే ఉన్నా: శివాజీ పెద్ద సినిమాలకు రేట్లు పెంచితే, ఆ భారం సామాన్యుడి జేబు మీద పడుతుంది. అదే సమయంలో పక్కన తక్కువ రేటుకే మంచి ఎంటర్టైన్మెంట్ దొరుకుతుందంటే ఆడియెన్స్ అటువైపే మళ్లే ఛాన్స్ ఎక్కువ. ముఖ్యంగా శర్వా, నవీన్, రవితేజ సినిమాలు అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్టైనర్లు కాబట్టి, మధ్యతరగతి ఫ్యామిలీస్ కి ఇవే ఫస్ట్ ఛాయిస్ అయ్యే అవకాశం ఉంది. ఒకవేళ పెద్ద సినిమాలకు ఏమాత్రం మిక్స్ టాక్ వచ్చినా, ఆ ప్రభావం టికెట్ రేట్ల వల్ల రెట్టింపు అవుతుంది. అదే టైమ్ లో చిన్న సినిమాలకు గనక పాజిటివ్ టాక్, మంచి మౌత్ టాక్ వస్తే మాత్రం, తక్కువ టికెట్ రేటు అనే అస్త్రంతో అవి బాక్సాఫీస్ ను కొల్లగొట్టేస్తాయి. గతంలో కూడా ఇలాంటి స్ట్రాటజీతో చిన్న సినిమాలు సంక్రాంతి విన్నర్లుగా నిలిచిన చరిత్ర ఉంది. ఏదేమైనా స్టార్ హీరోలు ఓపెనింగ్స్, హైక్స్ మీద ఆధారపడితే.. యంగ్ హీరోలు మాత్రం అందుబాటు ధరలు, కంటెంట్ మీద నమ్మకం పెట్టుకున్నారు. టికెట్ రేటు తగ్గించి సామాన్యుడికి దగ్గరవ్వాలనే ఈ స్ట్రాటజీ వర్కవుట్ అయితే మాత్రం, సంక్రాంతికి అసలైన విన్నర్లు వీళ్ళే అవుతారు. మరి ఈ టికెట్ వార్ లో చివరికి ఎవరు గెలుస్తారో చూడాలి.

# నోరా అలా నోరూరించొద్దు ప్లీజ్!



బాలీవుడ్ ఐటం బాంబ్ నోరా పటేహీ టెంప్టింగ్ ఎలివేషన్ల గురించి చెప్పాల్సిన పనిలేదు బాలీవుడ్ ఐటం బాంబ్ నోరా పటేహీ టెంప్టింగ్ ఎలివేషన్ల గురించి చెప్పాల్సిన పనిలేదు. స్టైలిష్ ఎంపికలతో పాటు...అంతే హాట్ గానూ సోషల్ మీడియాని వెడెక్కించడంలో చొరవ తీసుకుంటుంది. ఫ్యాషన్ ఎంపికల్లో ఎప్పటికప్పుడు ప్రత్యేకతని చాటుతుంది. తాజాగా మరోసారి స్టైల్ కా బాప్ అనిపించే ఫోటోతో నెటి జనుల ముందుకొచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా డిజైన్డ్ దుస్తుల్లో అమ్మడి మురిపాలు చూస్తుంటే? ఖంగు తినాల్సిందే. నోరా న్యూ లుక్ కుర్ర కారుని అలా నోరురూస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు. నోరా పింక్ వన్-పీస్ డ్రెస్ పై డెనిమ్ జాకెట్‌ను ధరించి వెనుక భాగంలో క్రాక్ అని స్టిక్చింగ్ చేసి ఉంది. అమ్మడి ముక్కుకు సన్నని పుడక..చెవిపోగులు -బ్లాక్ బెల్ట్‌తో స్టైలిష్ గా ముస్తాబైంది. చేతికి ఎంపిక చేసుకున్న యాక్సరసీస్ ప్రతీది నోరాని మరింత అందంగా తీర్చిదిద్దాయి. ఇక అమ్మడి కిల్లర్ లుక్ అయితా ఖల్లాసే. ఆ రేంజ్ లుక్ తో కుర్రాళ్లని ఆకర్షిస్తుంది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. - సలార్ : వీక్ డేస్ లో బెనిఫిట్ షోలు ఏంటో? హౌస్ ఫుల్ ఏంటో? అమ్మడి ఫాలోవర్లు నోరా లుకింగ్ స్టైల్ గురించే ఆసక్తికర కామెంట్లు పోస్ట్ చేస్తున్నారు. ఇక నోరా పటేహీ అత్యుత్తమ డ్యాన్స్ మూవ్‌లను గురించి చెప్పాల్సిన పనిలేదు. దిల్బార్.. ఓ సాకి సాకీ, గర్మీ - నాచ్ మేరీ రాణి వంటి హిట్ పాటలతో బాలీవుడ్ లో ఓ ట్రెండ్ సృష్టించింది. అమ్మడికి నెట్టింట అసాధారణమైన ఫాలోయిం గ్ ఉంది. 33 మిలియన్లకు పైగా ఫాలోవర్లని కలిగి ఉంది. ప్రస్తుతం నోరా ఫతేహి స్పోర్ట్స్ యాక్షన్ చిత్రం క్రాక్ లో నటిస్తోంది. ఇటీవలే ఆ సినిమా షూటింగ్ పూర్తి చేసింది. ఇందులో విద్యుత్ జమ్‌వాల్.. జాక్వెలిన్ ఫెర్నాండెజ్ - అర్జున్ రాంపాల్ నటిస్తున్నారు. ఆదిత్య దత్ దర్శకత్వం వహిస్తున్నారు. వచ్చే ఏడాది సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ఇంత బోల్డ్ గా మాట్లాడొద్దు శ్రీలీల...!



మహేష్ బాబు కు జోడీగా గుంటూరు కారం సినిమాలో నటించే అవకాశం సొంతం చేసుకుంది. టాలీవుడ్ ప్రేక్షకులకు కొత్త 'పెళ్లి సందడి' సినిమాతో పరిచయం అయిన ముద్దుగుమ్మ శ్రీలీల. మొదటి సినిమా డిజాస్టర్ అయినా కూడా లక్కీగా టాలీవుడ్ లో మంచి ఆఫర్లు దక్కాయి. ధమాకా భారీ విజయాన్ని సొంతం చేసుకోవడం వల్ల శ్రీలీల ఒకే సారి డజను సినిమా ఆఫర్లను సొంతం చేసుకుంది. మహేష్ బాబు కు జోడీగా గుంటూరు కారం సినిమాలో నటించే అవకాశం సొంతం చేసుకుంది. ఆ మధ్య బ్యాక్ టు బ్యాక్ ఫ్లాప్స్ పడటంతో స్లో అయిన శ్రీలీల మళ్లీ స్పీడ్ పెంచింది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధం అవుతుంది. ప్రస్తుతం ఈమె చేతిలో నాలుగు అయిదు సినిమాలు ఉన్నాయట.కేవలం తెలుగు లో మాత్రమే కాకుండా తమిళంలో కూడా ఈ అమ్మడు సినిమాలు చేస్తుంది. కన్నడంలో ఈ అమ్మడికి పెద్ద హీరోలకు జోడీగా నటించే అవకాశాలు వస్తున్నాయని సమాచారం అందుతోంది. మొత్తానికి శ్రీలీల బిజీ బిజీగా ఉంది. తాజాగా ఈ అమ్మడు ఒక చిట్ చాట్ లో ఆసక్తికర విషయాలను వెల్లడించి అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. కెరీర్ లో ఇంతగా సక్సెస్ అవ్వడానికి కారణం ఏంటి, మీరు పాటించే ప్రణాళికలు ఏంటి అన్నట్టుగా ప్రశ్నించిన సమయంలో అలాంటివి ఏమీ లేవు అన్నది. భవిష్యత్తు గురించి పెద్ద పెద్ద ప్రణాళికలు వేసుకుంటూ, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తు ని ప్లాన్ చేయడం అనేది నాకు తలకు మించిన భారం. అందుకే అలాంటి భారంను మోయకుండా ప్రస్తుతంను ఎంజాయ్ చేస్తాను. ఇప్పటికిప్పుడు ఏం చేస్తే బాగుంటుంది అనేది నేను ఆలోచిస్తాను. అందుకే వచ్చిన ప్రతి ఒక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భావిస్తాను. సినిమాల పట్ల నాకు ఉన్న అభిరుచి, నా ఆసక్తులతో పాటు నా డాన్స్ నన్ను ఇక్కడి వరకు తీసుకు వచ్చాయంది. అయితే కొందరు మాత్రం ఈమె మాటలను తప్పుబడుతున్నారు. మరీ ఇంత బోల్డ్ గా మాట్లాడటం సరి కాదు. నేను చాలా కష్టపడ్డాను, చాలా వ్యూహాత్మకంగా ఇండస్ట్రీలో అడుగు పెట్టి సినిమాలు చేస్తున్నాను అన్నట్లుగా ఇతర హీరోయిన్స్ మాదిరిగా చెప్పాలంటూ శ్రీలీల ఫ్యాన్స్ కొందరు సోషల్ మీడియా ద్వారా హితవు పలికే ప్రయత్నాలు చేస్తున్నారు. మరి వారి మాటలను ఈ అమ్మడు పట్టించుకుంటుందా అనేది చూడాలి. సినిమా ఇండస్ట్రీలో వ్యూహాల కంటే అనూహ్య పరిణామాలు ఎక్కువగా ఉంటాయి. కనుక వేటికి అయినా సిద్ధం అన్నట్టుగా ఉండాలి, ప్రతి అవకాశం ను సద్వినియోగం చేసుకోవడం కోసం కష్టపడాలని కొత్త వారికి శ్రీలీల సలహాలు ఇచ్చింది. ఇటీవలే ఈ అమ్మడు రవితేజ సినిమాలో హీరోయిన్ గా నటించేందుకు ఎంపిక అయ్యింది. మరో వైపు పవన్ మూవీలో కూడా ఈ అమ్మడు నటించబోతున్న విషయం తెల్సిందే.



printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com